www.ninadam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం 2- 12 - 2024 | సంపుటి : 21 | సంచిక : 74 | పేజీలు : 12 + 12 వెల : రూ. 7/-
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఓ వైపు ప్రభుత్వ విజయోత్సవాలు.. మరోవైపు బూటకపు ఎన్‌కౌంటర్

ఎమ్మెల్యే హరీష్ రావు



హైదరాబాద్, (నినాదం)

కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం విజయోత్సవాలు నిర్వహిస్తుంటే.. మరోవైపు ఈ బూటకపు ఎన్ కౌంటర్ ఏంది? అని ఆయన ప్రశ్నించారు. ఒకవైపు అరెస్టులు, నిర్బంధాలు, కంచెలు, ఆంక్షలు.. మరోవైపు బూటకపు ఎన్ కౌంటర్‌లు రాష్ట్రంలో అశాంతిని రేపుతున్నాయని అన్నారు.

2 వ పేజిలో..

## పోలీస్ కిష్టయ్య కుటుంబానికి ఎమ్మెల్సీ కవిత భరోసా..

హైదరాబాద్, (నినాదం)



మలిదశ తెలంగాణ ఉద్యమ అమరవీరుడు పోలీస్ కిష్టయ్య కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భరోసా ఇచ్చారు. అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం ఎమ్మెల్సీ కవిత ఆయన భార్య పద్మావతి, కుమారుడు రాహుల్‌ను కలిశారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ కవిత తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.

3

## 9 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు



హైదరాబాద్, (నినాదం)

9 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. రైతు భరోసా విధివిధానాలు, కులగణన వివరాలపై ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉంది. హామీలు నెరవేర్చని ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ భావిస్తోంది.

మిగతా 5వ పేజిలో..

# సీఎంఆర్‌ఎఫ్‌లో కొత్త రికార్డు

ఏడాదిలోనే రూ.830 కోట్ల సాయం.. ముఖ్యమంత్రి రేవంతన్న ఔదార్యం



- 1.66 లక్షల కుటుంబాలను ఆదుకున్న ప్రజా ప్రభుత్వం
- పుట్టుకతో వినికిడి లోపం ఉన్న చిన్నారులకు పునర్జన్మ
- గతంలో సీఎంఆర్‌ఎఫ్‌లో జరిగిన అవకతవకలకు చెక్

- హైదరాబాద్, (నినాదం)

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటం... అత్యవసర వైద్య చికిత్స అవసరమైతే సాయం అందించటంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త రికార్డు నెలకొల్పారు. అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే దాదాపు రూ.830 కోట్లు సీఎంఆర్ఎఫ్ విడుదల చేశారు. రాష్ట్రంలోని 1,66,000 పేద, మధ్యతరగతి కుటుంబాలు సీఎంఆర్ఎఫ్తో లబ్ధి పొందాయి. 2018 నుంచి 2023 వరకు అయిదేండ్లలో అప్పటి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2400 కోట్ల సాయం అందించింది. అప్పటి ప్రభుత్వం సగటున ఏడాదికి రూ.480 కోట్లు ఖర్చు పెడితే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క ఏడాదిలోనే రూ.830 కోట్లు సాయం అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ప్రజలకు ఆపదలు వచ్చినా, విపత్తులు సంభవించినా ఆదుకునేందుకు నేనున్నానంటూ.. అభయ హస్తం అందించారు. ఈ ఏడాది ఇచ్చిన రూ.810 కోట్లలో రూ.590 కోట్లు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించటం గమనార్హం.

మిగతా 2 వ పేజిలో..

## రైతు భరోసాపై సీఎం కీలక ప్రకటన

ప్రతిపక్షాల మాటలను నమ్మొద్దని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వం బకాయి పెట్టిన రైతుబంధును తమ ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే రూ.7,625కోట్ల రైతుబంధు నిధులు చెల్లించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# భారీ ఎన్‌కౌంటర్

- ఏడుగురు మావోయిస్టులు మృతి
- ఎన్‌కౌంటర్ మృతుల్లో కీలకనేత
- భారీ ఎత్తున ఆయుధాలు స్వాధీనం

తెలంగాణలోని ములుగు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులకు భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఏటూరు నాగారం మండలం చెల్పాక అటవీ ప్రాంతంలో తెలంగాణ గ్రే హౌండ్స్, యాంటీ మావోయిస్ట్ స్క్వాడ్ జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున మావోయిస్టులకు పోలీసులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో మృతి చెందిన వారిలో కుర్సం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న(35), ఏగోళపు మల్లయ్య అలియాస్ మధు,(43), ముస్సాకి దేవల్ అలియాస్ కరుణాకర్ (22), ముస్సాకి జమున (23), జైసింగ్(25), కిషోర్(22), కామేష్(23) ఉన్నట్లు గుర్తించారు. అలాగే రెండు ఏకే 47, మూడు 303రైఫిల్స్, ఎస్‌బీబీఎల్ గన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏటూరు నాగారం, మహదేవ్‌పూర్ ఏరియా డీవీసీఎం కార్యదర్శి మృతి చెందారు.

- ములుగు ప్రతినిధి, (నినాదం)



### విషప్రయోగం చేశారనే అనుమానాలు...

ములుగు జిల్లా ఏటూరునాగరం ఏజెన్సీ అటవీ ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఎన్‌కౌంటర్ పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పౌరహక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఈ ఎన్‌కౌంటర్‌పై అనుమానాలు ఉన్నాయని, అన్నంలో విష ప్రయోగం జరిగినట్లు వారు ఆరోపిస్తున్నారు. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలకు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో శవ పరీక్షలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.అలాగే ఎన్‌కౌంటర్‌పై తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి చే విచారణ జరిపించాలని పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎన్ నారాయణరావు డిమాండ్ చేస్తున్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సంవత్సరం కాలంలో మళ్లీ





### దండకారణ్యంతో తుపాకుల మోత...

02 ఉలిక్కిపడ్డ రాష్ట్ర సరిహద్దు పల్లెలు.. ములుగు ఏజెన్సీలో భారీ ఎన్‌కౌంటర్

- కీలకనేతతో పాటు ఏడుగురు మావోల మృతి
- వారోత్సవాలకు ముందు రోజే భారీ మూల్యం
- మావోలకు కలిసి రాని ములుగు సరిహద్దు ప్రాంతాలు

## ఏడాది గడువు ఇచ్చాం..

02

అయినా ఇలా చేస్తే ఎలా.. సీఎం రేవంత్‌పై కిషన్‌రెడ్డి ధ్వజం



హైదరాబాద్,(నినాదం): బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు ఏమాత్రం తేడా లేదని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీలపై బీజేపీ ఆదివారం చార్జ్‌షీట్ విడుదల చేసింది. కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ 6అబద్ధాలు..66 మోసాల పేరుతో చార్జ్‌షీట్‌లో వివరించారు. బీజేపీ కార్యాల యంలో కిషన్‌రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పిం చారు. వంద రోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని మాట తప్పారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని ఏడాది కాలంలో నెరవేర్చలేదని ఆక్షేపించారు.

## బియ్యం ఎగుమతి కోసమే ..

మంత్రి మనోహర్



అమరావతి : వైసీపీ పాలనలో కాకినాడ పోర్టును లాక్కుని యదేచ్ఛగా బియ్యం అక్రమ రవాణాను కొనసాగించారని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాకినాడ పోర్టు నుంచి మూడేళ్లలో కోటీ 31 లక్షల టన్నులు ఎగుమతి చేశారని వెల్లడించారు. కాకినాడలో మూడేళ్లలో చేసిన బియ్యం ఎగుమతి విలువ రూ. 48,537 కోట్లని వివరించారు.

## ఆ ఒప్పందాలు బయటపెట్టాలి

సీఎంకు తమ్మినేని వీరభద్రం సవాల్



సిద్దిపేట,(నినాదం): లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న దొంగ ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. గజ్వేల్ పట్టణంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మూడో మహాసభ ఇవాళ(ఆదివారం) జరిగింది. ఈ సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరయ్యారు.

2వ పేజిలో..

## సీఎంకి ప్రశాంత్ రెడ్డి సవాల్

రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ



నిజామాబాద్ ,(నినాదం): తెలంగాణలోని రైతులకు రైతుబంధును ఎగ్గొట్టేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలే అందుకు నిదర్శనమన్నారు. అయితే రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. రైతుబంధు పథకం కింద రైతులకు నగదు ఇవ్వకుంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని వేముల ప్రశాంత్ రెడ్డి జోస్యం చెప్పారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం అంతు ప్రజలే చూస్తారన్నారు.

2వ పేజిలో..

## ఆ నిర్మాత, దర్శకుడిని ఎందుకు సన్మానించలేదు

బుద్దా వెంకన్న



విజయవాడ,(నినాదం): మాజీ సీఎం జగన్ , దర్శకుడు రాంగోపాల్ వర్మలపై తీవ్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బుద్దా వెంకన్న మండిపడ్డారు. ఆదివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. అనాడు విర్రవీగిన రాంగోపాల్ వర్మ ఇప్పుడు భయపడి పారిపోయారని, జగన్ ప్రభుత్వం సహకారంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని, చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్‌లను కించపరిచేలా సినిమాలు తీశారని విమర్శించారు.

2వ పేజిలో..

## రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి

తక్కువ ఖర్చుతో ఎక్కువ సాగునీరు అందే ప్రాజెక్టు చేపట్టాలి

- 10 నెలలలో 50వేల పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం
- లక్ష మందితో 4న పెద్దపల్లిలో బహిరంగ సభ
- నీటిపారుదల ప్రాజెక్టులు, పౌరసరఫరాల విభాగంపై సమీక్ష నిర్వహించిన మంత్రి ఉత్తమ్

02



పెద్దపల్లిప్రతినిధి, (నినాదం):

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అత్యధికంగా రైతులు 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించారని పౌరసరఫరా శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ తో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పౌరసరఫరాల శాఖ విభాగం పై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# భారీ ఎన్‌కౌంటర్



ఎన్‌కౌంటర్‌ల తెలంగాణగా మార్చేసిందని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కేంద్ర హోం మినిస్టర్‌ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణాలో ఆపరేషన్ కగార్‌ను అమలు పరిచే విధంగా సన్నాహాలు చేస్తున్నట్లు అర్థమవుతుందన్నారు. అడవిలో పోలీసు శోధన పేరుతో నిత్యం నిర్బంధాలను అమల్పరుస్తూ ఎన్‌కౌంటర్‌ల పేరుతో కాల్చి చంపడాన్ని పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులపై హత్యానేరం నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

**లొంగిపోమ్మంటే కాల్పులు జరిపిండ్లు...శబరీష్, జిల్లా ఎస్పీ**
పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు మావోయిస్టులు తారసపడ్డారని, వారిని లొంగిపోవాలని పలు మార్లు హెచ్చరించినా కాల్పులు ఆపలేదని జిల్లా ఎస్పీ శబరీష్ తెలిపారు. ములుగు జిల్లా వాజేడులో ఇద్దరు అమాయకులను మావోయిస్టులు హత్య చేసిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పెట్రోలింగ్, తనిఖీలను ముమ్మరం చేశామని తెలిపారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం పెట్రో లింగ్ టీంకు సుమారు 10నుంచి 15మంది మావోయిస్టులు తారసపడ్డారని, పోలీసులను చూసికాల్పులు జరిపారన్నారు. లొంగిపోవాలని హెచ్చరించినా కాల్పులు ఆపకపోవడంతో ఆత్మరక్షణ కోసం పోలీసులు ఎదురుకాల్పులు జరుపాల్సి వచ్చిందన్నారు. కాల్పుల అనంతరం ఆ ప్రాంతంలో గాలించగా ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలు, ఆయుధాలు లభ్యమైన ట్లు తెలిపారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలువాలని ఆయన ఈ సందర్బంగా పిలుపునిచ్చారు. కాగా ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు. సోమవారం మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం బంధువులకు అప్పగించే అవకాశాలు ఉన్నాయి.

## దండకారణ్యంతో తుపాకుల మోత..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
గత కొంత కాలంగా నిశ్శబ్దంగా ఉన్న దండకారణ్యం ఒక్కసారిగా తుపాకుల మోతతో దద్దరిల్లిపోయింది. పదేళ్ల క్రితం వరకు తెలంగాణలోని దండకారణ్యాన్ని షెల్టర్ జోన్‌గా ఎంచుకున్న మావోయిస్టులు చత్తీష్‌గడ్‌కు మకాం మార్చి అక్కడి నుంచే కార్యకలాపాలు కొనసాగించారు. పదేళ్లుగా తూర్పు సరిహద్దు గ్రామాల్లో ఎలాంటి అలజడి కన్పించలేదు. కానీ ఇటీవలి కాలంలో తెలంగాణ రాష్ట్రంలోకి మావోయిస్టులు అడుగుపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారనే సమాచారంతో తెలంగాణ పోలీసులు అడవులను జల్లెడ పడుతున్నారు. అయితే డిసెంబర్ 02నుంచి 09వరకు కొయ్యూర్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన అగ్రనేతల స్మారకంగా పీఎల్‌జీఏ వారోత్సవాలకు శ్రీకారం చుట్టిన మావోయిస్టులు ఈసారి తెలంగాణాలో ఘనంగా నిర్వహించేందుకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో వారోత్సవాలకు ఒక్కరోజు ముందే మావోయిస్టు పార్టీ బారీ మూల్యం చెల్లించుకుంది. రాష్ట్ర సరిహద్దు ములుగు జిల్లా ఏటూరు నాగారం ఏజెన్సీ ప్రాంతంలో ఆదివారం తెల్లవారు జామున జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. సరిహద్దుల్లో మావోల కదలికలు ఉన్నట్లు సమాచారం మేరకు తెలంగాణ గ్రే హౌండ్స్, యాంటీ మావోయిస్ట్ స్క్వాడ్ జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు కీలక నేత మహదేవ్‌పూర్, ఏటూరు నాగారం ఏరియా కమిటీ కార్యదర్శి బద్రు అలియాస్ పాపన్నతో పాటు ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎన్‌కౌంటర్‌తో రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి.

**దళ కమండర్ తో పాటు ఏడుగురు నక్సల్స్ మృతి....**
ములుగు జిల్లా ఏటూరునాగారం చల్పాక సమీపంలోని అటవీప్రాంతంలో జరిగిన ఈ ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. తెలంగాణ గ్రే హౌండ్స్, యాంటీ మావోయిస్ట్ స్క్వాడ్ చేపట్టిన జాయింట్ ఆపరేషన్‌లో మావోస్టులకు భద్రతా బలగాలకు మధ్య బారీగా ఎదురుకాల్పులు జరిగాయి, ఈ కాల్పుల్లో మావోయిస్టు కీలక నేత ఏటూరునాగారం,మహదేవ్‌పూర్ ఏరియా కమిటీ కార్యదర్శి బద్రు అలియాస్ పాపన్నతో పాటు మరో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీకి చెందిన ఒక దళాన్ని పూర్తిగా కోల్పోయినట్లు తెలుస్తోంది.

**మందుపాతర పేలిన చోటే...**
కొన్నేళ్ల క్రితం ఏటూరు నాగారం చల్పాక సమీపంలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు మందుపాతర పేల్చిన చోటే ఈ బారీ ఎన్‌కౌంటర్ జరిగినట్లు తెలుస్తోంది. కూంబింగ్‌కు వెళ్తున్న పోలీసుల జీపు మందుపాతర పేలి తునాతునకలు అయింది. జీపులో ఉన్న పోలీసుల మృతదేహాలు చెల్లాచెదురయ్యాయి. చెట్టుకోపుట్టకో మృతదేహాలు అవయమాలు పడిపోయిన సంఘటన ఆనాడు సంచలనం రేపింది. తిరిగి అదే ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగడం ఏడుగురు మావోస్టులు మృతి చెందడంతో నాటి చేదు ఘటనను గుర్తు చేసుకుంటున్నారు.

**వారోత్సవాలకు ఒక రోజు ముందే...**
కొయ్యూర్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన ముగ్గురు అగ్రనేతల స్మారకంగా మావోయిస్టు పార్టీ పీఎల్‌జీఏ వారోత్సవా లను ప్రతి ఏటా నిర్వహిస్తోంది. గతంలో తెలంగాణ రాష్ట్రంలోనూ వారోత్సవాలు నిర్వహించిన మావోయిస్టులు చత్తీష్‌గడ్‌కు మకాం మార్చిన తర్వాత తెలంగాణాలో వారోత్సవాల నిర్వహణ కష్టతరంగానే ఉండేది. చత్తీష్‌గడ్‌లో నిర్బంధం పెరిగి తెలంగాణ రాష్ట్రాన్ని షెల్టర్ జోన్‌గా మార్చుకోవాలని ప్రయత్నాలు చేస్తున్న మావోయిస్టు పార్టీ ఈసారి తెలంగాణ రాష్ట్రంలో వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలనే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈక్రమంలో జయశంకర్ భూపాలపల్లి , ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో బ్యానర్లు, వాల్ పోస్టర్లు,కర పత్రాలను విడుదల చేసి వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. అయితే సోమవారం నుంచి వారోత్సవాలు ఉండగా ఆదివారం బారీ ఎన్‌కౌంటర్ జరుగడం ఒక దళం పూర్తిగా మట్టుబెట్టుకు పోవడం ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బతగినట్లు అయింది.

**కలిసి రాని ములుగు జిల్లా సరిహద్దు...**
గత కొద్దినెలలుగా తెలంగాణ రాష్ట్రంలోకి అడుగుపెట్టాలని ప్రయత్నం చేస్తున్న మావోయిస్టులు ఎంచుకున్న ములుగు జిల్లా ఆపార్టీకి కలిసి రావడం లేదనే పలువరు చర్చించుకుంటున్నారు. గత కొంత కాలంగా ములుగు జిల్లా సరిహద్దుల్లోనే మావోయిస్టు కదలికలు కన్పిస్తున్నాయి. చత్తీష్‌గడ్ నుంచి తెలంగాణలోకి రావాలని చూస్తున్న మావోయిస్టులు తరచూ తమ ఉనికిని చాటుకునే ప్రయత్నాలు కూడా ఈ జిల్లా కేంద్రంగానే చేశారు. ఇటీవల మావోయిస్టులు ములుగు జిల్లా వాజేడులో ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరు అన్నదమ్ములను దారుణంగా నరికి చంపి లేఖను వదిలి వెళ్లారు. దీంతో పోలీసులు అప్రమత్తమై బారీ కూంబింగ్ చేపట్టారు.అయితే గతంలో ములుగు జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సాగర్ అనే మావోయిస్టు మృతి చెందగా తాజాగా ఆదివారం ఏడుగురు మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందడంతో జిల్లా సరిహద్దు మావోయిస్టులకు కలిసి రావడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి.

## ఏడాది గడువు ఇచ్చాం..

కాంగ్రెస్ పాలనపై ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదన్నారు. కాంగ్రెస్ విజయోత్సవాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని చెప్పారు. విజయోత్సవాల కోసం రూ.కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. హామీలు నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ అలవికానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. హామీలు నెరవేర్చేందుకు కాంగ్రెస్‌కు ఏడాది గడువు ఇచ్చామన్నారు. ఏడాది గడిచినా రుణమాఫీ అందరికీ పూర్తి కాలేదని కిషన్‌రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అహం కారిపూరిత వైఖరినే ముఖ్యమంత్రి ఫాలో అవుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభు త్వం నేరుగా 15వ ఆర్థిక ప్రణాళిక సంఘం నుంచి నిధులు ఇస్తుందని..ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.ఇక కాంగ్రెస్‌కు ప్రజా ఉద్యమాల ద్వారానే బుద్ధిచెప్పాలని హెచ్చరించారు.

## ఓ వైపు ప్రభుత్వ విజయోత్సవాలు..

అన్ని వర్గాలను మోసం చేసి ఆరు గ్యారెంటీలను అటకెక్కించారని హరీష్‌రావు ఆరోపించారు. ఏడో గ్యారెంటీగా డబ్బా కొట్టిన ప్రజాస్వామ్య పాలనకు సైతం విజయవంతంగా తూట్లు పొడిచారని ఆయన ఎద్దేవా చేశారు. బూటకపు వాగ్దానాలు, బూటకపు ఎన్‌కౌంటర్‌లు అంటూ మండిప డ్డారు. కాగా ములుగు జిల్లాలో ఇవాళ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఏటూరు నాగారం చల్పాక అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగా యి.ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. తెలంగాణ గ్రేహౌండ్స్, యాంటీ మావోయిస్ట్ స్క్వాడ్ సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను నిర్వహించాయి. ఈ ఘటనలో ఇల్లందు-నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శి కురుసం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న (35) తోపాటు అతని దళ సభ్యులు మృతిచెందారు. మృతుల్లో ఏటూరు నాగారం మహదేశ్‌పూర్ కార్యదర్శి ఎగోలపు మల్లయ్య అలియాస్ మధు (43), ముస్సకి దేవల్ అలియాస్ కరుణాకర్ (22), ముస్సకి జమున (23), జైసింగ్ (25),కిశోర్ (22), కామేశ్ (23) ఉన్నారు.ఘటనా స్థలంలో రెండు ఏకే 47 రైఫిల్స్,పెద్దమొత్తం ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు 14 ఏండ్ల తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇదే అతిపెద్ద ఎన్‌కౌంటర్ కావడం విశేషం.

# సీఎంఆర్ఎఫ్‌లో కొత్త రికార్డు

ఆరోగ్య శ్రీ పరిధిలో లేని చికిత్సలు, ఆర్థిక స్థోమత లేని పేద కుటుంబాలకు ఖరీదైన వైద్యం అవసరమైతే ప్రజా ప్రతినిధుల సిఫారసు మేరకు ప్రభుత్వం ఈ సాయం అందిస్తుంది. కొన్ని వ్యాధులకు జిల్లా స్థాయిలో అవసరమైన వైద్య చికిత్స సదుపాయం అందుబాటులో లేక హైదరాబాద్? లోని పెద్ద ఆసుపత్రులను ఆశ్రయిస్తారు. ఖరీదైన వైద్యం చేయించుకునే స్తోమత లేక ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలతో ముందుగానే సీఎం సహాయ నిధిని ఆశ్రయిస్తారు. అటువంటి సందర్భాల్లో నిమ్స్? తో పాటు ఎంఎన్? జే క్యాన్సర్ ఆసుపత్రి, నిలోఫర్, ఈఎన్ టీ, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో చికిత్సలకు అయ్యే అంచనా ఖర్చును ప్రభుత్వమే భరిస్తుంది. సీఎం సహాయ నిధి నుంచి సంబంధిత ఆసుపత్రికి ఎల్వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) జారీ చేస్తుంది. ఈ ఎల్వోసీల జారీలోనూ సీఎం తన ఉదారతను చాటుకున్నారు. ఈ ఏడాదిలోనే 13 వేల మందికి ఎల్ వోసీ లు జారీ చేసింది. సుమారు రూ. 240 కోట్ల ఎల్వోసీలు మంజూరు చేశారు. ఇందులో అత్యధికంగా చిన్న పిల్లలకు అవసరమయ్యే ఆపరేషన్లు, చికిత్సలకు కేటాయించారు. ప్రాణాపాయంలో ఎవరున్నా సరే.. వైద్య చికిత్స అత్యవసరమని గుర్తించిన ప్రజా ప్రభుత్వం ఎల్వోసీల జారీని వేగవంతం చేసింది. దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోనే ఎల్వోసీ ఇచ్చే ఏర్పాట్లు చేసింది. ఒక్కరోజు కూడా ఆలస్యం చేయవద్దని, ఆదివారంతో పాటు సెలవు దినాల్లో కూడా ఎల్వోసీలు క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించటం గమనార్హం.గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నిధులకు కూడా అవినీతి చీడ పట్టుకుంది. పేదల పేరిట మెడికల్ బిల్లులు సృష్టించి నిధులను దిగమింగే దందా వెలుగులోకి వచ్చింది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎంఆర్ఎఫ్ అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేసింది. పారదర్శకంగా సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను కూడా ఆన్‌లైన్ లోకి తెచ్చింది. మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా దరఖాస్తుదారులే తమ సీఎంఆర్ఎఫ్ సాయం ఏ దశలో ఉందో.. ఎప్పటికప్పుడు స్టేటస్‌ను తెలుసుకునేలా ఆన్‌లైన్ వ్యవస్థను రూపొందించారు.

గతంలో కొందరు ప్రజాప్రతినిధుల ఆఫీసుల్లో పని చేసిన సిబ్బంది సీఎంఆర్ఎఫ్ చెక్కులు తమ ఖాతాల్లో వేసుకున్నారు. అటువంటి లొసుగులకు అడ్డుకట్ట వేసేందుకు ఏకంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులపై లబ్దిదారుల పేర్లతో పాటు వారి బ్యాంక్ ఖాతా నంబర్‌ను రేవంత్ సర్కారు ముద్రిస్తోంది. హాస్పిటల్స్ వెరిఫికేషన్ ప్రక్రియను కఠినతరం చేసి, దొంగ బిల్లులతో సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేయడాన్ని నిరోధించింది. నిజమైన అర్హులకు మాత్రమే సీఎం సహాయ నిధి అందే ఏర్పాట్లు చేసింది.

**ఆ పిల్లలకు పునర్జన్మ**

పుట్టుకతోనే ఈఎన్‌టీ(మూగ, చెవుడు) సమస్యలతో పుట్టే పిల్లలకు 6 ఏండ్ల లోపల శస్త్రచికిత్సలు చేయించాల్సి ఉంటుంది. అవసరమైన వినికిడి పరికరాలు అమర్చాల్సి ఉంటుంది. లేకుంటే వారు జీవితాంతం మూగ వారిగా ఉండిపోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఈ ఆపరేషన్ల ఖరీదు లక్షల్లో ఉండడంతో పేద కుటుంబాలకు చెందిన పిల్లలు ఆపరేషన్లు చేయించుకోలేకపోతున్నారు. అలాంటి పిల్లలు జీవితాంతం చెవులు వినపడక, మాటలు రాని అభాగ్యులుగా ఉంటున్నారని తొలి సమీక్ష సమావేశాల్లోనే వైద్యారోగ్య శాఖ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన ముఖ్యమంత్రి తెలంగాణలో భవిష్యత్తు తరాల్లో చెవిటి, మూగ పిల్లలు ఉండకూడదని, అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా ఎంత ఖర్చయినా ప్రభుత్వమే అలాంటి పిల్లలకు ఛికిత్సలు చేయాలని ఆదేశించారు. ఎల్వోసీలు ఇచ్చి అటువంటి పిల్లలను ఆదుకోవాలని ఆదేశించారు. ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు 87 మంది పిల్లలకు ఎల్వోసీ ఇచ్చి ఆపరేషన్లు ఇచ్చారు. ఇది తమ పిల్లలకు రేవంతన్న ఇచ్చిన పునర్జన్మ అని పిల్లల తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి

అనంతరం మంత్రుల బృందం సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 4న పాల్గొనే యువ శక్తి సభా స్థలిని పరిశీలించారు. ముఖ్య మంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న రకం ధాన్యానికి ప్రభు త్వం రూ.500ల బోనస్ చెల్లిస్తుందన్నారు. తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు , సకాలంలో డబ్బులు చెల్లిస్తున్నా మన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ధాన్యం సేకరణ సంతృప్తి కరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయానికి వంద శాతం ధాన్యం డబ్బులు చెల్లించాలని మంత్రి అధికారు లను ఆదేశించారు. సన్న రకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అధికంగా సేకరిం చాలని, ప్రైవేట్ వ్యాపారులు ఎక్కడ 2800 కంటే తక్కువ ధరతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేయకుండా చూడాల న్నారు. వచ్చే ఏడాది రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. దీనికి అనుగుణంగా కనీసం 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ప్రతి ఎకరానికి సాగునీరు అందే విధంగా పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. తక్కువ ఖర్చుతో రైతులకు సాగు నీరు అందించే పనులు ప్రాధాన్యతతో చేపట్టాలని మంత్రి ఉత్తమ్ నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. రోళ్ళ వాగు ప్రాజెక్టు సంబంధించి అటవీ భూముల సేకరణ ప్రక్రియ నీటి పారుదల శాఖ భూ సేకరణ, ఆర్అండ్ఆర్ కోసం ప్రత్యేకంగా కేటాయించిన అధికారితో సమన్వయం చేస్తూ పూర్తి చేయాలని అన్నారు. గౌరవెల్లి కాల్వ పనులు త్వరగా చేపట్టేలా స్థానిక రైతులతో మాట్లాడి కోర్టు కేసు విత్ డ్రా చేయించాలని మంత్రి ప్రజాప్రతినిధులను కోరారు. పత్తిపాక రిజర్వాయర్ రూ. 2950 కోట్ల తొ 5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించేందుకు ప్రాథమిక అంచనాలు తయారు చేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులు కాల్వల ఆపరేషన్, నిర్వహణకు నిధులు కేటాయించలేదని, ప్రస్తుతం కాల్వల మరమ్మత్తు పనులు పూర్తి చేస్తామన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు లోని ప్యాకేజ్ 9 పెండింగ్ పనులు, చిన్న కాళేశ్వరం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.వరదల కారణంగా దెబ్బతిన్న చెరువుల మరమ్మత్తు పనులు ప్రతిపాదనలు తయారు చేసి వచ్చే వానకాలం నాటికి పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత ప్రాజెక్టులలో సాగు నీరు ఎంత ఉందో, యాసంగి పంటకు ఎంత విడుదల చేస్తాం అనే అంశంపై సమగ్ర ప్రణాళిక తయారు చేసి రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచిన నేపథ్యంలో డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు.గత ప్రభుత్వం నిరుద్యోగయువతీ యువకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహ రించిందని, తమ ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నా మన్నారు. సీఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయ వంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని , గ్రామాలలో లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. చిన్న కాళేశ్వరం ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం గత 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైందని, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు. దేవాదుల ప్రాజెక్టుగా సంబంధించి మరిన్ని అవుట్ లెట్ నిర్మాణం చేయాలని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించడం వల్ల 2.4 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు కొత్తగా మరో 15 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. పోతారం, భీం ఘనపూర్ ఎత్తిపోతల పథకం పనుల ప్రతిపాదనలు అందజేయాలని అన్నారు. ప్రభుత్వం 2740 కోట్లు విడుదల చేసి మరో మూడు లక్షల రైతులకు రుణమాఫీ పూర్తి చేసింద న్నారు. గత ప్రభుత్వం గ్రూప్ 1 నిర్వహించ లేకపోయిందని, ప్రతిపక్షాలు అనేక ఆటంకాలు సృష్టించిన ప్పటికీ విజయవం తంగా పరీక్షలు నిర్వహించామని అన్నారు. డిసెంబర్ 4న జరిగే ముఖ్య మంత్రి సభకు పెద్ద ఎత్తున రైతులు, యువత మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతి నిధులు ముఖ్యమంత్రి సభను విజయ వంతం చేసేందుకు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ధాన్యం సేకరణ సజావుగా జరుగుతుందని అన్నారు. రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వ పాలసీ అనుసరిస్తూ సహకారం అందిస్తున్నారని అన్నారు. జిల్లాలో ఉన్న రెసిడెన్షియల్ పాఠ శాలలు, గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ ను కలెక్టర్, ఉన్నతా ధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలన్నారు. మెస్ చార్జీల బిల్లులను గ్రీన్ చానెళ్ళ ద్వారా సరఫరా చేస్తామని అన్నారు. గౌరవెల్లి, గండేపల్లి ప్రాజెక్టులను లింక్ చేసి సమాంతరంగా నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుం ట విజయ రమణారావు,రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ , కవ్వంపల్లి సత్య నారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమెలా సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణ శ్రీ, రెవెన్యూ , నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రైతు భరోసాపై సీఎం రేవంత్ కీలక ప్రకటన


**హైదరాబాద్:** రైతులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభవార్త తెలిపారు. రైతు భరోసాను కొనసాగిస్తామని అన్నారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా పైసలు వేస్తామని తెలిపారు. ఇప్పటికే రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ వేశామని చెప్పారు. అసెంబ్లీలో చర్చించి విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు. మారీచుల మాయ మాటలు రైతులు నమ్మొద్దని చెప్పారు. వరికి రూ.500 బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యంతోనే భోజనం వడ్డించేలా ఆదేశాలు ఇచ్చామని అన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణను అప్పులమయంగా చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.ఈ ఏడాది కాలంలోనే 20వేల కోట్ల రుణమాఫీ చేశామని.. ఇది దేశంలోనే ఒక రికార్డు అని చెప్పారు. అసెంబ్లీలో విధి విధానాల పై చర్చించి సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇస్తామన్నారు. సన్నాలకు రూ. 500బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ రూపంలో వచ్చే మారీచులను రైతులు నమ్మొద్దని అన్నారు. బీపీటీ, హెచ్ఎంటీ, తెలంగాణ సోనా వేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం రైతుల కోసం పని చేస్తుందన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గుజరాత్ గులామని విమర్శించారు. ఆయనకు తెలంగాణ గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలపై చర్చిద్దాం రావాలని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

రాష్ట్రంపై రూ. 7లక్షల కోట్లు అప్పు చేశారని ధ్వజమెత్తారు. ప్రతినెలా రూ. 6500 కోట్లు వడ్డీకే కట్టాల్సి వస్తోందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలాదిగజారిందో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. కేసీఆర్ హయాంలో అప్పుల గురించి గతంలో ఎవరూ బయటపెట్టలేదని చెప్పారు. ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. ప్రతిపక్షాల మాటలను నమ్మొదని అన్నారు. ఇచ్చిన గ్యారెంటీలను అధైర్యపడకుండా అమలు చేస్తామని అన్నారు. రైతులను రాజు చేయాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.2023 వానాకాలంలో రైతు బంధును కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. రైతులు సన్న వడ్లు పండించాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు.తాము అధికారంలోకి రాగానే రూ. రూ. 7625 కోట్లు రైతుబంధు నిధులు ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు.

రైతు భరోసాను కొనసాగిస్తాం..
"రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. కేసీఆర్ ప్రభుత్వం ఈ విషయాలను ఎప్పుడూ బయటపెట్టలేదు. అధికారంలోకి రాగానే అన్ని అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. రైతులకు తొలి ప్రాధాన్యం ఇస్తుంది కాంగ్రెస్ ఒక్కటే. నెహ్రూ నుంచి వైఎస్సార్ దాకా రైతులే మా ఎజెండా. కేసీఆర్ బకాయి పెట్టిన రైతుబంధును మేం చెల్లించాం. అధికారంలోకి రాగానే రూ.7,625కోట్ల రైతుబంధు నిధులు చెల్లించాం. ఆగస్టు 15నాటికి 22.22లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశాం. ఆగస్టు 15నాటికి రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు జమచేశాం. నిన్న 3.14లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ2,747కోట్లు వేశాం. ఇప్పటివరకు 25.35 లక్షలమంది రైతుల ఖాతాల్లో.. రూ.21వేల కోట్లు జమ చేశాం. రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ రైతులను మోసం చేసింది. రైతు భరోసాను కొనసాగిస్తాం. సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు వేస్తాం. మారీచుల మాయ మాటలు రైతులు నమ్మొద్దు" అని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.

### యాత్రల పేరిట భారీ మోసం..

# ఆఫర్స్ పేరుతో కోట్లలో ...



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో మరో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. పర్యాటక క్షేత్రాలకు పంపిస్తామని ఓ సంస్థ బాధితులను మోసం చేసింది. ఈ సంఘటన హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో బయటపడింది. బాధితులను మోసం చేసి భారీగా వసూళ్లకు ఓ కేటుగాడు పాల్పడ్డాడు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ మోసం బయటకు వచ్చింది. పోలీసుల విచారణలో విస్తుపోయే విషయాలు బయటకు వచ్చాయి. వివరాల్లోకి వెళ్తే.. ఉప్పల్‌లో ఉండే శ్రీ గాయత్రి టూర్స్ అండ్ ట్రావెల్స్ సంస్థ విహార యాత్రల పేరుతో సుమారు 15 కోట్ల మేర భారీ మోసానికి పాల్పడింది. ప్రముఖ పుణ్యక్షేత్రాల పేరుతో శ్రీ గాయత్రి టూర్స్ ట్రావెల్స్ భారీగా ఆఫర్లను ప్రకటించింది. పలు ఆఫర్ల పేరుతో కోట్లల్లో వసూళ్లకు పాల్పడింది. ఉప్పల్ కళ్యాణపురిలో భరత్ కుమార్ అనే వ్యక్తి శ్రీ గాయత్రి టూర్స్ ట్రావెల్స్ నిర్వహిస్తున్నారు. మానససరోవరం, ఇతర టూర్స్ పేరిట సోషల్ మీడియాలో భారీగా పబ్లిసిటీ చేసుకుంటూ గత ఐదేళ్ల నుంచి దాదాపు రూ. 15 కోట్లను శ్రీ గాయత్రీ ట్రావెల్స్ నిర్వాహకుడు భరత్ కుమార్ వసూళ్లు చేశాడు. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక తమిళనాడుకు చెందిన యాత్రికుల వద్ద భారీగా వసూళ్లకు పాల్పడ్డాడు. ఇప్పుడు.. అప్పుడు అంటూ గత మూడేళ్ల నుంచి కరోనా పేరు చెప్పి మాయగాడు తప్పించుకు తిరుగుతున్నాడు. బాధితుల నుంచి తీసుకున్న డబ్బులు ఇవ్వకపోవడం, మాయమాటలు చెబుతూ రేపు మాపంటూ టూర్‌లకు వెళ్తారని నిర్వాహకుడు మోసం చేశాడు. ఒక్కొక్కరి నుంచి రూ. 2 నుంచి రూ. 3 లక్షల వరకు వసూళ్లు చేశాడు. ఈ కేటుగాడి చేతిలో సుమారు 500 మందికి పైగా బాధితులు మోసపోయారు. మోసపోయామని గ్రహించిన బాధితులు ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిర్వాహకుడు భారత్ కుమార్ శర్మను ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయిన భరత్ కుమార్ బెయిల్‌పై బయటకు వచ్చి మళ్లీ యాత్రల పేరిట వసూలు చేస్తున్నాడని బాధితులు ఆరోపణలు చేస్తున్నారు. భరత్ కుమార్‌ను వెంటనే అరెస్ట్ చేసి తమకు న్యాయం చేయాలని ఉప్పల్ పోలీస్ స్టేషన్ ముందు బాధితుల ఆందోళన చేపట్టారు.

## ఆ ఒప్పందాలు బయటపెట్టాలి..

సిద్దిపేట: లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న దొంగ ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. గజ్వేల్ పట్టణంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మూడో మహాసభ ఇవాళ(ఆదివారం) జరిగింది. ఈ సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరయ్యారు. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ... అదానీని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యతిరేకిస్తుంటే రేవంత్ రెడ్డి రూ.100 కోట్ల చెక్కు ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. అమెరికాలోని దావోస్‌లో అదానీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసుకున్న ఒప్పందాలు బయటపెట్టాలని సవాల్ విసిరారు. ఏపీలో వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యుత్ ఒప్పందంపై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి రూ.1750 కోట్లను అదానీ ఇచ్చారని ఆరోపించారు. దేశ సంపదను అంతా ప్రధానమంత్రి నరేంద్రమోదీ అదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారని విమర్శలు చేశారు. దేశానికి వీళ్లిద్దరూ చీడపురుగులు అని తమ్మినేని వీరభద్రం సంచలన వ్యాఖ్యలు చేశారు.

**అదానీ స్కాంపై రేవంత్‌రెడ్డి ఏమన్నారంటే..** "ఒక సదుద్దేశంతో ప్రారంభించిన స్కిల్స్ యూనివర్సిటీ వివాదాస్పదం కావడం మాకు ఇష్టం లేదు. అందుకే అదానీ సంస్థ నుంచి రూ.100 కోట్లు స్వీకరించకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ మొత్తాన్ని తెలంగాణ ప్రభుత్వానికి బదిలీ చేయవద్దు" అంటూ పేర్కొంటూ లేఖ రాశామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అదానీ విషయంలో పక్క దేశాలు, రాష్ట్రాల్లో జరుగుతున్న వివాదానికి, తెలంగాణకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ వివాదాల్లోకి అనవసరంగా తమను, తమ ప్రభుత్వాన్ని లాగవద్దని సీఎం రేవంత్‌రెడ్డి తేల్చిచెప్పారు.

**సౌరవిద్యుత్ కొనుగోలులో ఆరోపణలు..** కాగా.. సెకీ నుంచి 7వేల మెగావాట్ల సౌరవిద్యుత్ కొనుగోలు కోసం డిస్కంలతో కలిపి ఏపీ ప్రభుత్వం 2021 డిసెంబర్ 1న ప్రధాన ఒప్పందం కుదుర్చుకుంది. అదే సమయంలో 4,667 మెగా వాట్ల అదానీ రెన్యువబుల్ ఎనర్జీ నుంచి 2,333 మెగావాట్ల అజూర్ పవర్ ఇండియా నుంచి కొనుగోలు చేసి ఏపీ ప్రభుత్వానికి సరఫరా చేసేలా సెకీ.. ఆ సంస్థలతో మరో ఒప్పందం చేసుకుంది.సెకీకి 2,333 మెగావాట్ల సౌర విద్యుత్ సరఫరా ప్రాజెక్టులో తాము కొనసాగలేమంటూ సీటీయుఐఎల్ 2023 జులై 6 నిర్వహించిన సమీక్ష సమావేశంలో అజూర్ పవర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తెలియజేసింది. సెకీతో తాము కుదుర్చుకున్న ఒప్పందం నుంచి వైదొలిగేందుకు అనుమతించాలని విన్నవిస్తూ సెకీకి వ్యతిరేకంగా ఏపీ హైకోర్టులో రిట్ పిటిషన్ కూడా వేసింది.

## సీఎం రేవంత్ రెడ్డికి వేముల ప్రశాంత్ రెడ్డి సవాల్

ఆదివారం నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి బై డిఫాల్ట్ ముఖ్యమంత్రి అయ్యారని వ్యంగ్యంగా అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రాఫ్ పడిపోయిందని చెప్పారు. రైతులను నిండుగా ముంచి రైతు సంబరాలు, రైతు పండుగ అంటున్నాడంటూ రేవంత్ రెడ్డిని వ్యవహార శైలిని ఈ సందర్భంగా ఎండగట్టారు. రాష్ట్రంలో 31 లక్షల మంది రైతులకు రుణమాఫీ జరగాల్సి ఉందని.. కానీ కేవలం 24 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని ఈ సందర్బంగా ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 1,79,000 మంది రైతులకు రుణమాఫీనే జరగలేదని తెలిపారు.

**కొనుగోలు కేంద్రాలు అందుకే ఏర్పాటు చేయలేదు..**
అయితే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ కంటే వెయ్యి కోట్ల రూపాయలు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో చేశామని వివరించారు. బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఈ ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ప్రతి రైతుకు రేవంత్ రెడ్డి చెప్పిన మాట ప్రకారం ఎకరానికి రూ.12,000 బోనస్ ఇవ్వాల్సి ఉందన్నారు.

**ముక్కు నేలకు రాస్తావా అంటూ సవాల్..**
ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల్లో ఫామ్ హౌస్ ఉందని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల ఫామ్ హౌస్ ఉంటే.. తాను రాజీనామా చేస్తానని.. లేకుంటే సీఎం రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి ఇంటికి పోతాడా? అని సవాల్ విసిరారు. తనతో వస్తే.. కేసీఆర్ ఫామ్ హౌస్‌ను చూపిస్తానని సీఎం రేవంత్ రెడ్డికి తెలిపారు.

## ఆ సినిమా నిర్మాత, దర్శకుడిని ఎందుకు సన్మానించలేదు

తన ట్విట్టర్లో మార్ఫింగ్ ఫొటోలు పెట్టి పైశాచిక ఆనందం పొందారని, ఇప్పుడు కేసులకు భయపడి అడ్రస్ లేకుండా దాక్కున్నారని బుద్దా వెంకన్న ఎద్దేవా చేశారు.రాంగోపాల్ వర్మకు దమ్ముంటే.. ధైర్యంగా నిలబడాలని.. అప్పుడు చేసింది కరెక్టు అని చెప్పాలని.. ఆనాడు రెచ్చిపోయి.. ఇప్పుడు దాక్కున్న వైసీపీ నేతలు కొడాలి నాని, వంశీ, అవినాష్‌ల గురించి సినిమా తీయాలని బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు. వర్మ సినిమాలకు సెన్సార్ సర్టిఫికెట్ ఇచ్చిందని.. ఇప్పుడు కేసులు పెట్టడం ఏమిటని జగన్ అంటున్నారని.. జగన్‌కు సిగ్గు ఉందా.. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి ఈ సినిమాల గురించి మాట్లాడతారా.. అంటూ మండిపడ్డారు. భార్య, కూతుళ్లను వదిలేసిన వర్మను వెనుకేసుకొచ్చి మాట్లాడతారా.. జగన్ కూడా తల్లి, చెల్లిని బయటకు పంపేశారని తీవ్రస్థాయిలో బుద్దా వెంకన్న విమర్శించారు

# క్రీడలతోనే మానసిక శారీరక ప్రశాంతత

- 10 లక్షలు కాదు పది కోట్లతో అభివృద్ధి చేయాలి
- అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- క్రీడాకారులను ప్రోత్సహించడంలో మేమే ముందుంటాం
- హైడ్రా పేరుతో బెదిరిస్తే భయపడం
- బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి





**జమ్మికుంట, డిసెంబర్ 1 (నినాదం న్యూస్):** తనమీద కోపం కాంగ్రెస్ ప్రభుత్వానికి కోపం ఉంటే జైల్లో పెట్టిన పర్వాలేదని, పేదవాడి జోలికి వస్తే ఊరుకోనని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం హుజూరాబాద్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జరిగిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు బహుమతి ప్రధాన ఉత్సవం సందర్భంగా ఆయన ముఖ్యఅతిథి హాజరై మాట్లాడారు. హుజురాబాద్ క్రీడాకారుల కోసం ఎంతో ఆలోచించి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఒప్పించి పది కోట్లు తీసుకువచ్చానని అన్నారు. ఏప్రిల్ 28 2023లో స్పోర్ట్స్ గ్రౌండ్ కు 10 కోట్ల రూపాయలకు టెండర్ కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మినీ స్టేడియం కోసం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రౌండ్ ఏర్పాటును అడ్డుకుందని, అభివృద్ధిని అడ్డుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏం వస్తుందో అర్థం కావడం లేదన్నారు. క్రీడాకారులు అంటే తనకు ప్రాణం అని క్రీడలు తన గుండెకాయ అని అన్నారు. తాను ఒక క్రీడాకారుని అయినందుకు హుజురాబాద్ లో కూడా ఎంతో మంది క్రీడాకారులు ఎదగాలని ఉద్దేశంతో మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేసేందుకు సకల ప్రయత్నాలు చేసినప్పటికీ కాంగ్రెస్ అడ్డుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏదైనా కోపం ఉంటే కోపం ఉంటే తనమీద తీర్చుకోవాలి తప్ప క్రీడాకారుల మీద కాదన్నారు. కొంతమంది 10 కోట్ల రూపాయలను తాను తీసుకువస్తే కేవలం 10 లక్షలు ఇచ్చామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. గ్రౌండ్ కు కేటాయించింది 10 లక్షలు కాదని 10 కోట్లను గుర్తించాలన్నారు. మినీ స్టేడి యంకు అన్ని విధాల టెండర్ అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పని ఎందుకు ఆపుతుందో చెప్పాలన్నారు. కొంతమంది వాకింగ్ ట్రాక్ కోసం పది లక్షల కేటాయించామని చంకలు గుద్దుకుంటున్నారని బీఆర్ఎస్ హయాంలో వాకింగ్ ట్రాక్ కోసం రెండు కోట్ల రూపాయల నిధులు కేటాయించామన్నారు. హుజురాబాద్‌లో అద్భుతమైన గ్రౌండ్ ఏర్పాటు చేయాలని తాను కన్న కల లన్నీ కాంగ్రెస్ పార్టీ నీళ్లు చల్లింది అన్నారు. ప్రతి క్రీడాకారునికి అన్న అంటే నేనున్నానని ఎప్పటికీ స్పందిస్తానని హామీ ఇచ్చారు. హుజురాబాద్‌లో కూడా హైడ్రా పేరుతో ప్రతాపవాడ, కింది వాడకు సంబంధించి పరిశీలన జరిగినట్లు తెలుస్తుందని, హైడ్రా పేరుతో ఏదైనా పేదవాడి ఇంటిని కూలగొట్టాలని ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరైనా అధికారులు అత్యుత్సాహంతో పేద వాళ్ల ఇళ్ల జోలికి వస్తే రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేననే విషయం మర్చిపోవద్దని అన్నారు. హైడ్రా పేరుతో అధికారులు మితిమీరితే తర్వాత వారి డెడ్రా అవుతుందని హెచ్చరించారు. హైడ్రా పేరుతో పేదవాడి ఇంటికి వచ్చి బెదిరిస్తే ఒక్క ఫోన్ కాల్ చేస్తే ఏ రాత్రి అయినా సరే వచ్చి మీతోనే అక్కడే పడుకుంటానని హామీ ఇచ్చారు. తన చిన్ననాటి నుంచి ఇదే మట్టి మైదానంలో ఆటలు ఆడుతున్నాం తప్ప టర్ఫ్ గ్రౌండ్లో ఆడేది ఎప్పుడు అని ఆయన ప్రశ్నించారు. హుజురాబాద్ లోని ప్రతి క్రీడాకారుడు మినీ స్టేడియం కోసం ప్రభుత్వాన్ని ఇక్కడి ప్రజాప్రతినిధులను నిలదీయాలని అన్నారు. క్రీడాకారులంతా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. హాకీ జాతీయ క్రీడా అని దీంతో ఒలింపిక్స్‌లో కూడా మెడల్ సాధించాలని ఆయన క్రీడాకారులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ మేయర్ , ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, హాకీ కోచులతోపాటు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# కొండగట్టులో సినీ నటుడు శ్రీకాంత్ పూజలు



**జగిత్యాల, డిసెంబర్ 1 (నినాదం న్యూస్):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని దేవాలయంలో ఆదివారం నాడు ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్, నటుడు చంద్రకాంత్, నిర్మాత విజయ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.వారికి అర్చకులు తీర్థ ప్రసాదాలను, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం నటుడు శ్రీకాంత్ మాట్లాడుతూ కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మరిపెడ బ్రాంచి-04515, ఖమ్మం మెయిన్ రోడ్, మహబూబాబాద్ జిల్లా-506315. Email:sbi.04515@sbi.co.in

అనుబంధం – IV-A [నిబంధన 8(6) అంశాలు చూడండి]

**స్థిరాస్తులు అమ్మకానికి అమ్మకం ప్రకటన**

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన, రుణదాతకు మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే 10-10-2023 తేదీన నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే "ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యదాతథం" ప్రాతిపదికపై తేదీ.03.01.2025 (మ॥ 12.00 గం॥ల నుండి) అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడునని, రుణగ్రస్తులను 1) మెస్సర్స్ సేవ్ పౌల్ట్రీ ఫామ్, యజమాని: శ్రీ గుగులోతు రవి, తండ్రి: గుగులోతు బాషా, Asset Backed Agri Loan (OD)-39355149653 నుంచి రుణదాతకు బకాయిపడిన మొత్తం అగు ది.06.06.2023 నాటికి రూ.18,79,640.66/- (అక్షరాల పద్దెనిమిది లక్షల డెబ్బై తొమ్మిది వేల ఆరు వందల నలభై రూపాయలు మరియు అరవై ఆరు పైసలుమాత్రమే) మరియు ది.07.06.2023 నుండి తదుపరి వడ్డీ మరియు ఖర్చులు మొ॥ వాటితో సహా గల మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రస్తుడు(లు) మరియు గ్యారంటీదారుడు(లు)లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

ఈ-వేలం యొక్క తేది: 03-01-2025, సమయం : మ॥ 12.00 గం॥ల నుండి
EMD స్వీకరించుటకు ఆఖరు తేది మరియు సమయం : తేది.02.01.2025 సా॥ 3-00 గం॥ వరకు.

రిజర్వుధర : రూ.15,94,000/-; ధరావత్తు : రూ.1,59,400/-
మచేయవలసిన డిపాజిట్ మొత్తాన్ని బ్యాంక్ A/c నెం.: 37608215073 (Sys Susp Br Parking Account Marripeda Mahabubabad) IFSC Code.SBIN0004515 లో 02.01.2025 తేదీన లేదా అంతకు ముందు ధరావత్తు డిపాజిట్ చేయాలి.

ఆస్తి యొక్క షెడ్యూలు / స్థిరాస్తుల వివరములు
మహబూబాబాద్ జిల్లా లిమిట్స్, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ నందు దస్తావేజు నెం. T25120020375 ప్రకారము శ్రీ గుగులోతు రవికి సొంతమైన ఆస్తి. మహబూబాబాద్, మరిపెడ మండలం, అనేపురం గ్రామము, సర్వే నెం. 5/సి3 నందు య॥ 0-30 గుంటలు = 3630 చ॥గ॥ విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: ఉత్తరం : అగ్రి జి.రవి; దక్షిణం : అగ్రి జె.మంగు; తూర్పు : అగ్రి జి.రెడ్యా; పడమర : అగ్రి జి.రెడ్యా.

అమ్మకం యొక్క పూర్తి నియమాలు మరియు నిబంధనల కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ప్రొవైడ్ చేయబడిన లింక్, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్: www.sbi.co.in మరియు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com ను చూడగలరు. ఆసక్తిగల అభ్యర్థులు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, మరిపెడ బ్రాంచి-04515, మహబూబాబాద్ మరియు ఫీల్డ్ ఆఫీసర్: బి.రాజా, ఫోన్: 9000915793 మరియు రిజల్యూషన్ ఏజెంట్, ఎ.వీరాసింగ్, ఫోన్: 9177489452 వారిని సంప్రదించి ది.02.01.2025 తేదీన ఉ॥ 11-30 గం॥ల నుండి మ॥ 1-00 గం॥ల వరకు ఆస్తిని తనిఖీ చేసుకోవచ్చును.

ప్రదేశము : మరిపెడ | సం/- అధీకృత అధికారి
తేది : 30.11.2024 | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# పోలీస్ కిష్టయ్య కుటుంబానికి ఎమ్మెల్సీ కవిత భరోసా

**హైదరాబాద్, (నినాదం న్యూస్):** మలిదశ తెలంగాణ ఉద్యమ అమరవీరుడు పోలీస్ కిష్టయ్య కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భరోసా ఇచ్చారు. అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం ఎమ్మెల్సీ కవిత ఆయన భార్య పద్మావతి, కుమారుడు రాహుల్‌ను కలిశారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ కవిత తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా వారి బాగోగులను అడిగి తెలుసుకు న్నారు. గతంలో తమ కూమార్తె ప్రియాంక వైద్య విద్య అభ్యసించడానికి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆర్థిక సాయం చేసిన విషయాన్ని గుర్తు చేసిన పద్మావతి చేసుకొని..

కృతజ్ఞతలు తెలిపారు. ఇదే తరహాలో భవిష్యత్తులోనూ బీఆర్ఎస్ పోలీస్ కిష్టయ్య కుటుంబానికి దన్నుగా ఉంటుందని అన్నారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారి కుటుంబాలను కేసీఆర్ అన్ని విధాలుగా ఆదుకున్నారని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. కవిత వెంట టీఎస్పీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్ తనోబా ఉన్నారు.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
MANAPPURAM HOME FINANCE LTD.
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179, యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.

**డిమాండ్ నోటీసు**

భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ వారిచే జారీ చేయబడిన నోటిఫికేషన్ నెం. S.O. 3466 (E) తేది: 18 డిసెంబర్, 2015తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సదరు చట్టముగా వ్యవహరించబడును) లోని సెక్షన్ 2 యొక్క సబ్ సెక్షన్(1)లోని క్లాజ్ (m)లో సబ్-క్లాజ్ (iv) పరిధిలో ఆర్థిక సంస్థగా మరియు కంపెనీల చట్టము 1956 క్రింద నమోదైన కంపెనీగా భారత దేశములోని వివిధ ప్రదేశాల వద్ద బ్రాంచ్‌లు మరియు నమోదిత కార్యాలయము IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపడ్, త్రిస్సూర్, కేరళ- 680567 కలిగిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకమీదట "MAHOFIN"గా వ్యవహరించబడును) వారి అధీకృత అధికారి ఇతర విషయాలతో పాటు నివాస యూనిట్‌ల కొనుగోలు మరియు/లేదా నిర్మాణం కొరకు ముందస్తు రుణముల యొక్క వ్యాపారమును చేపట్టినారు. దిగువ తెలిపిన చార్ట్‌లోని కాలమ్ నెం.2లో తెలిపిన విధముగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణమును పొందినారు. SARFAESI చట్టము క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన MAHOFN సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 2తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ నోటీస్‌లలో తెలిపిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీతో సదరు నోటీస్ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీస్ జారీ చేసినారు. కానీ నోటీస్‌లు వివిధ కారణముల వలన వారిలోని కొందరికి అందజేయబడలేదు. అదనముగా దిగువ తెలిపిన సదరు రుణగ్రహీతల సమాచార ప్రయోజనార్థం కొరకు సదరు రుణగ్రహీతలకు ఈ బహిరంగ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ LAN/ బ్రాంచ్ | ఇంటరెస్ట్ కల్పించబడిన వాటికి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | ఎన్‌పిఎ తేది | నోటీస్ పంపిన తేది/ బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | బైరి మధుసూధన్, బైరి శ్యామల, బూర మనోహర్/ NLAP0111004829/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ, పిన్-505473, కరీంనగర్, తంగళ్ళపల్లి పిఓ, హనుమాన్ దేవాలయం దగ్గర, సిద్దిపేట్ జిల్లా, కోహెడ మండలం, తంగళ్ళపల్లి గ్రామం & గ్రామ పంచాయతీలోని ఇ.నెం. 6-63/7 గల గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కొక్కిస కనకవ్వ భూమి, పడమర: రోడ్డు, దక్షిణం: బైరి మల్లయ్య ఇల్లు, ఉత్తరం: బైరి లింగం ఇల్లు. | 07-11-2024 | 11-11-2024 & Rs.292447/- |
| 2. | జెల్ల లింగయ్య జెల్ల, జెల్ల రాజేశ్వరి, జెల్ల నవీన్ జెల్ల, జెల్ల ప్రవీణ్/ NLAP0110005134/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ, పిన్-505527, కరీంనగర్, పిఓ తిమ్మాపూర్, కరీంనగర్, లక్ష్మీ నరసింహాస్వామి దేవాలయం, కరీంనగర్ జిల్లా, తిమ్మాపూర్ తాలూకా, మహాత్మ నగర్ గ్రామం, ఇ.నెం. 9-69, 135.44 చ.గ.ల విస్తీర్ణము గల భూమి యావత్తు. సరిహద్దులు: తూర్పు: సోమిడి లక్ష్మీరాజం ఖాళీ ప్లాట్, పడమర: 15' వెడల్పు రోడ్డు, దక్షిణం: సోమిడి లక్ష్మీరాజం ఇల్లు, ఉత్తరం: ఎన్‌హెచ్ రోడ్డు. | 07-11-2024 | 11-11-2024 & Rs.537758/- |

కావున ఈ నోటీస్ ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ నోటీస్ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీతకు వ్యతిరేకముగా పైన చూపించిన విధముగా రావల్సిన పూర్తి బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని పైన తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరడమైనది. పూర్తి బకాయి మొత్తము మరియు తదుపరి వడ్డీతో సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత చెల్లించుటలో విఫలమైతే, MAHOFIN వారు పైన తెలిపిన విధముగా ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చేయుట కొరకు సెక్షన్ 13(4) క్రింద ముందుకు సాగెదరు, చట్టము మరియు అందులో ఏర్పడిన రూల్స్ క్రింద పేర్కొన్న విధముగా ఇతర పద్ధతులలో నోటీస్ సర్వీస్ కొరకు చర్యలు తీసుకొనబడును. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8)లో వివరించిన విధముగా అమ్మకం రూపములో బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందం లేదా బహిరంగ వేలం కొరకు నోటీస్ ప్రచురణ తేదిలోగా ఏ సమయంలోనైనా పూర్తి బకాయి మొత్తము మరియు వ్యయాలు, చార్జీలు, ధరలు & MAHOFIN వారిచే వెచ్చించిన ఖర్చులతో మీరు చెల్లించినచో సదరు తనఖాను విడిపించుకొనగలరని మీకు ఈ నోటీస్ ద్వారా తెలియజేయడమైనది. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా వేరే ఇతర పద్ధతులలో సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయుట మరియు/లేదా వ్యవహరించుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.

తేది: 01.12.2024, ప్రదేశం: తెలంగాణ | సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

# చేనేత కార్మికుడు కళా నైపుణ్యానికి నిదర్శనం...



**హైదరాబాద్, (నినాదం న్యూస్):** మగువలు మెచ్చే పట్టు చీరలకు నిలయం.. భారతదేశ సంస్కృతి సంప్రదాయాల ఔన్నత్యానికి ప్రతీక పోచంపల్లి చేనేత వస్త్రాలు. ఇక్కడి కళాకారులు నేసిన వస్త్రాలు అంతర్జాతీయ స్థాయిలో తళుకులీనుతున్నాయి. ఏడు రంగుల హరివిల్లు వర్ణాలను చూస్తూ విస్తు పోతుంటాం.. అలాంటిది చేనేత ఇక్కత్ వస్త్రాన్ని పదివేల రంగుల షేడ్స్‌తో మగ్గంపై నేసి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడు నేత కార్మికుడు. కొత్తగా శాలువాపై పదివేల రంగుల డిజైన్లతో ఇండియా మ్యాప్‌ను ఆవిష్కరించి అందరినీ అబ్బుర పరుస్తున్నారు. తన సృజనాత్మకతతో 'సంత కబీర్' పురస్కారాన్ని పొందారు. చేనేత కళాకారుల నైపుణ్యానికి.. వస్త్ర పరిశ్రమకు పెట్టింది పేరు యాదాద్రి జిల్లా భూదాన్ పోచంపల్లి. ఇక్కడ చేనేత కార్మికులు నేసిన ఇక్కత్ వస్త్రాలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉంది. ఈ వస్త్రాలు ఫ్యాషన్ ప్రియులు, డిజైనర్లను ఆకట్టుకుంటాయి. ప్రకృతి సహజ సిద్ధంగా లభించే రంగులను వస్త్రాల తయారీలో వినియోగిస్తారు. యాదాద్రి జిల్లా భూదాన్ పోచంపల్లికి చెందిన చేనేత దంపతులు భోగ బాలయ్య, సరస్వతీ వినూత్న ఆవిష్కరణకు పెట్టింది పేరు. చేనేత రంగంలో సాంప్రదాయ పద్ధతులను పాటిస్తూనే, కొత్త పుంతలు తొక్కిస్తున్నారు. ఇక్కత్ వస్త్రాల తయారీలో వినూత్న ప్రయోగాలు చేస్తున్న ఈ దంపతులు మరో అద్భుతమైన వస్త్ర కళాఖండాలను రూపొందించారు.

**పదివేల రంగుల షేడ్స్‌తో ఇక్కత్ వస్త్రం...** సాంప్రదాయ చేనేత వస్త్రాల తయారీలో కొన్ని రంగులు మాత్రమే వాడుతుంటారు. కానీ బాలయ్య నేసిన ఇక్కత్ వస్త్రంపై ఒకటి కాదు రెండు కాదు పదివేల రంగులు వాడటం చాలాఅరుదు. డబుల్ ఇక్కత్ వస్త్రం పై పదివేల రంగుల షెడ్స్ వచ్చేలా చేనేత వస్త్రాన్ని బాలయ్య దంపతులు నేశారు. పర్యావరణహితమైన (వ్యాట్ అండ్ ఎకో ఫ్రెండ్లీ) రంగులను ఉపయోగించి సుమారు 100 పూక చిటికీలు, 100 నిలువు చిటికీలను రూపొందించి అందులో పదివేల రంగులు వచ్చే విధంగా వివిధ రకాల షేడ్‌లను అద్ది తన చేనేత కళా ప్రతిభ ద్వారా పోచంపల్లి పట్టు చీరలు రూపొందించారు. అంతేగాక ఈ పట్టు చీరలు రెండు కొంగులు ఉండే విధంగా రూపొందించడం మరొక విశేషం. 11 నెలల పాటు ఈ దంపతులు శ్రమించి ప్రత్యేక చీర తయారు చేశారు. సుమారుగా ముడి సరుకు, నూలు, రంగులు, రసాయనాలు తదితర ఖర్చులతో కలిపి కేవలం వస్త్ర తయారీకి సుమారు లక్ష రూపాయలు ఖర్చు చేశారు. బాలయ్య గతంలో 1,400 రంగులలో చీర నేశారు. ఒక చీరలో 121 రంగులు, 121 వివిధ ఆకృతులతో మగ్గంపై చీర చేశారు.

**డబుల్ ఇక్కత్ వస్త్రంపై ఇండియా మ్యాప్..!** బాలయ్య దంపతులు మగ్గంపై డబుల్ ఇక్కత్ విధానంలో రుమాలు (స్కార్ఫ్)పై ఇండియా మ్యాప్ నేసి అందరితో ప్రశం సలు అందుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆజాదీ కా అమృత మహోత్సవాలను పురస్కరించుకుని తన దేశభక్తి చాటేందుకు బాలయ్య ఇండియా మ్యాప్, మధ్యన చరఖా రాట్నం వచ్చేట్లుగా స్కార్ఫ్ నేశారు. ఇందుకోసం మృదు వుగా ఉండే ప్రత్యేకమైన నూలు, పర్యావరణ హితమైన పదివేల రంగులను వినియోగించారు. ఏకంగా పదివేల రంగుల (షేడ్స్)తో కూడిన షేడ్స్‌తో అద్భుతమైన డిజైన్లు రూపొం దించా రు. 46/46 అడుగుల సైజులో పదివేల రంగుల షేడ్స్‌తో కాట న్ ఇక్కత్ వస్త్రాన్ని తయారు చేశారు. సాంప్రదాయ చేనేత వస్త్రాల్లో ఇన్ని రంగులు వాడటం చాలాఅరుదు. అయినా సరే భోగ బాలయ్య సాహసం చేశాడు. రెండేళ్లుగా తాను అనుకున్న విధంగా కష్టపడి మగ్గంపై నేసిన వస్త్రంపై రంగుల ప్రపంచాన్ని ఆవిష్కరించారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**వెల్గటూర్,డిసెంబర్01(నినాదం న్యూస్):** తెలంగాణ ప్రజాపాలన ప్రజావిజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం వెల్గటూర్ మండల స్థాయిలో మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సంప్రదాయేతర ఇంధన వనరులు అంశంపై నిర్వహించిన ఈ పోటీలకు మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. ఈ పోటీల్లో జి. భాను ప్రకాష్ (బీసీ గురుకుల పాఠశాల) జి. అరుణ్ కుమార్ (చేగ్యం) లక్ష్మి మన్విత (కుమ్మరిపల్లి) మొదటి మూడు బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. పాల్గొన్న విద్యార్థులకు శ్రీ చైతన్య స్కూల్ కరస్పాండెంట్ బిడారి సతీష్ కుమార్ ప్రత్యేక బహుమతులు అందించారు. దీంతో పాటు విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందినఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎంఆర్పీ సిబ్బంది పాల్గొన్నారు.

# కాలుష్య నియంత్రణ సామాజిక బాధ్యత

భౌతిక వ్యవస్థలు లేదా జీవ క్రియలకు అస్థిరత, అసమానత, హాని లేదా అసౌకర్యం కలిగించే విధంగా కలుషితాలను పర్యా వరణంలోకి విడుదల చెయ్యటాన్ని కాలుష్యం అంటారు. నిప్పును పుట్టించటాన్ని నేర్చుకున్న శిలాజ సంబంధిత కాలం నుండి కూడా పర్యావరణం పై మానవాళి ప్రభావం కొంతవరకు ఉంది. మానవ వ్యర్థాలు నదులు లేదా నీటి వనరులను కొంత మేరకు కలుషితం చేసాయి. మధ్య కాలాల చివరిలో జనాభా పెరిగి , పట్టణాలలో ఎక్కు వగా కేంద్రీకృతం అవ్వటం వలన తయారుగా ఉన్న కాలుష్యానికి ఎక్కువగా ఆస్కారం ఇచ్చింది.కొన్ని ప్రాంతాలలో వాయు కాలుష్యం స్థాయిలు ఆరోగ్య సంబంధ విషయాలుగా గుర్తించబడ్డాయి , నివాస ప్రాంతాలలో నీటి కాలుష్యం శుద్ధి చెయ్యని మానవ వ్యర్థాల నుండి వ్యాధుల వ్యాప్తికి ఒక ప్రధాన మధ్యవర్తి. హద్దులు లేని వాతావరణం యొక్క స్వభావం , మహాసముద్రాల అనివార్యత భూతాపం యొక్క విషయంతో పాటుగా కాలుష్యాన్ని ఒక గ్రహ స్థాయిలో అమలు చెయ్యటానికి కారణం అయ్యింది. వాయు కాలుష్యం ముఖ్యంగా సరైన వెలుతురు కావలిసిన, కర్రను కాల్చటం ప్రక్రియ ద్వారా వచ్చిందే. శుభ్రమైన త్రాగే నీటి వనరులు విసర్జితాల ద్వారా కలుషితం అవ్వటం లేదా విషపూరితం కావడం చాలా సులువుగా మరణాలకి కారణం అయ్యింది , కలుషితం అయ్యే ప్రక్రియ సరిగా అర్థం చేసుకో బడలేదు. చాలా ఎక్కువగా విసర్జి తాల ద్వారా జరిగిన కలుషితం , కాలుష్యం ప్రధాన కారణాలు అయ్యాయి. ఇంగ్లాండుకి చెందిన రాజు ఎడ్వర్డ్ 1272లో లండన్లో ఒక చట్టం చెయ్యటం ద్వారా సముద్ర – బొగ్గును మండించటాన్ని నిషేధించాడు. ఇంగ్లాండ్ లో వాయు కాలుష్యం ఒక పెద్ద సమస్యగా మారిపోయింది, 1858లో థేమ్స్ గొప్ప దుర్వాసనతో ఒక ప్రాచీన నీటి నాణ్యత సమస్యలను నమోదు చేసింది, ఇది తరువాతి కాలంలో లండన్ మురుగునీటి వ్యవస్థ నిర్మించటానికి కారణం అయ్యింది. అణుయుద్ధం యొక్క పరిణా మాలు , పరీక్షలు రేడియోధార్మికత ప్రభావాన్ని ప్రస్ఫుటం చెయ్యటంతో రెండవ ప్రపంచ యుద్ధం తరువాత కాలుష్యం ఒక ప్రధాన విషయంగా అయ్యింది. తరువాత 1952లో లండన్ లో ఒక సాంకేతికమైన ఘోర ప్రమాదం అయిన గొప్ప పొగమంచు కనీసం 8000 మంది ప్రజలను చంపివేసింది. ఈ సామూహిక సంఘటన పరిశుభ్ర వాయు చట్టం, 1956 వంటి కొన్ని ప్రధాన ఆధునిక పర్యావరణ చట్టాలకు కారణం అయ్యింది. పర్యావరణ కాలుష్యంనకు పారిశ్రామిక విప్లవం జన్మను ఇచ్చింది. గొప్ప కర్మాగారాల ఉద్భవం , అధిక ప్రమాణాలలో బొగ్గు , ఇతర శిలాజ ఇంధనాల వినియోగం మొదలైనవి ఊహిం చని విధంగా వాయు కాలుష్యం నకు కారణం అయ్యాయి. పెరిగి పోతున్న మానవ వ్యర్థాల భారానికి అధిక మొత్తంలో పారిశ్రామిక రసాయనిక వ్యర్థాలను అదనంగా చేర్చాయి. పర్యావరణం పై మానవ ప్రభావం తగ్గింపును ఆశించే పర్యావరణ పరిరక్షణ , పర్యావరణ ఉద్యమం లను అభివృద్ధి చేసాయి. కాలుష్య దుష్ప్రభావాల నుండి పర్యావరణాన్ని రక్షించటానికి ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలు, వివిధ రకాలైన కాలుష్యాలను నియంత్రించటానికి , అదే విధంగా కాలుష్య దుష్ప్రభావాల తగ్గించ టానికి వివిధ చట్టాలను అమలు చేసాయి. కాలుష్య నియంత్రణ అర్థం గాలి, నీరు , మట్టి లోకి విడుదలను , విసర్జనను



నియంత్రించటం. కాలుష్య నియంత్రణ లేకపోతే, తినటం, వేడిచేయ్యటం, వ్యవ సాయం, ఘనుల త్రవ్వకం, తయారీ, రవాణా , ఇతర మానవ క్రియలు, మొదలైన వాటి నుండి వచ్చే వ్యర్థ పదార్థాలు పోగైనా లేదా చెల్లాచెదురుగా ఉన్నా అవి పర్యా వరణాన్ని నాశనం చేస్తాయి. నియంత్రణల అధికారాధిపత్యంలో, కాలుష్య నియంత్రణ కన్నా కాలుష్య నివారణ ఎక్కువగా కోరదగినది. 37 సంవత్సరాల క్రితం 1984, డిసెంబర్ 2న మధ్యప్రదేశ్ లోని భోపాల్ నగరంలో 'యూనియన్ కార్బైడ్ కెమికల్' ఫ్యాక్టరీలో నుంచి విషవాయువులు (మిథైల్ ఐసోసైనేట్) లీకయి నగరంలోని వేలాదిమంది ప్రజలను నిమిషాలలో మట్టుబెట్టింది. ఈ ఘోరకలి మనదేశ మానవాళి గుర్తుంచుకునే విధంగా డిసెంబర్ 2ను 'కాలుష్య నియంత్రణ దినోత్సవం'గా ప్రకటించింది.

**– రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# ఎమ్మెల్సీగా గెలిపిస్తే వ్యవస్థ బాగుకోసం పని చేస్తా

## నిరుద్యోగులకు బాసటగా నిలుస్తాను - పట్టభద్రుల ఎంఎల్సి అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్




**కరీంనగర్, డిసెంబర్ 1(నినాదం న్యూ):** కరీంనగర్ నగరంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహాసభలో ముఖ్య అతిదిగా పాల్గొన్న మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారందరి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వారు ఆదివారం రోజున జరిగిన సమావేశంలో అన్నారు. టీఎస్ యూటీఎఫ్ సభ్యులు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలు, హై స్కూల్లలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని అలాగే ఉర్దూ, ఇంగ్లీష్ మీడియలకు సంబంధించిన ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉన్నారని మీరందరూ నాకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీగా గెలిపిస్తే మీరు మీ ఉద్యమ జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం కోసం పనిచేస్తాను.నేను మీ టీచర్స్ కుటుంబ సభ్యుడినే అని మా కుటుంబంలో కూడ చాలా మంది ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారని అందుకే మీకు ఉన్న సమస్యలు నాకు తెలుసని వారు అన్నారు. ఇప్పుడు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న వారు కేవలం వాళ్ళ సంస్థల అభివృద్ధి కోసం పనిచేస్తారని కానీ నేన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే వ్యవస్థ బాగుకోసం పని చేస్తానని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. అందుకే ఇప్పుడు జరుగుతున్న పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా బరిలో దిగుతున్నాను అని వారు అన్నారు. ఇంతకు ముందు ఈ నియోజకవర్గం నుండి గెలిచిన వారు నిరుద్యోగుల పట్టుభద్రుల సమస్యల పట్ల శాసనమండలిలో ఎప్పుడూ కూడ ప్రస్తావన తీసుకు నా ముప్పై సంవత్సరాల రాజకీయ జీవితంలో నాకు మీ సమస్యల పట్ల అవగాహన ఉందని నన్ను గెలిపిస్తే కచ్చితంగా మీకు ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు అన్నారు. ఓట్లు నమోదు కోసం మరొకసారి ఎలక్షన్ కమీషన్ అవకాశం ఇచ్చారని నమోదు చేసుకొని వారు ఈ నెల తొమ్మిది తారీకు వరకు నమోదు చేసుకోవాలని సర్దార్ రవీందర్ సింగ్ కోరారు.

# వైభవంగా అయ్యప్ప ఆరట్టు ఉత్సవం..



**హైదరాబాద్, (నినాదం న్యూస్):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శ్రీ అయ్యప్ప స్వామి ఆరట్టు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ రామచంద్ర గోపాల కృష్ణ మఠం నుంచి ఆదివారం ప్రారంభమైన ఆరట్టు ఉత్సవం పట్టణ పురవీధుల గుండా కొనసాగింది. మఠాధిపతి శ్రీ యోగానంద సరస్వతి స్వామీ ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులు చేపట్టిన ఆరట్టు ఉత్సవం అంగరంగ వైభవంగా సాగింది. ముందుగా అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఉంచి పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు. శోభాయాత్రలో అయ్యప్ప దీక్షదారులు, భక్తుల భజన కీర్తనలు, అయ్యప్ప స్వామి నామస్మరణతో పట్టణ పురవీధుల మారుమ్రోగాయి. కేరళ ప్రత్యేక డోలు వాయిద్యాలు శోభాయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎమ్మెల్యే పాయల్ శంకర్ శోభయాత్రలో పాల్గొని అయ్యప్ప మాలదారులతో కలిసి ఆడిపాడారు. దారి పొడవునా మహిళలు భక్తులు పెద్ద ఎత్తున మంగళహారతులతో శోభయాత్రకు స్వాగతం పలికారు.

## చందమామతో బి.ఎన్.రెడ్డికి విడదీయరాని అనుబంధం



బి.నాగిరెడ్డి... తెలుగు చిత్ర పరిశ్రమ నుండి విడదీయ జాలని బంధం, అనుబంధం కలిగిన ప్రతిభాశాలి. ఆయన ఆంధ్ర జ్యోతి పత్రిక ప్రచురణ కర్తగా తెలియకున్నా, "చందమామ" పేరు తీయగానే గుర్తొచ్చే పేరు చక్రపాణి తో పాటు రెడ్డి పేరే. బొమ్మిరెడ్డి నాగిరెడ్డి (డిసెంబర్ 2, 1912 – ఫిబ్రవరి 25, 2004) తెలుగు సినీ నిర్మాత, దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత. బి.ఎన్.రెడ్డిగా సుపరిచితు లైన బొమ్మిరెడ్డి నాగిరెడ్డి డిసెంబర్ 2, 1912న కడప జిల్లా, కొండాపురం మండలంలోని పొట్టిపాడు గ్రామం లో అమ్మమ్మ ఇంట, రైతు కుటుం బంలో జన్మించాడు. ఈయన స్వ స్థలం, సింహాద్రిపురం మండలం లోని వై.కొత్తపల్లిలో ఒక ఉపాధ్యాయుడి వద్ద చదువుకున్న నాగిరెడ్డి పది, పన్నెండేళ్ళు వచ్చే నాటికే పురాణేతిహాసాలను క్షుణ్ణంగా ఆకళింపు చేసుకో గలిగాడు. అవన్నీ ఆయన ఆలోచనా విధానాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయి.యువకుడుగా ఆయన స్వాతంత్ర్యో ద్యమం పట్ల ఆకర్షితుడయ్యాడు. ఖాదీ ఉద్యమంలో పాల్గొన్నాడు. ప్రింటింగ్ ప్రెస్ ను ప్రారంభించాడు. క్రమంగా ప్రచురణ రంగ ప్రవేశానికి అదే దోహదం చేసింది. ఆంధ్రజ్యోతి అనే సామాజిక–రాజకీయ పత్రికను ప్రారంభించాడు.అప్పుడే చక్రపాణి సాహచర్యం లభించింది. ఇద్దరూ కలిసి పిల్లల కోసం ప్రత్యేకంగా ఒక పత్రికను తీసుకు రావాలను కున్నారు. దేశం స్వాతంత్ర్యం పొందడానికి ఒక నెల ముందుగా "చందమామ" ఆవి ర్భావం జరిగి దినదిన ప్రవర్ధమానం కాసాగింది. ఆ తర్వాత ఆయన సినిమా నిర్మాణ రంగ ప్రవేశం చేశాడు.

1974లో ఆయన దృష్టి వైద్యరంగం మీదికి మళ్ళింది. మద్రాసులో రెండు ఆసుపత్రులను నెల కొల్పాడు. కఠినశ్రమ, నిరాడం బరత, వినయం, నిర్దిష్ట పథకాలు రూపొందించడం, ఆయన సహజ గుణాలు. ఆయన పలికే ప్రతి మాటలోనూ, చేసే ప్రతి పనిలోనూ భారతీయ తాత్విక దృష్టి, ముఖ్యం గా భగవద్గీత ప్రబోధించే కర్మసిద్ధాంత ప్రభావం స్పష్టంగా కనిపించేది.మొదట్నుంచి నాగిరెడ్డికి పబ్లిసిటీ విభాగం పట్ల ఆసక్తి ఉండేది. ఆయన అన్న బి.ఎన్.రెడ్డి స్థాపించిన వాహినీ సంస్థలో భాగస్వామిగా చేరాడు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో (1941లో) వాళ్ళ సరుకు తీసుకువెళ్తున్న ఓడ బాంబు దాడిలో ధ్వంసం కావడంతో పెద్ద మొత్తంలో నష్టం వచ్చింది. ఆ పరిస్థితుల్లో వ్యాపారం కొనసాగించ లేక తన స్వగ్రామమైన ఓరంపాడు చేరాడు. ఆ తర్వాత వాహినీ వారి భక్తపోతనకు దర్శకత్వం వహించిన కె.వి.రెడ్డి నాగిరెడ్డిని మద్రాసుకు పిలిపించి ఆ చిత్రం తాలూకు పబ్లిసిటీ వ్యవహారాలు అప్ప జెప్పాడు. సరిగ్గా అదే సమయంలో జెమినీ వారి బాలనాగమ్మ విడుదలైంది. జెమినీ వారు తమ చిత్రాలకు పెద్ద ఎత్తున ప్రచారం చేయిస్తారు. దానికి దీటుగా ఉండడానికి నాగిరెడ్డి మద్రాసులో హనుమంతుడి భారీ కటౌట్లు పెట్టించి వినూత్న రీతిలో ప్రచారం చేయించాడు. ఆ పబ్లిసిటీ చిత్ర విజయానికి బాగా తోడ్పడింది. దాంతో కె.వి.రెడ్డి ఆయనకు 500 రూపాయలు బహుమతిగా ఇచ్చాడు. ఆ మొత్తంతో నాగిరెడ్డి ఒక ఆస్టిన్ కారు కొన్నాడు.

తర్వాత 1950లో నిర్మాతగా మారి చక్రపాణితో కలిసి విజయా ప్రొడక్షన్స్ స్థాపించాడు. ఉన్నతమైన ప్రమాణాలతో పండితపామర జనరంజకంగా సినిమాలు తీసిన విజయా సంస్థ తెలుగు సినిమా చరిత్రలో ఒక సువర్ణాధ్యాయాన్ని సృష్టించింది. 1950లో వచ్చిన షావుకారుతో మొదలైన ప్రస్థానం 1962లో వచ్చిన గుండమ్మ కథ వరకు ఉచ్ఛస్థితిలో కొనసాగింది. అర్జునుడి పతాకంపై జెండాపై కపిరాజు (హనుమంతుడు) బొమ్మ ఉంటుంది. అర్జునుడి ఆ పతాకమే విజయా వారి లోగోలోనూ ఉంటుంది. లోగోలో "క్రియా సిద్ధి స్సత్వే భవతి" అనే ఆర్యోక్తి ఉంటుంది.

విజయా ప్రొడక్షన్స్ వారి మొదటి సినిమా ఎల్వీ ప్రసాద్ దర్శకత్వం వహించిన "షావుకారు" (1950). ఇది తెలుగులో మొట్ట మొదటి అభ్యుదయ చిత్రంగా, తెలుగు సినిమాకు పునాదిరాయిగా కీర్తి అందుకొంది. ఈ సినిమా అనుకు న్నంతగా విజయవంతం కాక పోవడంతో తర్వాతి ప్రయత్నంగా కె.వి.రెడ్డి దర్శకత్వంలో పాతాళ భైరవి తీశారు.

1951లో వచ్చిన "పాతాళభైరవి", సినిమాను జనం విరగబడి చూశారు. అంతకు ముందు ఎవరూ కనీ వినీ ఎరుగని ఘన విజయం సాధించింది. దాంతో ఈ సినిమాను తర్వాత హిందీ, తమిళ భాషల్లో కూడా తీశారు. ఈ సినిమా లోని పాత్రలు తోట రాముడు, నేపాళ మాంత్రికుడు, అంజిగాడు, సదాజపుడు, ఆ పాత్రల కోసం పింగళి నాగేంద్రరావు రాసిన సంభాషణలతో సజీవంగా ప్రజల మనసుల్లో స్థిరనివాసం ఏర్పరచు కొన్నారు. ఈ సినిమాతో ఎస్వీ రంగారావు లోని గొప్ప నటుడు బయట కొచ్చాడు. ప్రేక్షకాదరణలో ఈ సినిమాను అధిగమించ గలిగింది. మాయాబజార్ ఒక్కటే. విజయా వారి మూడవ సినిమా పెళ్ళిచేసిచూడు. ఇది భారీగా లాభాల నార్జించింది. దీంట్లో ఎన్.టి.రామారావు, జి.వరలక్ష్మి, సావిత్రి నటించారు.

తర్వాత తమ సంస్థలో దర్శకత్వ శాఖలో సహాయ దర్శకుడుగా పనిచేస్తున్న కమలాకర కామేశ్వర రావు దర్శకత్వంలో 1954లో చంద్రహారం తీశారు. ఇది గొప్ప చిత్రంగా విమర్శకుల ప్రశంసలు పొందింది. కానీ ప్రేక్షకుల ఆదరణకు నోచు కోలేదు.

ఆ తర్వాత వారు తీసిన సినిమాలే నేటికీ తెలుగులో వినోదాత్మక సాంఘిక చిత్రాల్లో మేటిగా కీర్తించబడే మిస్సమ్మ, దాని తర్వాత మాయా బజార్. నిస్సందేహంగా ఇది ప్రపంచస్థాయి చిత్రాలు. వీటి తర్వాత వచ్చిన రెండు విజయవంత మైన విజయా వారి సినిమాలు అప్పుచేసి పప్పుకూడు, గుండమ్మ కథ. గుండమ్మ కథతో ఒక శకం ముగిసినట్లైంది.

సి.ఐ.డి, జగదేకవీరుని కథ, సత్య హరిశ్చంద్ర, ఉమా చండీ గౌరీ శంకరుల కథ, గంగ–మంగ, శ్రీ రాజేశ్వరీ విలాస్ కాఫీక్లబ్ మొదలై నవి తీశారు. ఇక సినిమాలు తీయడం మానుకున్న నాగిరెడ్డి ఆ తర్వాత చాలా కాలానికి 1990లలో విజయా బ్యానర్ మీదే "విజయ" అనే సినిమా తీశాడు. దీంట్లో రజనీకాంత్ నటించాడు.విజయాసంస్థ ఏర్పడిన నాటి నుంచి 'ఉమా చండీ గౌరీ శంకరుల కథ' వరకు వారి ప్రతి సినిమాలోనూ హీరో రామారావే. ఆస్థాన నటు లుగా ఉన్నవాళ్ళు ఎస్వీ. రంగారావు, సూర్యకాంతం, రేలంగి, రమణారెడ్డి తదితరులు. ఆ కాలంలో నటులు ఇతర సంస్థలు తీసే సినిమాల్లో హీరో వేషం వేయడం కంటే విజయావారి సినిమాల్లో ఎక్స్ట్రా వేషం వేయడమే మిన్నగా భావించేవారు. అక్కినేని నాగేశ్వరరావుకు విజయా వారి సినిమాల్లో నటించే అవకాశం మొదట మిస్సమ్మ సినిమాతో వచ్చింది. మాయాబజార్ తర్వాత ఆయనకు గుండమ్మకథలో సహనాయకుడి పాత్ర వేసే అవకాశం వచ్చింది. అది ఆయనకు నూరవ సినిమా కూడా. అది గొప్ప అదృష్టంగా భావించిన ఆయన ఆ సినిమాకు పారితోషికం తీసుకో లేదు. కానీ నాగిరెడ్డి ఆయనకు ఇవ్వవలసిన మొత్తాన్ని ఒక విద్యాసంస్థకు విరాళంగా ఇచ్చారు.ఎల్వీ ప్రసాద్ (షావుకారు, పెళ్ళిచేసి చూడు, మిస్సమ్మ) బీ కె.వి.రెడ్డి (పాతాళ భైరవి, మాయా బజార్, జగదేకవీరుని కథబీ కమలాకర కామేశ్వర రావు (చంద్రహారం), దర్శకులుగా ఉన్నారు.విజయా సంస్థ తమిళంలో పాతాళ భైరవి, కళ్యాణం పన్ని పార్ (పెళ్ళి చేసి చూడు), చంద్రహారం, మిస్సియమ్మ (మిస్సమ్మ), మాయా బజార్, గుండమ్మ కథ, ఎంగవీట్టు పిళ్ళై (సురేష్ ప్రొడక్షన్స్ వారి తొలి సినిమా, రాముడు – భీముడు) బీ హిందీలో పాతాళభైరవి, మిస్ మేరీ (మిస్సమ్మ), రాం ఔర్ శ్యాం (రాముడు – భీముడు), జూలీబీ కన్నడ, సింహాళీ భాషల్లో కూడా కొన్ని సిన్మాలు తీశారు. నాగిరెడ్డి తమిళంలో గుండమ్మ

ఆయన నేషనల్ ఫిల్మ్ డెవలప్ మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపకునిగా,

ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా రెండు సార్లు, సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షు డిగా నాలుగు సార్లు, 1980 – 83 మధ్యకాలంలో తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షుడిగా పని చేశారు.

దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు (1987లో), రఘుపతి వెంకయ్య అవార్డు,తమిళనాడు ప్రభుత్వంచే కలైమామణి అవార్డు (1972లో) అందుకున్నారు. శ్రీవేంకటేశ్వర, శ్రీ కృష్ణదేవరాయ విశ్వ విద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్లు పొందారు.

## "నా ఆరాటం " కవిత

వెన్నెలకేమి తెలుసు
నీ కన్నుల చల్లదనం !
మల్లెలకేమి తెలుసు
నీ నవ్వుల సొగసుదనం !
సరిగమలకేమీ తెలుసు
నీ మాటల మధురిమలు !

నా మనసులోని ప్రతీమాట
నీతో చెప్పాలని
నా మదిలోని ఊసులు
నీతో పంచుకోవాలని

ప్రతీ క్షణం నీ మాటలే వినాలని
నిరంతరం నీ నవ్వే చూడాలని
జీవితమంతా నువ్వే ఎదురుగా ఉండాలని
నా ఆరాటం



జనక మోహన రావు దుంగ
8247045230

# కాలుష్య కోరల్లో భూగోళం - ప్రమాదంలో ప్రజారోగ్యం

### 'జాతీయ కాలుష్య నియంత్రణ దినం" సందర్భంగా..

2 డిసెంబర్ 1984 రాత్రి భోపాల్ నగర సమీప యూనియన్ కార్బైడ్ లిమిటెడ్ పెస్టిసైడ్ పరిశ్రమలో విడుదలైన మీథైల్ ఐసోసయనేట్ (ఎంఐసి) వాయువును పీల్చిన 8,000 మంది మరణించగా, 5 లక్షల మంది ఆ విషవాయువు పీల్చి తీవ్ర అనారోగ్యాల పాలు కావడంతో పాటు నేటికి ఆ ప్రాంత ప్రజలు దీర్ఘకాలిక అనారోగ్యాలతో సతమతం అవుతున్నారు. ఇలాంటి భయంకర దుర్ఘటనను గుర్తు చేసుకుంటూ, అవగాహన పెంచుతూ, సుస్థిరాభివృద్ధికి బాటలు వేస్తూ, ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పిస్తూ, గాయపడిన ప్రజలకు చేయూత నివ్వడానికి ప్రతి ఏట 02 డిసెంబర్ రోజున "జాతీయ కాలుష్య నియంత్రణ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది.

ప్రపంచాన్ని కమ్మేసినా కాలుష్య భూతం:

ప్రపంచాన్ని కలుషిత గాలి చుట్టేసింది. విశ్వ మానవాళి ఊపిరితిత్తులు మసిబారుతున్నాయి. ప్రపంచమే ఊపిరి బిగబట్టి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతోంది. ముఖ్యంగా పట్టణాల్లో గాలి విషతుల్యం అవుతున్నది. ఏ దేశం చూసినా ఏ మున్నది గర్వ కారణం, సమస్త దేశాలు గాలి కాలుష్య నరక కూపం. నగరవాసుల జీవితం గాల్లో దీపమైంది. బయట పని చేస్తేనే రెండు పూటల ముద్ద దొరుకుతుందని, బయటకు వెళితే మరణం దరిచేరే ప్రమాదపు అంచున బతుకుతున్నామని నగరవాసులు వాపోతున్నారు. గాలి కాలుష్య కూపంలో జీవిస్తున్న నగరవాసులకు అనారోగ్యాలు, అకాల మరణాలు సర్వసాధారణం అయ్యాయి. పిఎమ్2.5 కాలుష్యానికి గురైన పట్టణవాసులకు గుండె జబ్బులు, అస్తమా, క్యాన్సర్, స్ట్రోక్, ఊపిరితిత్తుల సమస్యలతో పాటు పిల్లల్లో మానసిక అనారోగ్యాలు కలుగుతున్నాయి.

ప్రపంచ అత్యంత కాలుషిత దేశాలు:

ప్రపంచంలోనే అత్యంత కాలుష్య దేశంగా బంగ్లాదేశ్ (సగటు పిఎమ్2.5 గాఢత 79.9 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్) నిలుస్తున్నది. తరువాత స్థానాల్లో పాకిస్తాన్(సగటు పిఎం2.5 విలువ 73.7), ఇండియా(54.4), తజకిస్థాన్(49.0), బుర్కినా ఫాసో(46.6), ఇరాక్(43.8), యూఏఈ (43.0), నేపాల్(42.4) లాంటి దేశాలు కాలుషిత ప్రాంతాలుగా పేరు తెచ్చుకుంటున్నాయి. అత్యంత కలుషిత ప్రాంతాలుగా పేరొందిన దేశాలు సత్వరమే కాలుష్య కట్టడి చర్యలు తీసుకోవాలని, లేని యెడల ప్రజల జీవితకాలం తగ్గుతుందని, ప్రజారోగ్యం మంటగలుస్తుణదవి నిపుణులు సూచిస్తున్నారు.

ప్రపంచ అత్యంత కాలుషిత నగరాలు:

29 నవంబర్ 2024 వివాహ ప్రకారం అత్యంత కాలుషిత నగరాల జాబితాలో లాహెూర్(పాకిస్థాన్), ఢిల్లీ(భారత్), ఢాకా(బంగ్లాదేశ్), హనోయ్(వియత్నామ్), కోల్కతా(భారత్), కాట్మండూ(నేపాల్), దుబాయ్(యూఏఈ), జకార్తా(ఇండోనేషియా), సరజెవో(బోస్నియా), కరాచీ(పాకిస్థాన్) పట్టణాలు చోటు దక్కించుకున్నాయి.

ప్రపంచ అత్యల్ప కలుషిత పట్టణాలు:

ఏయిర్ క్వాలిటీ ఇండెక్స్ వివరాల ప్రకారం నవంబర్ 21, 2024న ప్రపంచంతో అత్యంత కాలుషిత నగరాల జాబితాలో బ్రసెల్(బ్రెజిల్), రోమ్(ఇటలీ), స్కోప్జే(నార్థ్ మెసిడోనియా), వాంకోవర్(కెనడా), లైయాన్(ఫ్రాన్స్), కీవ్(ఉక్రెయిన్), మిన్నిపోలీస్(యూఎస్ఏ), సిడ్నీ(ఆస్ట్రేలియా), చికాగో(యూఎస్ఏ), టొరొంటో(కెనడా)లు చోటు దక్కించుకున్నాయి.

అత్యంత కాలుషిత భారత నగరాలు:

సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వివరాల ప్రకారం నవంబర్ తివరి వారంలో అత్యంత కాలుష్య నగరంగా దేశ రాజధాని న్యూఢిల్లీ కీర్తి గడిస్తున్నది. దాని తర్వాత స్థానాల్లో హాజీపూర్, చర్కీ ధద్రీ, హిస్సార్, సింగ్రౌలీ, భివానీ, రోహతక్ పట్టణాలులు నిలిచాయి. ఢిల్లీలో ప్రతి ఏట దాదాపు 12 శాతం మరణాలకు కారణం గాలి కాలుష్యాన్ని తేలింది.

భారత్లో అత్యల్ప కాలుషిత నగరాలు:

సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వివరాల ప్రకారం 26 నవంబర్ 2024న అత్యంత శుద్ధ గాలిని అందించే నగరాల జాబితాలో మదికెరీ(కర్నాటక), ఐజ్వాల్(మిజోరామ్), విజయపురి (కర్నాటక), కన్నూర్(కేరళ), షిల్లాంగ్(మేఘాలయా), చమరజనగర్(కర్నాటక), బాల్కోట్(కర్నాటక), కలబురగీ(కర్నాటక), నాగావ్(అస్సాం), కోలార్(కర్నాటక) నగరాలు తొలి 10 స్థానాలు దక్కించుకున్నాయి.

అత్యంత కలుషిత తెలంగాణ/ఏపీ పట్టణాలు:

తెలంగాణలోని అత్యంత కలుషిత నగరాల జాబితాలో హైదరాబాదు, సంగారెడ్డి, గడ్డి అన్నారం, కుతుబుల్లాపూర్, ఉప్పల్ కలన్, శేర్లిణగంపల్లి చోటు దక్కించుకున్నాయి.

ఏపీలో అత్యంత కలుషిత నగరాల జాబితాలో విశాఖపట్నం, అక్కరంపల్లి,



యనమలకుదురు, తిరుపతి, విజయవాడ, చిత్తూరు చోటు దక్కించుకున్నాయి.

తెలంగాణలో అత్యల్ప కలుషిత నగరాల్లో సిద్ధిపేట, గుండ్లపోచమ్పల్లి, నిజామాబాదులు ప్రముఖంగా గుర్తించబడినవి. అత్యల్ప కలుషిత ఏపి నగరాల జాబితాలో అనంతపూర్, విజయవాడ, అమరావతి, వెములూరు, యనెలకుదురు, అక్కెనపల్లి, తిరుపతి, చిత్తూరు, చిన్నచౌక్, విశాఖపట్నం జాబితాలో ఉన్నాయి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

%Dr. B. Madhusudhan Reddy
Director (Admin)
Sree Chaitanya Educational Institutions
L.M.D. Colony, Thimmapur, Karimnagar.
Cell no.:9949700037

# పరమ పుణ్య ప్రదం... పోలి పాడ్యమి నాటి దీపారాధనం



స్త్రీలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే నోముల్లో మార్గశిర శుక్ల పాడ్యమి నాడు ఆచరించే పోలి స్వర్గం నోము ఒకటి.

ప్రాచీన కాలం నుండి ఆచర ణలో ఉన్న ఈ నోమును, నేటి తరం స్త్రీలను కూడా ఆచరింప చేస్తోంది.

కార్తీకమాసం నెలరోజుల పాటూ భక్తి ప్రపత్తులతో ఆరాధనా ఆధ్యాత్మిక కార్యక్రమాలలో నిమగ్నమైన మహిళలు, అమా వాస్య మర్నాడు, మార్గశిర మాసం తొలి దినం పాడ్యమి నాడు దీపాలు వెలిగిస్తారు..ఆ రోజుతో కార్తీకమాసం పూజలు వ్రతాలు నోములు పూర్తైనట్టు. ఆ రోజునే పోలి పాడ్యమి లేదా పోలి స్వర్గం అంటారు.

ఎన్ని ఆటంకాలు కల్పించినా నిర్మలమైన భక్తితో శ్రీమహా విష్ణువును ప్రార్థించి "పోలి" వైకుంఠానికి చేరుకున్న రోజును పోలి స్వర్గంగా పండగ నిర్వహి స్తున్నారు.

కార్తీక మాసంలోని దీపం ప్రాధాన్యతనే కాదు, ఆ ఆచారాన్ని నిష్కల్మషంగా పాటించాల్సిన అవసరాన్నీ సూచించే గాథ. ఒకానొకప్పుడు ఒక ఊరిలో ఒక ఉమ్మడి కుటుంబంలో ఐదుగురు కోడళ్లు ఉండేవారట. వారందరిలోకి చిన్నకోడలైన "పోలి"కి చిన్నప్పటి నుంచే పూజలన్నా, వ్రతాలన్నా అమిత ఆసక్తి. అదే ఆమె అత్తగారికి కంటగింపుగా ఉండేది. తనంతటి భక్తురాలు వేరొకరు లేరని, ఆచారాలని పాటించే హక్కు ఆమెకే ఉందన్నది అత్త అహంభావం. అందుకే కార్తీకమాసం రాగానే చిన్నకోడలిని కాదని మిగతా కోడళ్లను తీసుకుని నదికి బయల్దేరేది.



కోడళ్లతో కలిసి నదీస్నానం చేసి దీపాలను వెలిగించుకుని వచ్చేది. ఈలోగా కోడలు ఎక్కడ దీపం పెడుతుందోనని దీపం పెట్టేందుకు కావల్సిన సామాగ్రి ఏదీ అందుబాటులో ఇంట్లో లేకుండా జాగ్రత్తపడేది అత్త.

అయితే పెరట్లో ఉన్న పత్తి చెట్టు నుంచి పత్తిని తీసుకుని దానితో వత్తిని చేసి, కవ్వానికి ఉన్న వెన్నని రాసి పోలి దీపాన్ని వెలిగించేంది. ఇలా కార్తీకమాస మంతా నిర్విఘ్నంగా దీపాలను వెలిగించింది పోలి. చివరికి అమావాస్య రోజు నదీస్నానం చేసి, కార్తీక దీపాలను వదిలేందుకు అత్త వెళుతూ వెళుతూ పోలి ఆ రోజు కూడా దీపాలను పెట్టే తీరిక లేకుండా ఇంటిపనులన్నీ అప్పగించి మరీ వెళ్లింది. కానీ పోలి రోజు లాగే కార్తీక దీపాన్ని వెలిగించుకుంది. ఎన్ని అవాంతరాలు వచ్చినా, ఎంత కష్ట సాధ్యమయినా కూడా ధర్మాచరణ చేసిన పోలిని చూసి దేవతలు దీవించగా, ఆమెను ప్రాణంతో స్వర్గానికి తీసుకెళ్లేందుకు పుష్పకవిమానంతో వచ్చారు దేవదూతలు.

అప్పుడే ఇంటికి చేరుకుం టున్న అత్త, కోడళ్లూ... ఆ విమానాన్ని చూసి, అది తమ కోసమే వచ్చిందని మురిసి పోయారు. కానీ అందులో పోలి ఉండేసరికి నిర్ఘాంత పోవడం వారి వంతయింది. పోలి తో పాటూ తాము కూడా స్వర్గానికి వెళ్లాలనే ఆత్రంతో పోలి కాళ్లు పట్టుకుని వేలాడే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది.

అందుకే అమావాస్య మర్నాడు పాడ్యమి రోజు పోలిని తల్చుకుంటూ ఆమెలా స్వర్గ ద్వార ప్రవేశం కలగాలని కోరుకుంటూ...తెల్లవారు ఝామునే నదిలో స్నానమా చరించి దొప్పలలో దీపములు వెలిగించి వదిలి పెట్టిన ఎడల కార్తీక మాసం అంతా నదీ స్నానమా చరించిన, దీపములు వెలిగించినంత ఫలితం వస్తుందని భక్తుల నమ్మకం. కార్తికమాసంలో ఏ రోజు దీపాన్ని వెలిగించలేక పోయినా, ఈ రోజున 30 వత్తులను వెలిగించి నీటిలో వదిలితే%ా%. మాసమంతా దీపారాధన చేసిన పుణ్యం వస్తుందని కూడా విశ్వాసం.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## డిజిటల్ యుగంలోనూ బానిసత్వ దురాచారాలు !



బానిసత్వం రూపు మారేచుకుంటున్నది. నాటి వెట్టిచాకిరి లాంటి బానిసత్వ రూపాలు నేడు మారి పోయి నూతన రూపును సంతరించుకుంటున్నాయి. బలవంతపు వివాహాలు, మానవ అక్రమ రవాణా, బలవంతపు శ్రమ దోపిడి, బాల కార్మిక దురాచారం, లైంగిక వేధింపులు లేదా దోపిడి, యుద్ధ సమయాల్లో బాలల్ని వాడుకోవడం లాంటి సమకాలీన బానిసత్వ రూపాలు నేడు ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతుండడం విచారకరం, ఆక్షేపణీయం. ఇలాంటి ఆధునిక బానిసత్వ సంకెళ్లలో 50 మిలియన్ల ప్రపంచ అభాగ్యులు మగ్గడం సోచనీయం. వీరిలో 28 మిలియన్ల ప్రజల బలవంతపు శ్రమ దోపిడి, 22 మిలియన్ల బలవంతపు వివాహాలు ఉన్నాయి. ప్రతి 8 మందిలో ఒక్కరు బలవంతపు శ్రమ దోపిడీకి, సగం మంది పిల్లలు బలవంతపు లైంగిక సంబంధాలను కలిగి ఉంటున్నారు. బలవంతపు శ్రమ దోపిడీ 86 శాతం ప్రైవేట్ రంగాల్లోనే జరుగుతున్నది. బలవంతపు శ్రమ దోపిడీకి గురి అవుతున్న ప్రతి ఐదుగురు మహిళలు/బాలికల్లో నలుగురు బలవంతపు లైంగిక దోపిడీకి లోనవుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 150 మిలియన్ల బాల కార్మికులు ఉన్నారంటే నమ్మశక్యంగా లేదు. పేదరికం, వివక్ష, సంక్షోభాలు లేదా యుద్ధాల వంటి కారణాలతో అభాగ్యుల నిస్సహాయ స్థితులను ఆసరాగా చేసుకోని చెప్పు కింద పురుగు వలె బానిసత్వ కోరల్లో బంధించి వారి బతుకులను నలిపి వేయడం నేడు సాధారణ కావడం సిగ్గు చేటు. ఈ విష వలయంలో మహిళలు, పిల్లలు కూడా చిక్కి శల్యం కావడం కడు విచారకరం.

సమకాలీన బానిసత్వ రూపాల నిర్మూలన:

అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్, ఐఎల్ఓ) వివరాల ప్రకారం ఆధునిక బానిసత్వ దురాచారాలు ప్రపంచ దేశాలన్నింటిలో కనిపిస్తున్నాయి. ముఖ్యంగా మధ్య ఆదాయ, అధిక ఆదాయ దేశాల్లో ఇవి ఎక్కువగా కనిపించడం బాధాకరం. ఆధునిక బానిసత్వ రూపాలను రూపుమాపడానికి, అవగాహన పెంచడానికి, బానిసత్వ సంకెళ్లను తొలగించడానికి ప్రతి ఏట 02 డిసెంబర్ రోజున ఐరాస–ఐఎల్ఓ నేతృత్వంలో "అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. 02 డిసెంబర్ 1949న ఐరాసలో నిర్వహించిన వేశ్య వృత్తితో పాటు ఇతర అక్రమాల నిర్మూలన సమావేశానికి గుర్తుగా ప్రతి ఏట 02 డిసెంబర్ రోజున 'అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినం'గా పాటిస్తున్నారు. అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినం–2024 థీమ్గా "సమకాలీన బానిసత్వ రూపాల నిర్మూలన" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది.

పరిశ్రమలు, గృహ సేవలు, వ్యవసాయ, సేవారంగాల్లో ఆధునిక బానిసత్వమైన బలవంతపు శ్రమ దోపిడ పెచ్చరిల్లిపోతున్నట్లు తెలుస్తున్నది. కొంత వరకు బలవంతంగా బిక్షాటన, అక్రమాలు చేయించడం కూడా జరుగుతున్న విషయం మరిచి పోరాదు. పిల్లలను, మహిళలను సహితం బానిసత్వ మురికి కూపాల్లోకి నెట్టడం అమానవీయం, ఆక్షేపణీయం. డిజిటల్ యుగంలో కూడా ఇలాంటి బానిసత్వ రూపాలు కనిపించడం నేటి మానవ సమాజానికి సిగ్గు చేటు. ఇప్పటికైనా బానిసత్వ దురాచారాలకు దూరంగా సుస్థిరాభివృదికి దగ్గరగా జరుగుతూ, 2030 నాటికి బానిసత్వమే కనిపించని ప్రపంచాన్ని చూద్దాం, ఆ దిశగా ప్రతి ఒక్కరం కృషి చేద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

%Dr. B. Madhusudhan Reddy
Director (Admin)
Sree Chaitanya Educational Institutions
L.M.D. Colony, Thimmapur, Karimnagar.
Cell no.:9949700037

# బిఆర్ఎస్‌వి నీచ రాజకీయాలు

- గురుకులాల్లో ఫుడ్ పాయిజన్‌లో కుట్ర
- పినపాక ఎమ్మెల్యే పాయం ఆరోపణ



**మణుగూరు డిసెంబర్1(నినాదం న్యూస్) :**
ఓటమిని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ పార్టీ ఏడాది కాలంగా తెలంగాణ రాష్ట్రంలో నీచ రాజకీయాలకు తెర లేపిందని పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో ఏడాది కాలం ముగియడంతో తన అనుభవాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పేరుతో బిఆర్ఎస్ భారీ కుట్రకు తెరలేపిందని ఆయన ఆరోపించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ని పావుగా వాడుకుంటూ నీచరాజకీయాలకు పాల్పడుతున్నట్లు ఆయన ఆరోపించారు. గురుకులాల్లో విద్యను అభ్యసించే విద్యార్థుల ఫుడ్ పాయిజన్ అంటూ లేని ఆరోపణ సృష్టించిన ఆర్ఎస్ కుమార్ భారీ కుట్రకు శ్రీకారం చుట్టినట్టు ఆరోపించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గురుకులాల పాఠశాలలకు బాధ్యతలను స్వీకరించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆయన హయాంలోనే సిబ్బందిని నియమించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారిన అందులో పని చేసే సిబ్బంది ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలోనే పనిచేస్తున్నారని దీంతోనే భారీ కుట్రకు ప్లాన్ చేసినట్లు ఆయన ఆరోపించారు. ఇదే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దర్యాప్తు బృందంలో భాగంగా విచారణ చేపట్టగా అసలు విషయం బయటకు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఫుడ్ పాయిజన్ పేరుతో నీచ రాజకీయాలు చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని సీఎం రేవంత్ రెడ్డి నియమించినట్లు అని పేర్కొన్నారు. త్వరలో అన్ని విషయాలు బయటకు వస్తాయని ఈ కుట్రని ప్రజలు ముందు ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. గురుకుల పాఠశాలలో పనిచేసే సిబ్బంది ఇప్పటికీ బిఆర్ఎస్ పార్టీ ఆదేశాలను పాటిస్తూ సిబ్బంది సైతం కుట్రలో పాలుపంచుకున్నారని ఆయన ఆరోపించారు. చిన్నపిల్లలు చదువుకునే గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పేరుతో నీచ రాజకీయాలు చేసే ప్రతిపక్ష పార్టీకి త్వరలో ప్రజలు బుద్ధి చెప్పనున్నారని అని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఏడాది కాలం ముగుస్తుందని, కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రజలకు అద్భుత అవకాశాలను కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఏడాది కాలంలో రాష్ట్రంలో విద్యా రంగానికి పెద్దపీట వేయడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో అన్ని పాఠశాలలో బడిబాట కార్యక్రమము విద్యార్థుల సంక్షేమము విద్య అభివృద్ధి తదితర కార్యక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ స్థాపించేందుకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. దీనిలో భాగంగానే పినపాక నియోజకవర్గం లో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ స్థాపించేందుకు భూసేకరణ కూడా పూర్తయిందని త్వరలో భూమి పూజ కూడా జరిపిస్తామని అని పేర్కొన్నారు. అన్ని నియోజకవర్గాలలో ఏటిసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను స్థాపించేందుకు ప్రభుత్వం జీవో కూడా జారీ చేసిందని ఆయన తెలిపారు. అలాగే ఐటిఐ సెంట్రల్‌ను కొత్త టెక్నాలజీతో యంగ్ ఇండియా స్కిల్ ప్రవేశపెట్టనుందని ఆయన పేర్కొన్నారు. ఏడాది కాలంలో విద్య అభివృద్ధి టెక్నాలజీ స్కూల్స్ రాష్ట్రంలో 119 నియోజకవర్గాల్లో స్థాపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్టు అని పేర్కొన్నారు. ప్రతి నియోజక వర్గంలో విద్యాసంస్థలను అనుసంధానం చేస్తూ నాలెడ్జి సెంటర్స్ అయినా బిఎస్ఎఫ్ఐ ట్రైనింగ్ సెంటర్‌ను కూడా స్థాపిస్తుందని ఆయన పేర్కొన్నారు. తద్వారా విద్యార్థులకు స్కిల్స్ డెవలప్మెంట్ అథారిటీ ఉన్నత విద్యను అభ్యసించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఏడాది పాలనలో రాష్ట్ర ప్రభుత్వము డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రంలో 59 వేల మందికి కొత్త ఉద్యోగాలు కల్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. విద్య అభివృద్ధితో పాటు యువకులకు క్రీడా మైదానాలను నిర్మించి క్రీడలను కూడా ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ నిర్వాకం వల్ల నిలిచిపోయిన యూనివర్సిటీల వీసీల నియామకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి యూనివర్సిటీలో అభివృద్ధి కూడా తోడ్పాటును అందించిందని అని పేర్కొన్నారు. రాష్ట్రంలో 10 ఏండ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ 7 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని, దీని పర్యవసానంగా నెలకు రూ.8300 కోట్లు అప్పు చెల్లిస్తుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ అవతరించిన తర్వాత ధనిక రాష్ట్రం పేరుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పులు రాష్ట్రంగా తీర్చిదిద్దడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాప భారం కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీపై భారాన్ని మోస్తూ, ప్రజా సంక్షేమాన్ని ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా రాష్ట్రంలో త్వరలో ఇందిరమ్మ ఇల్లులను నిరుపేదలకు కేటాయిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఏడాది పాలనలో మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలందరికీ ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందని, అలాగే 200 యూనిట్లు విద్యుత్తి రైతులకు రుణమాఫీ, రైతులకు ఇన్పుట్ సబ్సిడీ రూ.500 చెల్లించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై జీర్ణించుకోలేని బిఆర్ఎస్ కుట్రపూరితమైన ఆరోపణలు చేస్తూ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తుందని ఆయన విమర్శించారు. త్వరలో మిగిలి ఉన్న సంక్షేమ పథకాలను తూచా తప్పకుండా అమలు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 10 ఏళ్ల పాలనలో గత ప్రభుత్వము రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసి ప్రజలు జీవితాలను అధోగత పాలు చేసిందని ఆయన విమర్శించారు. అందుకే బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలో ఉండి పాలకపక్షంపై లేనిపోయిన ఆరోపణలు మానుకోవాలని లేదంటే మళ్లీ ప్రజా ఆగ్రానికి గురి కావాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పీర్నాక్ నవీన్, సురేష్ కుమార్, మిగతా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం ఆత్మీయ సమ్మేళనం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎల్‌సి తాతా మధుసూదన్



**ఖమ్మం, డిసెంబర్01(నినాదం న్యూస్):**
ఖమ్మం చెరుకూరి మామిడి తోటలో ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం ఆత్మీయ సమ్మేళనం, వన సమారాధన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యవర్గ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. సామాజిక సేవలో ఎన్.ఆర్.ఐ పేరెంట్స్ తమ వంతు కృషి చేయడం హర్షనీయమని వారు అభినందించారు. ఎన్ఆర్ఐ పేరెంట్స్‌లను ఆనందంగా ఉందని తెలిపారు. ఇటీవలే కాలంలో అమెరికాలో మృతి చెందిన తెలుగువారికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు హిమబిందు, కార్యదర్శి హనుమంతు రావు , ఇతర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రామావత్ పంతు నాయక్ పాత్ర చిరస్మరణీయం



**మహేశ్వరం, డిసెంబర్ 1 (నినాదం న్యూస్)**
మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన నాయకుడు రామావత్ పంతు నాయక్‌పాత్ర చిరస్మరణీయమని టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల మైసిగండి ఆవరణలో రామావత్ పంతు నాయక్ 16వ వర్ధంతివేడుకలను పురస్కరించుకుని మైసిగండి మైసమ్మ ఆలయం ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ రామావత్ శిరోళి, ఆర్. పి భాస్కర్ నాయక్, ఆర్. పి .జ్యోతి ఆధ్వర్యంలో నాయకుల, బంధువు, మిత్రుల, కుటుంబ సభ్యుల సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ... రామావత్ పంతు నాయక్ పరిపూర్ణ నాయకుడని ఏ పరిస్థితుల్లోనైనా తన ధైర్య సాహసాన్ని కోలుకోలేదని ఆయన ఏదైనా నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయానికి దృఢంగా నిలబడ్డారన్నారు. నాయక్ పాలనలో సురక్షితం కోసం ప్రజలు భావించారన్నారు. ఆయన ఆశయాల సేవలను గిరిజన సోదరులు రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ కార్యకర్త రామారావు మృతి

- పలువురి నివాళి

**ఖమ్మం, డిసెంబర్01 (నినాదం న్యూస్):**



సిపిఐ సీనియర్ కార్యకర్త తాళ్లూరి రామారావు (65) ఆదివారం మృతి చెందారు. -ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. తల్లాడ మండలం పినపాక గ్రామానికి చెందిన తాళ్లూరి రామారావు బతుకు దెరువు కోసం ఖమ్మం వచ్చి టేకులపల్లిలోని లక్ష్మి నగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. సిపిఐ నాయకులు నల్లమోతు పిచ్చయ్య అనుచరుడిగా రామారావు పార్టీ -నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తుదిశ్వాస వరకు ఎర్ర జెండా నీడన జీవించారు. ఈ ఏడాది కూడా సిపిఐ శత వసంతాల సందర్భంగా పార్టీ సభ్యునిగా చేరారు. రామారావుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతి వార్త తెలిసిన వెంటనే సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు రామారావు ఇంటికి వెళ్లి మృతదేహంపై అరుణపతాకాన్ని ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రామారావు మృతితో కమ్యూనిస్టు పార్టీ ఒక -నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోయిందన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రావణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శివనాయక్, ప్రజా సంఘాల నాయకులు స్వర్ణ రాయప్ప, నర్సింహారావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా అయ్యపస్వామి పడిపూజ

**కారేపల్లి,డిసెంబర్01 (నినాదం న్యూస్):**



కారేపల్లి మండలంలోని అయ్యప్ప మాలధారులకు బెల్ కంపెనీ మేనేజర్ జీ.రవి ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కారేపల్లిలోని శ్రీరామ డెయిరీ పార్క్ లో అయ్యప్పలు భజన కార్యక్రమాలను నిర్వహించారు. అయ్యప్ప భజన, పూజా కార్యక్రమంలో బెల్ కంపెనీ మేనేజర్ జీ.రవి దంపతులు పాల్గని పూజలు చేశారు.

**గిద్దవారిగూడెంలో పడిపూజ**

గిద్దవారిగూడెంలో శనివారం రాత్రి అయ్యప్పస్వామి మహాపడి పూజ వేడకను నిర్వహించారు. కేలోత్ రవి మేస్త్రీ స్వామి 18వ పడి పూజలోకి అడుగుపెతున్న సందర్బంగా మహాపడి పూజను జరిపారు. స్వాములు పేటతూల్లి ఆడారు. ఈసందర్బంగా గురుస్వాములను సన్మానించారు. మాలధారులకు అల్పహార న్వైవేధ్యాన్ని అందజేసారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు కేసగాని బాలకృష్ణ, గొడుగు శ్రీను, బానోత్ బాలు, బోళ్ల కొమరయ్య, జంగ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాముల యాత్ర ప్రశాంతంగా జరగాలి

- ఇరుముడి కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు



**ఖమ్మం,డిసెంబర్01(నినాదం న్యూస్):**
అయ్యప్ప స్వామి మాల వేసి 41 రోజులు పవిత్రంగా ఉండి దైవ దర్శనం కోసం ఇరుముడి కట్టుకొని శబరిమల వెళ్తున్న అయ్యప్పల యాత్ర ప్రశాంతంగా జరగాలని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు అన్నారు. ఆదివారం పండితాపురం గ్రామంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం స్థానిక రామాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఇరుముడి కార్యక్రమం సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత 40 రోజుల నుండి ఎంతో నిష్ఠతో, కఠినమైన నియమాలతో దీక్ష చేపట్టి ఇరుముడి కట్టుకున్న బానోత్ వీరన్న గురుస్వామి, జక్కంపూడి ఉపేందర్ గురు స్వామి బాదావత్ నాగరాజ్ స్వామి, భూక్య రవి స్వామి మరియు దాదాపు 40 మంది అయ్యప్ప స్వాముల శబరి యాత్ర ప్రశాంతంగా జరగాలని కోరుకుంటున్నట్లుగా తెలిపారు. తమిళనాడులో కురుస్తున్న భారీ వర్షాలను జాగ్రత్తగా గమనించి, అందరూ ఎట్టి పరిస్థితులలో కూడా అందరూఒకే చోట ఉండేటట్లుగా కలిసికట్టుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భానోత్ నరసింహ నాయక్, మేకల మల్లికార్జున రావు, గుంటుపల్లి వెంకట్రావు, శీలం పుల్లయ్య భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు, దిండిగల శబరి నాథ్, అల్లిక బక్కయ్య గుగులోత్ కిషన్, మొగిలి ముత్తిలింగం, తదితరులు పాల్గొన్నారు.

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విస్తృత సేవలు





**వైరా డిసెంబర్ 01 (నినాదం న్యూస్)**
ఒక వ్యక్తిగా చేసే సేవలకన్నా సంఘటితంగా, సముదాయంగా క్లబ్ ఆధ్వర్యంలో చేసే సేవలు ఎక్కువ మందికి చేయవచ్చని లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ అన్నారు . అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన స్థానిక సాయిబాబా మందిరం నందు జరిగిన జనరల్ బాడీ సమావేశము నందు ఆయన పాల్గొని మాట్లాడుతూ క్లబ్బు సేవా కార్యక్రమాలు ఇంకా విస్తరించాలని క్లబ్ సభ్యులందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి కి చెందిన బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థినికి లాప్టాప్‌ను అందజేసిన అనంతరం మరో పేషెంట్‌కు రెండు కిడ్నీలు దెబ్బతిని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ ట్రీట్మెంట్ తీసుకుంటున్న పెదరాంపురంకు చెందిన ఆటో కార్మికుడు నాగుల్ మీరాకు 12500/- రూపాయల మందులు నిమిత్తం క్లబ్ సభ్యుల సహకారంతో అందజేయగా, నూతనంగా క్లబ్లో చేరిన సభ్యులకు అందజేసిన కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ యు శ్యాంబాబు, రీజన్ చైర్మన్ డి పూర్ణచంద్రరావు, జోన్ చైర్మన్ పెను గొండ ఉపేంద్ర రావు, డిస్టిక్ క్యాబినెట్ జాయింట్స్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్, క్లబ్ కార్యదర్శి అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## హెచ్‌ఐవి నిర్మూణలలో యువత పాత్ర కీలకం

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి




**ఖమ్మం, డిసెంబర్ 01(నినాదం న్యూస్):**
ఖమ్మం జిల్లాను హెచ్.ఐ.వి. రహిత జిల్లాగా నిర్మించడంలో యువత పాత్ర కీలకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి అన్నారు. ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నుండి ఎస్.ఆర్. అండ్ బి.జి.ఎన్.ఆర్ కళాశాల వరకు నిర్వహించిన ర్యాలీలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి మాట్లాడుతూ హెచ్.ఐ.వి. వ్యాధిగ్రస్తులు అందరూ మందులు క్రమం తప్పకుండా వాడుతూ, పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, ఆత్మస్థైర్యంతో అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అదనపు వైద్య, ఆరోగ్య శాఖాధికారి (ఎయిడ్స్, లెప్రసీ) డా. డి. రామరావు మాట్లాడుతూ ముఖ్యంగా యువత హెచ్ఐవి గురించి తెలుసుకొని హెచ్ఐవి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవి టెస్ట్ చేయించుకొని తమ హెచ్ఐవి స్థితిని తెలుసుకోవాలని, ఈ సమస్య ఏ ఒక్కరిదో కాదని, ఇది సామాజిక అంశం అని, ప్రజలందరూ భాగస్వాములై గుర్తెరిగి అవగాహన కల్పించాలని కోరారు. ఒక్క వైద్య విభాగం ద్వారానే హెచ్.ఐ.వి. నిర్మూలన సాధ్యం కాదని, జిల్లాలో అన్ని శాఖలు కూడా తమ వంతు బాధ్యతగా హెచ్.ఐ.వి. పై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యంగా యువత హెచ్.ఐ.వి. పై పూర్తి అవగాహన కలిగి ఉంటేనే నిర్మూలన సాధ్యమని తెలిపారు.

జిల్లా ప్రధాన ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మందులు క్రమం తప్పకుండా తీసుకొని ఏ.ఆర్.టి. సిబ్బందిచే సలహాలను తీసుకొని జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని తెలియజేశారు. ఏ.ఆర్.టి. మెడికల్ ఆఫీసర్ డా. జయ కుమార్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా మందులు వాడాలని, ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే సరైన సమయంలో సిబ్బందితో కలిసి వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని తెలియజేశారు. అనంతరం డి.ఏ.పి.సి.యు. ఆధ్వర్యంలో జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఏ.ఆర్.టి. ఖమ్మం, జనవాణి, జాగృతి, అప్పా ప్లస్, వై.ఆర్.జి. కేర్ లింకు వర్కర్స్, క్రిస్టియన్ సర్వీసెస్ యూనిట్, సత్య సాయి సేవా సమితి స్వచ్ఛంద సంస్థలకు అవార్డులు ప్రధానం చేశారు. ర్యాలీ దారి పొడవునా పోలూరి రాము కళజాత బృందం ద్వారా హెచ్ఐవిపై అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో మమతా నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, సిబ్బంది, శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు, జాగృతి, జనవాణి, అప్పా ప్లస్, వై ఆర్.జి. కేర్ లింకు వర్కర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ, ఆశ పాజిటివ్ పీపుల్ అసోసియేషన్ సిబ్బంది, డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యార్థి మృతదేహాన్ని తెప్పించేందుకు ఎంపీ విశేష కృషి

**ఖమ్మం, డిసెంబర్ 1 (నినాదం న్యూస్) :**



విద్యార్థి మృతదేహాన్ని తెప్పించేందుకు ఎంపీ విశేష కృషి చేస్తున్నారు. అమెరికాలో తుపాకీ తూటాలకు ఖమ్మం అర్బన్ మండలం రామన్నపేటకు చెందిన నూకారపు కోటేశ్వరరావు కుమారుడైన నూకారపు సాయి తేజ అనే ఎంఎస్ విద్యార్థి దుర్మరణం చెందగా.. అతడి మృతదేహాన్ని మన దేశానికి త్వరగా రప్పించేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి విశేష కృషి చేస్తున్నారు. భారత కాలమానం ప్రకారం శనివారం తెల్లవారుజామున దుండగుల కాల్పుల్లో మృతి చెందిన దుర్ఘటన తెలుసుకొని.. ఎంపీ సత్వరమే స్పందించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ సూచనతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.. అమెరికాలోని భారత రాయబార కార్యాలయ (ఇండియన్ హైకమిషన్) అధికారులతో సంప్రదించారు. వీలైనంత త్వరగా.. సాయి తేజ మృతదేహాన్ని భారత్‌కు పంపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే.. ఎన్ఆర్ఐ విభాగం ద్వారా, ఉత్తర అమెరికా తెలుగు సంఘం( తానా) ద్వారా కూడా.. ఎంపీ రఘురాం రెడ్డి అమెరికాలో వేగంగా చర్యలు తీసుకునేలా చూస్తున్నారు. శనివారం, ఆదివారం అమెరికాలో వారాంతపు సెలవులు ఉన్నప్పటికీ.. మానవీయ కోణంలో.. జాప్యం లేకుండా వీలైనంత త్వరగా సాయి తేజ మృతదేహాన్ని ఇక్కడికి రప్పించేలా.. రెండు రోజులుగా కృషి చేస్తున్నారు. మృతుడి తండ్రి.. నూకారపు కోటేశ్వరరావుతో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ద్వారా ఇప్పటికే ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అన్ని రకాలుగా అండగా ఉంటామని ఎంపీ రఘురాం రెడ్డి అభయమిచ్చారు.

## రాజకీయంగా కాపులు అభివృద్ధి సాధించాలి

- ఘనంగా మున్నూరుకాపు వనసమారాధన



**కారేపల్లి డిసెంబర్ 1 నినాదం న్యూస్**
రాజకీయం, ఆర్థికంగా మున్నూరుకాపులు అభివృద్ధి సాధించాలని మున్నూరు కాపు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం కారేపల్లి మండలం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఊట్కూర్ స్టేజీ సమీపంలో మామిడితోటలో వన సమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పారా నాగేశ్వరరావు మాట్లాడుతూ సంఘటితంతోనే కాపులు నిర్ణయాత్మక శక్తిగా ఎదగగల్గుతారన్నారు. రాజకీయాలు ఏద్కెనా కాపుల అభివృద్ధికి కృషిచేద్దామన్నారు. వనసమారాధనలో మహిళలు, పిల్లలు ఆటలు, పాటలతో అలరించారు. నాయకులు సైతం నృత్యాలు చేసి సందడి చేశారు. ఈకార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు ఆకుల గాంధీ, కనిశెట్టి నరసయ్య, పగడాల మంజుల, నర్సింగ్ శ్రీనివాసరావు, అడప పుల్లారావు, హన్మకొండ రమేష్, వై ప్రకాష్, తేళ్ల శ్రీనివాసరావు, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు గమిడి నరసింహారావు, ముత్యాల సురేష్, కోశాధికారి నూకల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జన సభకు తరలిన మాలలు

**ఆళ్లపల్లి డిసెంబర్ 1 నినాదం న్యూస్ :**
మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్లోని మాల జాతి ప్రజలందరూ ఆదివారం సికింద్రాబాద్ పేరెంట్ గ్రౌండ్లో జరిగే మాలల సింహ గర్జన సభకు తరలి వెళ్లడం జరిగిందని మాల మహానాడు మండల అధ్యక్షులు కరకపల్లి సుధాకర్, ప్రధాన కార్యదర్శి వేమూరి సత్యం తెలిపారు. మాలల సింహ గర్జన భారీ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాలలోని మాల జాతి ప్రజలు వారి హక్కుల కోసం పోరాటాల కోసం నడుం బిగించి ఆదివారం మధ్యాహ్నం సికింద్రాబాద్ గ్రౌండ్లో జరగబోయే మహాసంగ్రామ సింహ గర్జన మహాసభకు మాల కమ్యూనిటీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నులకతాటి శ్రీనివాస్ రావు, గాడుదుల ప్రసాద్, బాబు, దాసు, పరమ స్వామిదాస్, చంద్రబాబు, యాకయ్య, దారం శ్రీను, మద్దెల రాములు, మలిపేద్ది కనకరత్నం, రాము, నిట్ట చిరంజీవి, సంజీవరావు, కమలాకర్, స్టాలిన్, తదితరులు వెళ్లారు.



## తుడుం దెబ్బ మహాసభలు
# విజయవంతం చేయండి



**మంగపేట, డిసెంబర్ 01 ( నినాదం న్యూస్ ) :** డిసెంబర్ 22, 23 తేదిలలో ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించే ఆదివాసీ హక్కుల పోరాట సమితి ( తుడుం దెబ్బ ) రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని తుడుం దెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు వట్టం జనార్దన్ పిలుపునిచ్చారు. ఆదివారం మంగపేట తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఆదివాసి హక్కుల పోరాట సమితి ( తుడుం దెబ్బ) మండల ప్రధాన కార్యదర్శి ఆగబోయిన చంద్రకాంత్ అధ్యక్షతన మహా సభలకు సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తుడుం దెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు వట్టం జనార్దన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్టీలలో వర్గీకరణే లక్ష్యంగా ఆదివాసీలు పోరాటం చేయాలని , అందుకు ఆదివాసీలు సంఘటితం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జాతీయ కో కన్వీనర్ పొడెం రత్నం, రాష్ట్ర ఉపాధ్యక్షులు కబ్బాక శ్రావణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేష్, మండల ఉపాధ్యక్షులు ఆగబోయిన సాయి కుమార్, జబ్బ వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట పట్టణంలో ఐఎంఏ
# ఆధ్వర్యంలో ఏయిడ్స్ ర్యాలీ




**నర్సంపేట, డిసెంబర్ 1(నినాదం న్యూస్ ):** నర్సంపేట పట్టణం లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం -2024 సందర్భంగా ఐఎంఏ ఆధ్వ ర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వ హించడం జరిగింది. ఈ ర్యాలీ అమరవీరుల స్తూపం నుండి ప్రారంభమై అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. అనంతరం అంబేద్కర్ సెంటర్ లో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ర్యాలీని ఉద్దేశించి ఐఎంఏ అధ్యక్షులు డా. వి. ఎం. జయుడు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటు వ్యాధి కాదని, అంటిం చుకునే వ్యాధన్నారు.సరైన అవగాహన లేకపోవడం వల్ల ఎయిడ్స్ వ్యాధి నయం కాదనే భయం ప్రజల్లో ఉందన్నారు.వ్యాధి వచ్చినప్పుడు రోగుల్లో బరువు తగ్గడం, శ్వాస కోశ సంబంధ లక్షణాలు కనపడుతాయన్నారుఈ లక్షణాలు ఉన్న రోగులు దగ్గరలో ఉన్న సంప్రదించినట్ల యితే నయమౌతుందని తెలిపారు, ఈ కార్యక్రమం లో డాక్టర్లు ఏ. మోహన్ రావు, మనోజ్ లాల్, భారతి గోపాల్, సత్యనారాయణ, అంగన్వాడీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు భారీగా తరలిన మాలలు

**నర్సంపేట,. డిసెంబర్ 1(నినాదం న్యూస్):** నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి భారీ ఎత్తున మాలలు వివిధ వాహనాలలో ఆదివారం తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా నర్సంపేట మునిసిపల్ 24 వ వార్డు కౌన్సిలర్ దార్ల రమాదేవి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అందుకనే హలో మాల, చలో హైదరాబాద్ కు పిలుపు నందుకొని మాల సింహ గర్జనకు వెళుతున్నట్లు రమాదేవి తెలిపారు. హైదరాబాద్ కు తరలి వెళ్లిన వారిలో మాల సంఘం నాయకులు గద్ద వెంకటేశ్వర్లు, గుంటి ప్రకాష్, పొనగంటి స్వామి. తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు.



## తాలు పేరుతో
# తరుగు తీయడం అన్యాయం

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో ఐదు నుంచి పది కిలోలు తరుగు తీయడం అన్యాయమని తెలంగాణ రైతు సంఘం నాయకులు అన్నారు. ఈనెల 13న ములుగు జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా మహసభలను జయప్రదం చేయడంలో భాగంగా ఆదివారం రైతు కల్లాల వద్ద రైతులను కలిసి ఆరపోసిన ధాన్యాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు వారం రోజులుగా ధాన్యం ఆరపోసినా కొనుగోలు చేయడంలో అశ్రద్ధ జరుగుతుందన్నారు, తాలు లేకుండా చేసిన ధాన్యాన్ని తరుగు పేరుతో కట్ చేయడం అన్యాయమన్నారు ఆరు కాలం కష్టపడ్డా గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో దొరుకడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి న్యాయం జరుగాలంటే వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వామినాథన్ కమీషన్ సిఫారసులు అమలు చేయడం ఒక్కటే మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కన్వీనర్ యండి అంజధ్ పాషా, నాయకులు బోడ రఘు, శ్రీనివాస్, గొర్రె అంకూస్,,సధర్లాల్,దాసు, సమ్మయ్య, చంద్రమౌళి, సాంబయ్య, లక్ష్మి,కొమురక్క,స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## దుబాయ్‌లో ఉపాధ్యాయులకు అవార్డులు

**మహాముత్తారం డిసెంబర్ 1 (నినాదం న్యూస్):** విద్యా రంగం, సామాజిక సేవా రంగాల్లో చేస్తున్న ఎనలేని సేవలకు గుర్తింపుగా దుబాయ్‌లో జయశంకర్ భూపాల పల్లికి చెందిన ఉపాధ్యాయులు అవార్డుల అందుకున్నారు. శని వారం స్పందన ఇదా అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశంలోని దుబాయ్ లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా భూపాల్ పల్లి జిల్లా ములుగుపల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి పాశం సంజీవరెడ్డి, రక్తదాత సామాజిక కార్యకర్త, బయాలజీ ఉపాధ్యాయులు కామిడి సతీష్ రెడ్డి లకు అంతర్జాతీయ స్థాయి టీచింగ్ ఎక్సెన్స్ అవార్డులను ప్రధానం చేసి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా హజరైన డా .దీప, డాక్టర్ మయాంక్ ,కిరణ్ కుమార్, ఇదా ఫౌండేషన్ చైర్మన్ శామ్యూల్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో చేస్తున్న సేవలకు గుర్తింపుగా స్పందన ఈదా అంతర్జాతీయ సంస్థ ద్వారా అవార్డు ఇవ్వడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో సామాజిక కార్యక్రమాలు చేపట్టి పాఠశాలను ముందంజలో ఉంచాలని అన్నారు. దుబాయ్ లో అంతర్జాతీయ స్థాయి టీచింగ్ అవార్డును సంజీవరెడ్డి సతీష్ రెడ్డి అందుకోవడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.




## ముమ్మరంగా పోలీసుల తనిఖీలు

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ములుగు జిల్లా ఏటూర్ నాగారం తాడ్వాయి మండలం చల్పాకలో జరిగిన ఎన్‌కౌంటర్‌తో జిల్లా పోలీసులు అలర్ట్ అయ్యారు. ఆదివారం జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందగా మరికొందరు గాయాలతో తప్పింకుని ఉంటారనే అనుమానంతో తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది. జిల్లా సరిహద్దుల్లో వాహనాల తనిఖీలతో పాటు అటవీ ప్రాంతంలో బారీ కూబింగ్ చేపట్టారు. అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించి వదిలేస్తున్నారు. పోలీసుల తనిఖీలు,కూబింగ్‌తో జిల్లాలోని అటవీ గ్రామాల్లో భయానక వాతావరణం నెలకొంది.

# ఆరోగ్యం కంటే డబ్బు సంపాదన ముఖ్యం కాదు

- క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వం
- ప్రజాపాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలే
- 2కే రన్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం కంటే డబ్బు సంపాదన ముఖ్యం కాదనే విషయం గ్రహించాలని, డబ్బు సంపాదన కంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ముఖ్యమని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు జిల్లా అధికారులు, విద్యార్థులు, యువకులతో కలిసి నిర్వహించిన 2 కే రన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయోత్సవాల కార్యక్రమాలను తొమ్మిది రోజులపాటు శాఖల వారీగా నిర్వహించడం జరుగుతుందని, ఆయా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఎంత ఎదిగిన ప్రతిరోజు 24 గంటల సమయంలో ప్రతిరోజు ఉదయం గంటపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ఆరోగ్య సూత్రాలను పాటించాలని సూచించారు. చిన్నతనం నుండే ఆరోగ్య సూత్రాలను పాటిస్తే వయసు పెరిగిన కొద్ది ఇలాంటి ఇబ్బందులు ఉండవని, వయస్సు పెరిగిన ప్రతి ఒక్కరిలో కొన్ని అవయవాలు సహకరించవని అన్నారు. జీవితం అనేది ఒకేసారి ఉంటుందని, ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ వ్యాయామం చేయాలని సూచించారు. టూ కే రన్ విజయవంతం చేసిన అధికారులను కలెక్టర్ అభినందించారు.

**విద్యార్థులకు బహుమతుల ప్రధానం...**

ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై మండల స్థాయిలో ఈ నెల 27 వరకు వ్యాసరచన పోటీలు నిర్వహించి మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 30 న జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలోపస్రా జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థి ఎం హర్షిత ప్రథమ స్థానం, వెంకటాపూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఎస్ హర్షతేజ ద్వితీయ స్థానం, తాడ్వాయిలోని కేజీబీవీ విద్యార్థి ఎం ఉమారాణి మూడో స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ములుగు మండల స్థాయి వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు, 2కే రన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డిపిఓ దేవరాజ్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్లాల్, మండల విద్యాధికారి సామల శ్రీనివాసులు, ఎంపీడీవో రామకృష్ణ పాల్గొన్నారు.

# యూనియన్ కార్యాలయాలను కార్మికులకు అప్పగించాలి



**మంగపేట, డిసెంబర్ 01 ( నినాదం న్యూస్ ) :** కార్మికులను మోసం చేసి కార్మికుల డబ్బులను దిగమింగిన కార్మిక నాయకులు సామరస్యంగా కార్మికుల సొత్తు అయిన యూనియన్ కార్యాలయాలను భేషరతుగా కార్మికులకు అప్పగించాలని బిల్ట్ కార్మికులు డిమాండ్ చేశారు. ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు బిల్ట్ కార్మికులు మాట్లాడుతూ బిల్ట్ పరిశ్రమ నడుస్తున్న క్రమంలో కార్మికుల సహకారంతో అన్ని కార్మిక్ సంఘాలకు కార్యాలయాలను ( యూనియన్ ఆఫీస్ ) నిర్మించామని తెలిపారు. కార్మికులను అన్ని విధాలా మోసం చేసిన బిల్ట్ కార్మిక నాయకులు కార్మికుల శ్రమ, కార్మికుల ఆర్థిక, సహాయ, సహకారాలతో నిర్మించిన కార్మిక సంఘ కార్యాలయాలను కిరాయిలకు ఇచ్చుకుంటూ పొట్టలు నింపుకుంటున్నారని విమర్శించారు. బిల్ట్ కార్మిక సంఘ కార్యాలయాలు ఎవరి సొత్తు కాదని కేవలం బిల్ట్ కార్మికుల ఉమ్మడి ఆస్తి అని, కార్మికుల సొమ్ముతో కట్టిన యూనియన్ ఆఫీస్ లను కార్మిక నాయకులు మంచి మర్యాదగా కార్మికులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. లేని ఎడల కార్మికులందరం కలిసి ఆక్రమించుకుంటామని హెచ్చరించారు. తమకు అన్యాయం జరిగిందని కార్మికులు న్యాయస్థానంలో పిటీషన్లు వేస్తుంటే యాజమాన్యంతో కుమ్మక్కైన జేఏసి నాయకులు లాయర్లపై సామ, భేద, దాన దండోపాయాలు ఉపయోగించి కేసులు వాదించకుండా చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే కార్మికుల కష్టార్జితంతో నిర్మించిన కార్మిక సంఘాల కార్యాలయాలను కార్మిక నాయకులు వెంటనే కాళీ చేయించి కార్మికులకు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. జేఏసి నాయకులు, బిల్ట్ యాజమాన్యం కమలాపురంలోని బిల్ట్ మెయిన్ గేట్ వద్దకు వచ్చి కార్మికులకు జరిగిన సెటిల్మెంట్ విషయాలను కార్మికులకు వెల్లడించాలని కోరారు. మూత పడిన బిల్ట్ ఫ్యాక్టరీని ఐటీసీ కొనుగోలు చేస్తుందని ప్రచారం జరుగుతుందని, ఇది కమలాపురానికి శుభ పరిణామం అన్నారు. రానున్న నూతన యాజమాన్యం అయినా కార్మికులను దృష్టిలో ఉంచుకుని కార్మికులకు రావాల్సిన జీతాలు, గ్రాడ్యువీటి ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. నూతంగా నిర్మాణం చేపడుతున్న ఫ్యాక్టరీలో కార్మికులను తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బిల్ట్ కార్మికులు గూడ యాదగిరి, ఈవీఆర్ రెడ్డి, ఆర్.బుచ్చయ్య, బాలగాని కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మలిదశ తెలంగాణ ఉద్యమ కారుడు
# పోలీస్ కిష్టయ్య ముదిరాజ్‌కు ఘన నివాళులు



**నర్సంపేట, డిసెంబర్ 1(నినాదం న్యూస్):** తెలంగాణ ఏర్పాటు కొరకు టెలిఫోన్ టవర్ ఎక్కి తన పిస్టల్ తో కాల్చుకొని ఆత్మబలిదానం చేసిన తొలి అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ గారి 15వ వర్ధంతి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నల్లబెల్లి మండల కేంద్రంలో ఆదివారం ఘన నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావు మాట్లాడతూ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటున్న విద్యార్థులను, ఉద్యమకారులను అణిచివేస్తున్న క్రమంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కలత చెందిన పోలీస్ కిష్టన్న తొలి ఆత్మబలిదానం చేసుకున్నాడాన్నారు.క్రిష్టన్న తర్వాత దాదాపు 1199 మంది తెలంగాణ స్వరాష్ట కాంక్షతో ఆత్మ బలిదానాలకు పాల్పడినారని, వారి కుటుంబాలను శోకసంద్రం చేసి వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం అమరులైన కుటుంబాలకు ఆనాటి తెలంగాణ ప్రభుత్వం కేవలం 450 మందికి కుటుంబంలోని సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చిందన్నారు.అనేక మందికి అమరులకు ఉద్యోగ, ఉపాధి లేక వారి కుటుంబాలు తీవ్ర దుర్భర జీవితం గడుపుతున్నాయన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అమరుల కుటుంబాలను ఆదుకుంటామని వాగ్దానం చేసి మరచిందన్నారు.ఇప్పటికైనా తెలంగాణ కొరకు పోరాటం చేసి కేసులకు గురై కోర్టుల చుట్టూ తిరిగిన ఉద్యమకారులందరినీ ప్రభుత్వం ఆదుకుని ఉద్యమ బంధు ప్రకటించాలని సాంబరావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య , డివిజన్ అధ్యక్షులు అడ్వకేట్ బొట్ల పవన్ , డివిజన్ ఉపాధ్యక్షులు గూబ రాజు, మండల శాఖ అధ్యక్షులు తంగేళ్ల భాస్కర్, ఉద్యమకారులు మాజీ సర్పంచ్ బారాసానేత కొత్తపెల్లి కోటిలింగాచారి, గుండాల కుమారస్వామి, గుండాల చంద్రమౌళి, బొట్ల నరేష్, కొత్తగట్టు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్ కర్మాగారాలు గురుకులాలు

**- బీఆర్ఎస్ పార్టీ ములుగు ఇంచార్జ్ బడే నాగజ్యోతి**



**ములుగు ప్రతినిధి,(నినాదం న్యూస్):** దేశ భవిష్యత్తు నిర్మించే కర్మాగారాలు గురుకులాలని అందులో విద్యార్థులను మానసికంగా,శారీరకంగా దృఢంగా తయారు చేయాలని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బడే నాగాజ్యోతి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఆదివారం చేపట్టిన గురుకులాల బాట కార్యక్రమాన్ని ఆమె బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దమ్మ.రమేష్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి తో కలిసి నిర్వహించారు. అందులో భాగంగా ములుగు మండలంలోని సోషల్ వెల్ఫేర్ జాకారం, రెసిడెన్షియల్ పాఠశాల బండారుపల్లి లను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను వారికి ప్రభుత్వం అందిస్తున్న వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలో పారిశుధ్యం లోపించిన చోట ఆమె బిఆర్ఎస్ నాయకులతో కలిసి బ్లీచింగ్ పౌడర్ చల్లి పారిశుధ్యం సరిగా నిర్వహించాలని లేనిపక్షంలో విద్యార్థులు అనారోగ్యం బారిన పడతారని అక్కడి పాఠశాల ప్రిన్సిపాల్ కు సూచించారు.అనంతరం విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులు కాస్మోటిక్స్, దుప్పట్లు సరిగా అందడం లేవని తెలపడం చాలా బాధాకరమన్నారు. విద్యార్థులను ప్రభుత్వం తమ కన్నబిడ్డల్లా చూసుకోవాలని నేటి బాలలే రేపటి పౌరులు అన్న విషయాన్ని ప్రభుత్వం మర్చిపోకూడదని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం ప్రభుత్వ బాధ్యతని ఆమె గుర్తు చేశారు. గురుకులాల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూసుకోవాలని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది మెరుగైన సమాజం కోసం విద్యార్థులకు గురుకులాల్లో ఎటువంటి సమస్య లేకుండా చూడాలని, విద్యార్థులు కేవలం విద్యపైనే శ్రద్ధ ఉండే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని ఆమె అన్నారు.మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవిందు నాయక్, జాకారం మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, మండల అధ్యక్షులు పాలపూ శ్రీనివాస్,విజయ్ రాం నాయక్, అన్న తిరుపతి, గండి కుమార్, రాసమల్ల సురేందర్, మహేష్,బుక్య జంపన్న,ఆది రెడ్డి,రాజేందర్,స్వరూప, బీఆర్ఎస్వీ కాకతీయ విశ్వవిద్యాలయం నాయకులు కొనుకంటి ప్రశాంత్, సాయిని రాకేష్, కొమరం సిద్దు, సాధబోయిన రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు

**చింతపల్లి ,డిసెంబర్ 1 (నినాదం న్యూస్) :** మండలంలోని కస్తూరిబా పాఠశాలలో ఆదివారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెన్యువబుల్ ఎనర్జీ రిసోర్స్ అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి నీరుడు అంజయ్య బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ వాసవి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పి సైదులు పాల్గొన్నారు.



## కలకలం రేపిన క్షుద్ర పూజలు
**- కుదురుపల్లి వాగులో ఘటన**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కుదురుపల్లిలో క్షుద్రపూజలు కలకలం రేపాయి. ఆదివారం ఉదయం కుదురుపల్లి గ్రామానికి చెందిన యువకులు వాకింగ్ కు వెళ్లగా వాగులో క్షుద్ర పూజలు చూసి భయాందోళనలకు గురయ్యారు. మేకపోతును బలిచ్చి, కొబ్బరికాయలు, అన్నం బట్టలను ప్రాంతంలో వదిలేశారు. క్షుద్ర పూజలు చేసిన ఆనవాళ్లను చూసి జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వరసగా మహాదేవ్పూర్ మండల కేంద్రంలో ఒకరి ఇంటి ముందు నిమ్మకాయలు, పసుపు, కుంకుమ, కోడిగుడ్లు పెట్టి సీసీ టీవీ కెమెరాకు చిక్కిన విషయం తెలిసిందే. అదే కుదురుపల్లి అటవీ ప్రాంతంలో క్షుద్ర పూజలు చేస్తున్న వారిని ఆ గ్రామ యువకులు పోలీసులకు అప్పగించారు. వారిని బైండోవర్ చేసిన సంఘటనలు మరువక ముందే మళ్ళీ క్షుద్ర పూజలు గ్రామస్తులను కంటిమీద కునుకు లేకుండా చేశాయి. క్షుద్ర పూజలు ఎందుకు చేస్తున్నారో ఎవరు చేశారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## సింహగర్జనకు బయలుదేరిన మాలలు



**చింతపల్లి, డిసెంబర్ 1 (నినాదం న్యూస్) :** హైదరాబాదులో జరుగుతున్న మాలల శివ గర్జన కార్యక్రమానికి మండలంలోని నసర్లపల్లి, గొడకొండ్ల, తెదేడు, తదితర గ్రామాల నుంచి మాల సోదరులు ఆదివారం వాహనాలలో బయలుదేరి వెళ్లారు. మాలల హక్కులను సాధించడమే తమ ధ్యేయమని పంబలి వెంకటయ్య, ధార యాదయ్య లు అన్నారు. హైదరాబాద్ కు వెళ్లిన వారిలో నల్లవెల్లి బిక్షమయ్య, వెంకటయ్య, నరేష్,సోమయ్య,వలబోతు యాదగిరి, బీరెల్లి పెద్దయ్య,గిరిబాబు, మహేష్, దేవేందర్, నారిమల్ల భూపాల్,ఒడిస్సా సురేష్,గంటెల వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## పోలీసు కిష్టయ్య చేసిన త్యాగం చిరస్మరణీయం



**కోదాడ,డిసెంబర్ 1(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాధన సాధన కోసం పోలీసు కిష్ణయ్య చేసిన ప్రాణ త్యాగం చిరస్మరణీయమని కోదాడ పట్టణ సీఐ రాము అన్నారు.ఆదివారం కోదాడ పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం ఎదురుగా కోదాడ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీసు కిష్ణయ్య 15వ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కిష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కిష్ణయ్య ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ముదిరాజ్ సంఘం నియోజకవర్గ కన్వీనర్ ముసి శ్రీనివాసరావు మలిదశ ఉద్యమకారులు రాయపూడి వెంకటనారాయణ ముదిరాజ్ సంఘం నాయకులు సారగండ్ల సత్తయ్య అల్లి వీరబాబు ముసి మట్టయ్య తమనబోయిన వీరబాబు, కంటు నాగార్జున, నాయిని మల్లయ్య, పూర్ణ గుండ్లపల్లి వెంకన్న పాల్గొన్నారు

## హరి హర క్షేత్రంలో ప్రత్యేక పూజలు

**చింతపల్లి, డిసెంబర్ 1( నినాదం న్యూస్) :** మండలంలోని వింజమూరు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ హరి హర క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ రామలింగేశ్వర స్వామి వార్ల ఆలయాలలో ఆదివారం ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి అభిషేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ రామ లింగేశ్వర స్వామి వారికి అన్నాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ కావేటి శ్రీనివాస్, ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కావేటి యాదమ్మ ఫకీర లతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# బాల మల్లేష్ మృతి తీరని లోటు : సిపిఐ





**మహేశ్వరం, డిసెంబర్ 1 (నినాదం న్యూస్)**
సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాల మల్లేష్ మరణం పార్టీకి తీరనిలోటు అని సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి. దత్తు నాయక్ అన్నారు. ఆదివారం నాడు మగద్దుమ్ భవన్ రాష్ట్ర కార్యాలయంలో బాల మల్లేష్ భౌతికయాన్ని పూలమాలతో నివాళులర్పించినారు. ఈ సందర్భంగా సీపీఐ మహేశ్వరం నియోజకవర్గం కార్యదర్శి బి. దత్తు నాయక్ మాట్లాడారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాలమల్లేష్ గుండెపోటుతో శనివారం సాయంత్రం అకాల మరణం చెందారు. ప్రజా సంఘాలు, పార్టీలో వివిధ బాధ్యతలు నిర్వర్తించిన బాలమల్లేష్ తన జీవితం మొత్తాన్ని పార్టీకే అంకితం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాల మల్లేష్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు.

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలమల్లేష్ నివాళులు**

**అల్వాల్, డిసెంబర్ 1 (నినాదం న్యూస్) :** తెలంగాణ సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలమల్లేష్ గారు నిన్న ఆకస్మికంగా గుండె పోటు వచ్చి మరణించడం పార్టీకి,ప్రజా ఉద్యమాలకు తీరనీలోటని పలువురు అభిప్రాయపడ్డారు. బాల మల్లేష్ భౌతిక గాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిపిఐ ముఖ్య నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, పార్టీలకతీతంగా ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్ బాల మల్లేష్ నేపథ్యం..

ఎన్ బాల మల్లేష్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా, ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా 12 సంవత్సరాలు కార్యదర్శిగా పనిచేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి స్థాయికి ఎదిగారు. బాలమల్లేష్‌కు భార్య వందన, కుమారుడు నిషాంత్, కుమార్తె నికిత ఉన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా యాప్రాల్ గ్రామంలో నిరుపేద కుటుంబంలో 1966 జూన్ 15వ తేదీన బాలమల్లేష్ జన్మించారు. బాలమల్లేష్ ఐదేళ్ల ప్రాయంలోనే తండ్రి సాయిలు మరణించడంతో తల్లి మల్లమ్మ అన్నీ తానై పెంచారు. బాలమల్లేష్ విద్యార్థి దశలో తన ఉద్యమ సహచరరాలు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు ఎ.ఆర్.దేవరాజ్ కుమార్తె వందనను వివాహం చేసుకున్నారు. విద్యార్థి దశలో సికింద్రాబాద్ న్యూ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తూ విద్యార్థి ఉద్యమం, కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులైన బాలమల్లేష్ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్)లో చేరారు. అభ్యుదయ భావాలు కలిగిన బాలమల్లేష్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జరిగే ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. విద్యార్థి సంఘంలో పనిచేస్తూనే, సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్ రెడ్ బాధ్యతలు నిర్వర్తించారు. హైదరాబాద్ లక్డికాపూల్ బాబూ జగ్జీవన్ కళాశాలలో డిగ్రీ చదువుతున్న సమయంలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎఐఎస్ఎఫ్ నుంచి బాలమల్లేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 1990 దశకంలో క్యాపిటేషన్ ఫీజుకు వ్యతిరేకంగా, ఇతర విద్యార్థి సమస్యలపై ఉవ్వెత్తున జరిగిన ఉద్యమాల్లో బాలమల్లేష్ క్రియాశీలక పాత్ర పోషించారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కర్యాదర్శిగా, అధ్యక్షుడిగా, ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. రంగారెడ్డి జిల్లాలో పార్టీకి కొంత సంక్షోభం వచ్చిన కాలంలో జిల్లాలో పార్టీని నిలబెట్టడానికి బాలమల్లేష్ కృషి చేశారు. తెలంగా ణ రాష్ట్ర ఏర్పడిన అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తించగా, ఇటీవలే సిపిఐ జాతీయ సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. హనుమకొండలో జరిగిన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నిర్మాణ సమితి సమావేశాలలో బాలమల్లేష్ సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. బి కె ఎం యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, బి సి హక్కుల సాధన సమితికి ప్రధాన కార్యదర్శిగా, మేడ్చల్ మల్కాజ్ వికారాబాద్ జిల్లాలకు పార్టీ నుండి నిర్మాణ బాధ్యుడిగా బాలమల్లేష్ వివిధ బాధ్యతలు నిర్వర్తించారు. పార్టీలో ఏ పని అప్పజెప్పినా వీర సైనికుడిగా పనిని స్వీకరించి పూర్తి చేసే వారు. అన్ని వామపక్ష పార్టీలను, మేధావులను, సామాజిక కార్యకర్తలను సమన్వయం చేసే విషయంలో అలుపెరగకుండా కృషి చేశారు.

## విగ్రహావిష్కరణకు ఎమ్మెల్యే కసిరెడ్డికు ఆహ్వానం



**మహేశ్వరం, డిసెంబర్ 1 (నినాదం న్యూస్)**
కడ్తాల్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ నాయి బ్రాహ్మణుల సేవా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కమిటీ భవనము, భగత్ సింగ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సోమవారం ప్రారంభోత్సవ సందర్భంగా కడ్తాల్ పరిధిలోని భగత్ సింగ్ నాయి బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. వారు సానుకూలంగా స్పందిస్తూ మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కానుగుల లక్ష్మయ్య, నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు శ్రీనివాస్, మహేందర్, మహేష్, అంజయ్య, జంగయ్య, నరసింహ, శంకరయ్య, శివ, టిపిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, అమంగల్ వ్యవసాయ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ ముదిరాజ్, అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ జటావత్ జవహర్ లాల్ నాయక్, అభిమానులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దేవతా కార్యక్రమాల్లో కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, డిసెంబరు 1 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లెనిన్ నగర్ వాస్తవ్యులు గిరి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామ జయరామ 24 గంటల పారాయణం కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ అయ్యప్ప మహా పడిపూజలో కార్పొరేటర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ లెనిన్ నగర్ పంచముఖ హనుమాన్ దేవాలయంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ వేడుకలలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గురు స్వామి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిక్ష స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాల మల్లేష్ మరణం వామపక్ష ఉద్యమానికి లోటు

**- సిపిఐ, సిపిఎం నేతలు ఉమా మహేష్, కీలుకాని లక్ష్మణ్**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 1 (నినాదం న్యూస్)**
సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ బాల మల్లేష్ ఆకస్మిక మరణం రాష్ట్ర వామపక్ష ఉద్యమానికి తీరని లోటని సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శిలు ఉమా మహేష్, కీలుకాని లక్ష్మణ్‌లు తెలిపారు. ఆదివారం ఉదయం జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతాలు హమాలీ యూనియన్ అడ్డా వద్ద కామ్రేడ్ బాల మల్లేష్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ బాల మల్లేష్ విద్యార్థి ఉద్యమం నుంచి యువజన, కార్మిక రాష్ట్ర, జాతీయ సంఘాలకు నాయకత్వం వహించి అనతి కాలంలోనే పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, జాతీయ కౌన్సిల్ మెంబర్‌గా ఎదిగి విద్యార్థి యువజన కార్మిక పేదల పక్షాన పోరాడినటువంటి వ్యక్తి కామ్రేడ్ బాల మల్లేష్ అని కొనియాడారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా లో ప్రభుత్వ భూములు గుర్తించి పేదలకు నివాస స్థలం కోసం ఇవ్వాలని పోరాడిన పోరాట యోధుడని పేర్కొన్నారు. సిపిఎం మండల నాయకులు ఈ దేవదానం, ఎండి జాకీర్ హుస్సేన్, కరుణాకర్, భాష, దుర్గానాయక్, వీరేష్ సిపిఐ జిల్లా నాయకులు కే.స్వామి హరినాధరావు నరసింహారెడ్డి చంద్రకాంత్, సుంకిరెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజసేవలో యువత ముందు ఉండాలి

**మహేశ్వరం, డిసెంబర్ 1 (నినాదం న్యూస్)**



సమాజ సేవలో యువత ముందుండాలని మలక్ పేట్ ఏసిపి శ్యాంసుందర్ అన్నారు. ఆదివారం యాకుత్ పురా నియోజకవర్గంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని సిఐ నాను నాయక్ సెంట్రల్ పీస్ అండ్ వెల్ ఫర్ కమిటీ హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ కమిటీ సభ్యుల పరిచయాల సమావేశంలో అడ్వకేట్ శ్రీ కిషన్ శర్మ, ఆల్ జోన్స్ జనరల్ సెక్రెటరీ ఖాజా ఘుజవుద్దీన్, సౌత్ జోన్ అధ్యక్షుల పీస్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనకు కమిటీ సభ్యులు పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీస్ కమిటీ సభ్యులందరూ సమాజ సేవలో యువత ముందుకు ప్రజాసేవకు రావాలని పిలుపునిచ్చారు. కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక అభినందించారు. శాంతి భద్రతతో రానున్న పండుగ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా.. సంబంధిత పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. పీస్ కమిటీ సభ్యుల సహకారం ఎంతో దోహదపడుతుందన్నారు. సమాజ సేవలో పీస్ కమిటీ సభ్యులు ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో పీస్ కమిటీ సభ్యులు, సైదాబాద్ మలక్ పేట్ సంతోష్ నగర్, మాదన్నపేట్ సౌత్ ఈస్ట్ జోన్ పీస్ కమిటీ సభ్యులు, అభిమానులు, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు, పెద్దలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలమల్లేశ్ మరణం బాధాకరం

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్**

**కొడంగల్ డిసెంబర్ 1 (నినాదం న్యూస్) :** సిపిఐ నేత రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాలమల్లేశ్ యాదవ్ మరణం అత్యంత బాధాకరమని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ అన్నారు. హైదరాబాద్ లో సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దుం భవన్ లో కార్యకర్తల సందర్శనార్థం కోసం ఏర్పాటుచేసిన భౌతిక ఆయన నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలమల్లేశ్ మరణం అత్యంత బాదకరమని విద్యార్థి దశ నుంచే బాల మల్లేశ్ అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. బాలమల్లేశ్ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని ఆయన మరణం పార్టీకి తీరని లోటని అన్నారు.



## ఎమ్మెల్యే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి

**- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 1 (నినాదం న్యూస్)**
ప్రభుత్వంపై ఎమ్మెల్యే వివేక్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సూచించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ శివనగర్ 'ఏ' కాలనీవాసుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాలనిలో పర్యటించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేయటంతో కాలనీలో రోడ్లు అస్తవ్యస్తంగా మారడంతో ఇటీవల కాలనీ వాసులు శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన శ్రీశైలం గౌడ్ మంత్రి శ్రీధర్ బాబు, జోనల్ కమిషనర్‌తో మాట్లాడి సిసి రోడ్ల నిమిత్తం రూ.62 లక్షల 40 వేలు మంజూరు చేయించారు . ఈ సందర్భంగా కాలనీవాసులు విన్నపం మేరకు శివనగర్ "ఏ" లో శ్రీశైలం గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గత పదేళ్లుగా ఎమ్మెల్యే వివేక్ మాయ మాటలు చెప్తూ ప్రజల్ని మోసం చేశారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గత ఎన్నికల్లో కొన్ని కుల సంఘాలకు చెరువులు,కుంటల్లో కమిటీ హాళ్లకు స్థలాలు ఇచ్చి మోసం చేశారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో సమస్యలన్నీ పరిష్కారమవుతాయని శ్రీశైలం గౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాజేశం గౌడ్, నాగరాజు గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, ధర్మారావు, ఐఎన్టియుసి నాయకులు ఐలయ్య గౌడ్, భాస్కర్ రెడ్డి, హజార్, టీజీ నాయుడు, ఎల్లన్న, మొవ్వ రవి కిరణ్, నరేష్ గౌడ్, శ్రీకాంత్, కుకురంచౌదరి, హుస్సేన్, అభిలాష్, రాము, సరస్వతి, శాంత, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గోపూజ సర్వ శ్రేయస్కరం

**- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 1 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ అపర్ణ ఫార్మ్ గ్రో నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఆనంద గోకుల గోశాలను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోవులను పూజించడం సర్వ శ్రేష్ఠదాయకమని అన్నారు. గోవులను పూజించడం ద్వారా సర్వ దేవతా అనుగ్రహం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, కౌన్సిలర్ జందా కుమార్, కొంపల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి, గోశాల నిర్వహకులు రవి కిరణ్, డాక్టర్ బొమ్మకంటి సౌమ్య, స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పోలీసు కిష్టయ్యకి ఘనంగా నివాళి

**-ముదిరాజులను బిసి 'ఎ'లో చేర్చాలి**
**-ముదిరాజ్ సంఘం నాయకులు వెంకటయ్య, అడ్వొకేట్ వెంకటయ్య**



**కొడంగల్ డిసెంబర్ 1 (నినాదం న్యూస్)**
తెలంగాణ మలిదశ పోరాటంలో ప్రత్యేక తెలంగాణ సాధనకై ప్రాణాలర్పించిన పోలీసు కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతి కార్యక్రమాన్ని కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు పోలీసు కిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య ముదిరాజ్, కొడంగల్ మండల అధ్యక్షుడు అడ్వొకేట్ వెంకటయ్య ముదిరాజ్‌లు మాట్లాడుతూ పోలీసు కిష్టయ్య ప్రాణత్యాగం వెలకట్టలేనిదన్నారు. ఎందరో వీరుల ఆత్మార్పణ వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌లకు రాజకీయ సామాజిక రంగాల్లో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ముదిరాజులను బిసి-డి నుంచి తొలగించి బిసి-ఎలో చేర్చుతామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ముదిరాజులను బిసి-ఏ లో చేర్చకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్‌ల సంఘం రాష్ట్ర యువసేన ప్రధాన కార్యదర్శి జగతి అశోక్ ముదిరాజ్, కొడంగల్ యూత్ అధ్యక్షుడు బొగ్గుల బాలరాజు ముదిరాజ్, నీటూర్ మాజీ సర్పంచ్ సున్నం వెంకటయ్య ముదిరాజ్, మాటూరు హన్మంతు ముదిరాజ్,కిష్టయ్య ముదిరాజ్, సాయప్ప ముదిరాజ్, సున్నపు అరుణ, కూర సుమిత్రమ్మ, లక్ష్మీ, కూర అమృతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పూజించాలి


**- వాసవి సేవా కేంద్రం లైఫ్ టైం అడ్వైజర్ మల్లికార్జున్ గుప్తా**





**మహేశ్వరం, డిసెంబర్ 1 (నినాదం న్యూస్)**
భక్తులందరూ భక్తిశ్రద్ధతో స్వామివారికి పూజించాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి వాసవి సేవా కేంద్రం లైఫ్ టైం అడ్వైజర్ మల్లికార్జున్ గుప్తా అన్నారు. యకుత్ పురా నియోజకవర్గం గౌలిపుర డివిజన్ పరిధిలోని వాసవి అన్నపూర్ణ సేవా సంస్థ లాల్ దర్వాజ ప్రతి నెల నిర్వహించే అమావాస్య అన్నప్రసాద కార్యక్రమము లో భాగంగా ఆదివారం కార్తీక అమావాస్యను పురస్కరించుకొని గౌలిపుర బతుకమ్మ బావి వద్ద గల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో పరమశివునికి విశేష పూజలు రుద్రాభిషేకం అనంతరం అన్నిధానాలలో కెల్ల అన్నదానం ముఖ్యం అందులో అమావాస్య రోజు శివునికి చాలా ప్రీతికరమైన రోజు ఇలాంటి పుణ్యకర్యం గత 57 నెలలు గా దాతల సహకారంతో నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ఛత్రీనాక పాత పోలీస్ స్టేషన్ వద్ద తీర్థ ప్రసాద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి వాసవి సేవా కేంద్రం లైఫ్ టైం అడ్వైజర్ కొండ్లె మల్లికార్జున్ గుప్త, హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ గుప్త, ఆర్యవైశ్య మహాసభ మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గందె హనుమంతరావులు పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షులు శ్రీరాం కోటయ్య గుప్త, ప్రధాన కార్యదర్శి శ్రీధర మల్లికార్జున్ గుప్త, కోశాధికారి ఇరుకుల్ల బిక్షపతి గుప్త, జాయింట్ సెక్రటరీస్ గుబ్బ శ్రీనివాస్ గుప్త, బెజుగం చంద్రమోహన్ గుప్త, సభ్యులు పడకంటి వెంకటేశం ముక్క శేఖర్ గౌరిశెట్టి విశ్వనాదం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయ పడిపూజ





**మహేశ్వరం, డిసెంబర్ 1 (నినాదం న్యూస్)**
ఆంజనేయ స్వామి మహా పడి పూజ మహోత్సవం ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. స్వామియే శరణం శరణం ఆంజనేయ అంటూ వందలాదిమంది ఆంజనేయ మాల దారులు చేసిన శరణుఘోషతో నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం పరిధిలోని బి కే ఉప్పునుంతల గ్రామంలో వడ్త్యా మోతిలాల్, బిలావత్ సివిలాల్ గురు స్వామి ఆంజనేయ స్వామి 18 మహా పడిపూజకు ఆశీర్వదించిన దేశవత్ లలిత రవీందర్, దేశవత్ జ్యోతి సుదర్శన్, దేశవత్ గౌతమి రణదీర్ నాయక్ ఆధ్వర్యంలో స్వామి దీక్ష నిర్వహించి అంజనేయ స్వామి ఇరుముడి పడిపూజ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన కేతావత్ సుధాకర్ నాయక్, కాట్రావత్ జవహర్ లాల్, హనుమంతు నాయక్, కేతావత్ సురేందర్, సభావాట్ హరిలాల్ నాయక్ (కోటేశ్వరుడు) దేశవత్ పాండు, దేశవత్ పతిలాల్, మూడవత్ రామచందర్, రామావత్ శ్రీకాంత్ రాథోడ్, స్వాములు రాజు, రవీందర్, రవీందర్, రాములు, చరణ్, జైపాల్, నిరంజన్‌లు భక్తులతో పరిసరాల ప్రాంతంలో మారుమ్రోగింది. స్వామి పడిపూజ మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవములు కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు ఆంజనేయ మాలదారులు పాల్గొన్నారు. పడిపూజ పూజలతో అంజనేయ స్వామి కి పాలాభిషేకం నైవేద్యం అభిషేకం పుష్పాభిషేకాలు చేశారు. గ్రామం వ్యాప్తంగా ఉన్న వంద లాది మంది అంజనేయ మాలదారులు మహిళలు భక్తులు కూడా పెద్ద సంఖ్యలో వచ్చి పాల్గొనడంతో పడిపూజ ప్రధాన కిటకిటలాడింది. ఆంజనేయ భక్తి అంజనేయ స్వామి కీర్తనలు భజనలతో హోరెత్తించారు. దీంతో పడి పూజ మహోత్సవం అంజనేయ శరణు ఘోష మారుమోగింది. అయ్యప్ప స్వాములు చేసిన నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. భక్తులు అందరినీ తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో 200 మంది అయ్యప్ప స్వామి భక్తులు 29 సివిల్ స్వాములు, సన్ని దాన స్వాములు స్నేహితులు బంధువులు కుటుంబ సభ్యులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## శివదీక్ష వేడుకకు హాజరైన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు




**కుత్బుల్లాపూర్, డిసెంబరు 1 (నినాదం న్యూస్) :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట 126 డివిజన్ లోని మగ్దుమ్ నగర్ శివ సీతా రామాంజనేయ దేవస్థానంలో కార్పొరేటర్ జగన్, శివ స్వాముల బృందం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి హోమము, సత్యనారాయణ వ్రతంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా ఆధ్యాత్మిక సేవలో కొనసాగడం అభినందనీయమని అన్నారు. కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, నాయకులు జైహింద్, రఘు, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## చలికాలంలో కొబ్బరి నీళ్లు తాగితే
# ఏమౌతుందో తెలుసా..
### - తప్పక తెలుసుకోండి



కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో పుష్కలంగా ఉండే ఎలక్ట్రోలైట్స్, హైడ్రేషన్ గుణాలు శరీరానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. అయితే కొబ్బరి నీళ్లు చలికాలంలో తాగితే ఆరోగ్య సమస్యలు కలగుతాయని కొందరు భావిస్తుంటారు. ఇందులో ఏమాత్రం నిజం లేదని పలువురు నిపుణులు చెబుతున్నారు. శీతాకాలంలో కొబ్బరినీళ్లు తాగితే ఏమౌతుందో ఇక్కడ తెలుసుకుందాం.. చలికాలంలో చాలామంది నీటిని తక్కువగా తాగుతారు. దాంతో డీహైడ్రేషన్ సమస్యలు వస్తాయి. కానీ కొబ్బరి నీరు చలికాలంలో కూడా శరీరానికి హైడ్రేషన్ అందించడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీని వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే చలికాలంలో వచ్చే చర్మ పగుళ్ళు, జలుబు, దగ్గు వంటి సమస్యలు కూడా దూరమవుతాయి. చలికాలంలో చాలామంది నీటిని తక్కువగా తాగుతారు. దాంతో డీహైడ్రేషన్ సమస్యలు వస్తాయి. కానీ కొబ్బరి నీరు చలికాలంలో కూడా శరీరానికి హైడ్రేషన్ అందించడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీని వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే చలికాలంలో వచ్చే చర్మ పగుళ్ళు, జలుబు, దగ్గు వంటి సమస్యలు కూడా దూరమవుతాయి. కొబ్బరి నీళ్లతో పలు ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. కొబ్బరి నీరు జీర్ణశక్తిని కూడా మెరుగుపరుస్తుంది. ఎసిడిటీ, కడుపు నొప్పులు, పొట్ట ఉబ్బరం వంటి సమస్యలను నివారిస్తుంది. చలికాలంలో వచ్చే రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలు కూడా కొబ్బరి నీరు తాగడం ద్వారా అదుపులో ఉంటాయి. కొబ్బరి నీళ్లతో పలు ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. కొబ్బరి నీరు జీర్ణశక్తిని కూడా మెరుగుపరుస్తుంది. ఎసిడిటీ, కడుపు నొప్పులు, పొట్ట ఉబ్బరం వంటి సమస్యలను నివారిస్తుంది. చలికాలంలో వచ్చే రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలు కూడా కొబ్బరి నీరు తాగడం ద్వారా అదుపులో ఉంటాయి. కొబ్బరి నీళ్లలో ఉండే మెగ్నీషియం, ఎంజైమ్‌లు శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపి, శరీరాన్ని శుద్ధి చేస్తాయి. చాలా మంది చలికాలంలో చర్మం పొడిబారడం, కష్టపడటం వంటి సమస్యలు ఎదుర్కొంటారు.కానీ కొబ్బరి నీరు చర్మాన్ని పుష్కలంగా హైడ్రేట్ చేసి, ఈ సమస్య నుండి బయటపడేందుకు సాయపడుతుంది. కొబ్బరి నీళ్లలో ఉండే మెగ్నీషియం, ఎంజైమ్‌లు శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపి, శరీరాన్ని శుద్ధి చేస్తాయి. చాలా మంది చలికాలంలో చర్మం పొడిబారడం, కష్టపడటం వంటి సమస్యలు ఎదుర్కొంటారు.కానీ కొబ్బరి నీరు చర్మాన్ని పుష్కలంగా హైడ్రేట్ చేసి, ఈ సమస్య నుండి బయటపడేందుకు సాయపడుతుంది. చలికాలంలో కొబ్బరి నీరు తాగడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో తరచుగా వచ్చే జలుబు, దగ్గు వంటి సమస్యలు దూరమవుతాయి. పౌష్టికాహార నిపుణులు కూడా చలికాలంలో కొబ్బరి నీరు తాగడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచిస్తున్నారు. చలికాలంలో కొబ్బరి నీరు తాగడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో తరచుగా వచ్చే జలుబు, దగ్గు వంటి సమస్యలు దూరమవుతాయి. పౌష్టికాహార నిపుణులు కూడా చలికాలంలో కొబ్బరి నీరు తాగడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచిస్తున్నారు. చలికాలంలో వచ్చే జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేయడంలో కూడా కొబ్బరి నీరు ఉపయోగడుతుంది. ముఖ్యంగా ఎసిడిటీతో వచ్చే పొట్ట ఉబ్బరం, కడుపు నొప్పి వటి సమస్యలన్నీ దూరమవుతాయి. ఇందులో ఉండే మెగ్నీషియం కంటెంట్ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. దీంతో గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. చలికాలంలో వచ్చే జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేయడంలో కూడా కొబ్బరి నీరు ఉపయోగడుతుంది. ముఖ్యంగా ఎసిడిటీతో వచ్చే పొట్ట ఉబ్బరం, కడుపు నొప్పి వటి సమస్యలన్నీ దూరమవుతాయి. ఇందులో ఉండే మెగ్నీషియం కంటెంట్ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. దీంతో గుండె ఆరోగ్యం మెరుగవుతుంది.

అవని

# ఆల్కహాల్ సేవిస్తున్నారా ఆగండి..
### ముందీ విషయం తెలుసుకోండి



శీతాకాలంలో చలి నుంచి తప్పించుకోవడానికి చాలా మంది ఆల్కహాల్ సేవిస్తుంటారు. ఇది తాగితే క్షణాల్లోనే శరీరం వెచ్చగా మారి హాయిగా ఉంటుంది. అయితే ఈ అలవాటు మునుముందు ఎలాంటి ప్రమాదాలు తెచ్చిపెడితుందో ఇక్కడ తెలుసుకోండి..

చలికాలం ప్రారంభమైంది. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పడిపోతున్నాయి. అంతేకాకుండా ఫ్లూతో సహా అనేక వ్యాధులు విజృంభిస్తున్నాయి. సీజనల్‌గా వచ్చే ఫ్లూతోపాటు అనేక వ్యాధులు ప్రబలుతుండడంతో ఆసుపత్రుల్లో రోగుల తాకిడి కూడా పెరుగుతోంది. కాబట్టి ఈ కాలంలో వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. చలికాలం ప్రారంభమైంది. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పడిపోతున్నాయి. అంతేకాకుండా ఫ్లూతో సహా అనేక వ్యాధులు విజృంభిస్తున్నాయి. సీజనల్‌గా వచ్చే ఫ్లూతోపాటు అనేక వ్యాధులు ప్రబలుతుండడంతో ఆసుపత్రుల్లో రోగుల తాకిడి కూడా పెరుగుతోంది. కాబట్టి ఈ కాలంలో వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. చలి వాతావరణం అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. కాబట్టి అదనపు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. కానీ కొందరు ఈ కాలంలో జలుబు, దగ్గు వంటి వాటి నుంచి రక్షించుకోవడానికి ఆల్కహాల్ తీసుకోవడం మొదలుపెడతారు. ఇది ఎంత ప్రమాదకరమో తెలిస్తే జన్మలో ముట్టుకోరని అంటున్నారు వైద్యులు. చలి వాతావరణం అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. కాబట్టి అదనపు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. కానీ కొందరు ఈ కాలంలో జలుబు, దగ్గు వంటి వాటి నుంచి రక్షించుకోవడానికి ఆల్కహాల్ తీసుకోవడం మొదలుపెడతారు. ఇది ఎంత ప్రమాదకరమో తెలిస్తే జన్మలో ముట్టుకోరని అంటున్నారు వైద్యులు. నిజానికి, ఈ కాలంలో మద్యం తాగడం వల్ల జలుబు నుంచి ఉపశమనం పొందవచ్చనే అపోహ చాలా మందిలో ఉంటుంది. కానీ శీతాకాలంలో మద్యం సేవించడం వల్ల వచ్చే సమస్యలు అన్నీ ఇన్నీకావు. సాధారణంగా సాయంత్రం వేళల్లో చలి మొదలవుతుంది. చలి నుంచి ఉపశమనం పొందడానికి చాలా మందికి మద్యం సేవించే అలవాటు ఉంటుంది. అందులోనూ చలి నుంచి తప్పించుకోవడానికి మరికాస్త ఎక్కువగా తాగుతారు. నిజానికి, ఈ కాలంలో మద్యం తాగడం వల్ల జలుబు నుంచి ఉపశమనం పొందవచ్చనే అపోహ చాలా మందిలో ఉంటుంది. కానీ శీతాకాలంలో మద్యం సేవించడం వల్ల వచ్చే సమస్యలు అన్నీ ఇన్నీకావు. సాధారణంగా సాయంత్రం వేళల్లో చలి మొదలవుతుంది. చలి నుంచి ఉపశమనం పొందడానికి చాలా మందికి మద్యం సేవించే అలవాటు ఉంటుంది. అందులోనూ చలి నుంచి తప్పించుకోవడానికి మరికాస్త ఎక్కువగా తాగుతారు.ఈ అలవాటు అనేక సమస్యలను ఆహ్వానిస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది శ్వాసకోశ సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. తీవ్రమైన జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చర్మం నీలంగా మారడం, పెదవుల నుండి రక్తం, కఫం సమస్యలు ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలని డాక్టర్ సూచిస్తున్నారు.

ఈ అలవాటు అనేక సమస్యలను ఆహ్వానిస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది శ్వాసకోశ సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. తీవ్రమైన జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చర్మం నీలంగా మారడం, పెదవుల నుండి రక్తం, కఫం సమస్యలు ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలని డాక్టర్ సూచిస్తున్నారు.

ఉష్ణోగ్రత తగ్గినప్పుడు వెచ్చగా ఉండటానికి మద్యం తాగడం వల్ల ఈ సమస్యలు తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నారు. ఈ కాలంలో మద్యం సేవించడం వల్ల మొదట వెచ్చని అనుభూతిని కలిగిస్తుంది. కానీ క్రమంలో ఆల్కహాల్ మీ హృదయ స్పందన రేటు పెంచుతుంది. ఇది అరిథ్మియా ప్రమాదాన్ని పెంచుతుంది. విపరీతమైన చలిలో మద్యం సేవించడానికి బదులు మందపాటి బట్టలు ధరించడం, పోషకాహారం తీసుకోవడం, వీలైనంత వరకు వెచ్చని పానీయాలు తాగడం అలవాటు చేసుకోవాలి.

ఉష్ణోగ్రత తగ్గినప్పుడు వెచ్చగా ఉండటానికి మద్యం తాగడం వల్ల ఈ సమస్యలు తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నారు. ఈ కాలంలో మద్యం సేవించడం వల్ల మొదట వెచ్చని అనుభూతిని కలిగిస్తుంది. కానీ క్రమంలో ఆల్కహాల్ మీ హృదయ స్పందన రేటు పెంచుతుంది. ఇది అరిథ్మియా ప్రమాదాన్ని పెంచుతుంది. విపరీతమైన చలిలో మద్యం సేవించడానికి బదులు మందపాటి బట్టలు ధరించడం, పోషకాహారం తీసుకోవడం, వీలైనంత వరకు వెచ్చని పానీయాలు తాగడం అలవాటు చేసుకోవాలి.

# ఉసిరికాయ తేనెతో కలిపి తింటే.. దెబ్బకు ఆ సమస్యలన్నీ పరార్!

ఉసిరికాయ తినడం ఆరోగ్యానికి చాలా మంచిది.ఉసిరి రుచి పుల్లగా ఉంటుంది. ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అయితే ఉసిరికాయను తేనెతో కలిపి తింటే రెట్టింపు ప్రయోజనాలు ఉంటాయని మీకు తెలుసా తేనె, ఉసిరికాయతో కలిపి తీసుకోవడం వల్ల జుట్టు బలపడుతుంది. మీ జుట్టు బలహీనంగా, ఎక్కువగా రాలిపోతుంటే మీరు తేనె ఉసిరిని కలిపి తినవచ్చు.తేనె, ఉసిరికాయతో కలిపి తీసుకోవడం వల్ల జుట్టు బలపడుతుంది. మీ జుట్టు బలహీనంగా, ఎక్కువగా రాలిపోతుంటే మీరు తేనె ఉసిరిని కలిపి తినవచ్చు. ఉసిరికాయను తేనెతో కలిపి తినడం వల్ల ఆస్తమా, బ్రోన్కైటిస్, ఇతర శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఉసిరికాయను తేనెతో కలిపి తినడం వల్ల ఆస్తమా, బ్రోన్కైటిస్, ఇతర శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఉసిరి తేనె కలయిక మీ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో



ప్రభావవంతంగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. అలాగే గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని కూడా తగ్గించుకోవచ్చు.ఉసిరి తేనె కలయిక మీ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ప్రభావవంతంగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. అలాగే గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని కూడా తగ్గించుకోవచ్చు. ఉసిరి, తేనె కలయిక చర్మానికి కూడా చాలా మేలు చేస్తుంది. దీన్ని తీసుకోవడం వల్ల చర్మంపై ముడతలు, ఫైన్ లైన్స్ సమస్య నియంత్రిస్తుంది. ఉసిరి, తేనె కలయిక చర్మానికి కూడా చాలా మేలు చేస్తుంది. దీన్ని తీసుకోవడం వల్ల చర్మంపై ముడతలు, ఫైన్ లైన్స్ సమస్య నియంత్రిస్తుంది. ఉసిరి ముక్కలను తేనెతో కలపండి. ఇది ఖాళీ కడుపుతో లేదా భోజనానికి 1 గంట ముందు లేదా తర్వాత క్రమం తప్పకుండా తినవచ్చు. మీరు దీన్ని ఒకసారి తయారు చేసి 10 రోజుల వరకు నిల్వ చేయవచ్చు. (గమనిక: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది.

నినాదం మార్కెట్ NINADAM MARKET

# సొంతింటి కల సాకారం.. ఆ బ్యాంకుల్లో హోమ్‌లోన్స్‌పై అతి తక్కువ వడ్డీ

భారతదేశంలోని ప్రజలకు సొంత ఇల్లు అనేది ఓ తీరని కోరికగా ఉంటుంది. సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు ప్రతి ఒక్కరూ తమ పొదుపును ఉపయోగించడంతో పాటు హెూమ్ లోన్ తీసుకుని నెలనెలా ఈఎంఐ రూపంలో చెల్లిస్తూ ఉంటారు. అయితే చాలా బ్యాంకులు ఈఎంఐలపై అదిరే ఆఫర్లను ప్రకటిస్తూ ఉంటాయి. ఈ నేపథ్యంలో ఏయే బ్యాంకుల్లో తక్కువ వడ్డీతో సొంతింటి కలను నెరవేర్చుకోవచ్చో ఓసారి చూద్దాం. నిధుల కొరత కారణంగా చాలా మంది వ్యక్తులు సొంతింటిని కొనుగోలు చేసుకోవాలనే లక్ష్యానికి దూరంగా ఉంటాయి. చాలా బ్యాంకులు గృహ రుణంపై తక్కువ వడ్డీతో లోన్లను అందిస్తూ ఉంటాయి. ముఖ్యంగా ఉద్యోగులకు గృహ రుణం చెల్లింపు అనేది అనువుగా ఉండడంతో గృహ రుణాలను తీసుకుంటూ ఉంటారు. అయితే గృహ రుణంపై వడ్డీ తక్కువగా ఉన్న కొన్ని బ్యాంకులు ప్రాసెసింగ్ ఫీజుతో బాదేస్తూ ఉంటాయి. కాబట్టి నవంబర్-డిసెంబర్ 2024కి సంబంధించి పోటీ వడ్డీ రేట్లతో



ప్రముఖ బ్యాంకులు గృహ రుణాలను అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏయే బ్యాంకుల్లో ఎంత వడ్డీతో రుణాలను పొందవచ్చో? ఓసారి తెలుసుకుందాం.

**గృహ రుణాలపై వడ్డీ రేట్లు ఇలా**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో గృహ రుణాలకు వడ్డీ రేటు 8.35 శాతంగా ఉంది. అలాగే ప్రాసెసింగ్ ఫీజు 0.50 శాతంగా ఉంది. బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి గృహ రుణానికి ప్రాసెసింగ్ రుసుము లేదు. ఈ బ్యాంకు 8.35 శతం వడ్డీ రేటుతో గృహ రుణాలను అందిస్తుంది. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఎలాంటి ప్రాసెసింగ్ ఫీజు లేకుండా గృహ రుణాన్ని అందిస్తుంది. 8.35 శాతం వడ్డీ రేటుతో రుణాన్ని అందిస్తుంది. బ్యాంక్ ఆఫ్ బరోడా 8.40 శాతం నుండి వడ్డీ రేటుతో గృహ రుణాలను అందిస్తుంది. అయితే ఈ బ్యాంకులో ప్రాసెసింగ్ రుసుము నుంచి మినహాయింపు ఉంటుంది.పంజాబ్ నేషనల్ బ్యాంక్ తన గృహ రుణాల ప్రాసెసింగ్ ఫీజును కూడా మాఫీ చేస్తుంది. ఈ బ్యాంకు 8.40 శాతం వడ్డీ రేటుతో గృహ రుణాన్ని అందిస్తుంది.


**ఆ ఖర్చులపై జాగ్రత్తలు మస్ట్**

బ్యాంకు నుంచి గృహ రుణం తీసుకునే సమయంలో కేవలం వడ్డీ రేటు మాత్రమే చూస్తే నష్టపోవాల్సి ఉంటుంది. వడ్డీ రేటుతో పాటు అదనపు ఖర్చులను అర్థం చేసుకోవడం కూడా కీలకం. ప్రాసెసింగ్ ఫీజులు, ప్రీపేమెంట్ ఛార్జీలు, స్థిరమైన లేదా ఫ్లోటింగ్ వడ్డీ రేట్ల ప్రభావం కారణంగా మీ మొత్తం ఈఎంఐ మొత్తం ప్రభావితమవుతుంది.

## ఈ ఎఫ్‌డీలతో కొంచెం రిస్క్ ఉన్నా
# లాభాలు అదుర్స్

### డిపాజిట్లపై అత్యధిక వడ్డీ

సాధారణంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల బ్యాంకులు వివిధ ఫిక్స్ డ్ డిపాజిట్ (ఎఫ్ డీ) పథకాలను అమలు చేస్తుంటాయి. వాటిలో డిపాజిట్లపై నిర్ణీత కాలవ్యవధికి వడ్డీని అందిస్తాయి. మెచ్యూర్ అయిన తర్వాత వడ్డీతో కలిసి అసలు తీసుకునే అవకాశం పెట్టుబడి దారులకు ఉంటుంది. రిస్కు లేకుండా తక్కువ రాబడి కోరుకునే వారికి ఇవి చ్ఛాలా అనుకూలంగా ఉంటాయి. కొంచెం రిస్క్ చేసినా పర్వాలేదు. వడ్డీ బాగా ఎక్కువగా రావాలని ఆశించే వారికి కార్పొరేట్ ఫిక్స్ డ్ డిపాజిట్ పథకాలు అందుబాటులో ఉన్నాయి. ఎఫ్ డీలను బ్యాంకులు అమలు చేస్తే, కార్పొరేట్ ఎఫ్ డీలను కార్పొరేట్ సంస్థలు, కంపెనీలు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్బీఎఫ్



సీలు) అమలు చేస్తాయి. కార్పొరేట్ ఫిక్స్ డ్ డిపాజిట్ల కాల వ్యవధి తక్కువగా ఉంటుంది. బ్యాంకులతో పోల్చితే ఇక్కడ ఎక్కువ వడ్డీ అందిస్తారు. కానీ వీటిని ఎంచుకునేటప్పుడు కొంచెం జాగ్రత్తగా వ్యవహరించాలి. ఆయా కంపెనీల రేటింగ్ ను పరిశీలించి డిపాజిట్ చేయాలి. ఎందుకంటే బ్యాంకుల విషయంలో రూ.5 లక్షల వరకూ డిపాజిట్ ఇన్స్యూరెన్స్ పథకంలో రక్షణ ఉంటుంది. కానీ కార్పొరేట్ సంస్థలు, ఎన్బీఎఫ్ సీలలో ఆ అవకాశం ఉండదు. ఒకవేళ ఆ కంపెనీ దివాళా తీస్తే డిపాజిట్లు వెనక్కి రావడం చాలా కష్టం. వివిధ కార్పొరేట్ సంస్థల్లో ఎఫ్ డీలపై ఇస్తున్న వడ్డీరేట్ల వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీలో ఐదేళ్ల కాల వ్యవధికి కలిగిన ఎఫ్ డీలకు గరిష్టంగా 8.47 శాతం వడ్డీ ఇస్తున్నారు. ఒక ఏడాదికి 7.59 శాతం, మూడేళ్లకు 8.38 చొప్పున అమలు చేస్తున్నారు. సీనియర్ సిటిజన్లకు అదనంగా మరో 0.50 శాతం అందిస్తారు. మహీంద్రా ఫైనాన్స్ సంస్థ ఏడాది కాల వ్యవధి గల ఎఫ్ డీలపై 7.50 శాతం, మూడేళ్లు, ఐదేళ్లకు 8.10 శాతం వడ్డీని అందిస్తోంది. సీనియర్ సిటిజన్లకు మరో పదిశాతం అదనంగా ఇస్తున్నారు. మణిపాల్ హౌసింగ్ ఫైనాన్స్ సిండికేట్ లిమిటెడ్ లో ఏడాది, మూడేళ్ల డిపాజిట్లకు అత్యధికంగా 8.25 శాతం వడ్డీ అమలవుతోంది. ఐదేళ్ల డిపాజిట్లకు 7.75 శాతం ఇస్తున్నారు. సీనియర్ సిటిజన్లకు మరో 0.25 శాతం ఎక్కువగా అందిస్తారు. ముత్తూట్ క్యాపిటల్ సర్వీసెస్ లిమిటెడ్ లో ఏడాదికి 7.21, మూడేళ్లకు 8.07, ఐదేళ్లకు 8.38 శాతం వడ్డీ రేట్లు అమలవుతున్నాయి. మరో 0.50 శాతం రేటు సీనియర్ సిటిజన్లకు ఇస్తారు. కెన్ ఫిన్ హెూమ్ లిమిటెడ్ లో ఏడాదికి 6.50, మూడేళ్లకు 8.10, ఐదేళ్లకు 6.75 శాతం వడ్డీరేటు ఇస్తున్నారు. సీనియర్ సిటిజన్లకు మరో 0.25 శాతం అదనం. బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ లో ఏడాదికి 7.60 నుంచి 7.40, మూడేళ్లకు 8.3 నుంచి 8.10 వరకూ, ఐదేళ్లకు 8.3 నుంచి 8.10 వరకూ వడ్డీ రేట్లు అమల్లో ఉన్నాయి. సీనియర్ సిటిజన్లకు మరో 0.25 శాతం అదనంగా లెక్కిస్తారు. కార్పొరేట్ ఎఫ్ డీలను అమలు చేస్తున్న కంపెనీలు, సంస్థలకు కేర్, ఐసీఆర్ఏ, క్రిసిల్ వంటి ప్రసిద్ధ సంస్థలు రేటింగ్ ను ఇస్తాయి. వాటిని పరిశీలించి డిపాజిట్లు చేసుకోవాలి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా, నేషనల్ హౌసింగ్ బ్యాంకులు ఈ ఎఫ్ డీలను నియంత్రిస్తాయి. కొంచెం రిస్కు ఉన్నప్పటికీ సాధారణ బ్యాంకులతో పోల్చితే ఇక్కడ తక్కువ కాలవ్యవధికే అత్యధిక వడ్డీ పొందవచ్చు.

# ఈ యాప్ ఉంటే
# అన్ని భాషలూ వచ్చినట్టే..
### పంచాయతీ పాలనలోనూ కీలకం..!




దేశంలో ప్రతి ఒక్కరికీ తమ మాతృభాషపై పూర్తిస్థాయిలో పట్టు ఉంటుంది. దాని ద్వారా అన్ని విషయాలను చాలా సులభంగా అర్థం చేసుకోగలుగుతారు. ఇతర భాషలు ఎన్ని నేర్చుకున్నా అవన్నీసొంతభాష పునాది మీదే ఆధారపడి ఉంటాయి. మన దేశంలో అనేక భాషలు వాడుకలో ఉన్నాయి. చాలామంది తమ సొంత భాషలో తప్ప మిలిగిన వాటిని అర్థం చేసుకోలేరు. భాషా పరమైన అడ్డంకులను తొలగించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. పంచాయతీ పాలనలో ఆర్టిపీషియల్ ఇంటిలిజెన్స్ ఆధారిత భాషిణిని ప్రవేశపెట్టింది. దీని ద్వారా ప్రతి ఒక్కరూ తన సొంత భాషలోనే ప్రభుత్వ విధానాలను తెలుసుకోగలుగుతారు. వారణాసిలో ఇటీవల జరిగిన కాశీ తమిళ సంగమ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ భాషిణి అనే సాధనాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన హిందీలో ప్రసంగించారు. ఆ ప్రసంగం భాషిణి ద్వారా తమిళంలోకి అక్కడికక్కడే అనువాదంపై ప్రసారమైంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ఆధారంగా పనిచేసే భాషా అనువాద సాధనం ఇది. భారతీయలందరూ తమ సొంత భాషల్లో ఇంటర్నెట్, డిజిటల్ సేవలు పొందేలా చూడడమే భాషిణి ప్రథమ కర్తవ్యం. భాషా అడ్డంకులను తొలగించడంతో పాటు వివిధ ప్రాంతాల వారికి ఈ కొత్త యాప్ ఏకం చేస్తుంది. పంచాయతీ పాలనలో భాషిణి సేవలను ఉపయోగించుకోవడం ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు కార్యాచరణ రూపొందించారు. దీనిలో భాగంగా పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ 22 భారతీయ భాషాలలో ఈ టెక్నాలజీని వాడుతోంది. దీనికోసం ఈగ్రామ్ స్వరాజ్ అనే పోర్టల్ ను ఉపయోగిస్తుంది. ప్రస్తుతం కొన్ని మినహా మిగిలిన అన్ని భాషాలలో ఈ సేవలు అందుతున్నాయి. వీటిలో బోడో, సంతాలి తదితర గిరిజన భాషలతో పాటు నేపాలీ, మైథిలి, డోగ్రీ, ఉర్దూ కూడా ఉండడం గమనార్హం. స్థానిక భాషల ద్వారా క్రమబద్ధమైన ప్రణాళిక, బడ్జెట్, పర్యవేక్షణ ద్వారా పంచాయతీ కార్యకలాపాలను మెరుగుపర్చడం భాషిణి ప్రధాన కర్తవ్యం. దేశంలో భాషాపరమైన అడ్డంకులను బద్ధలు కొట్టడం ద్వారా సమ్మిళిత భాగస్వామ్యాన్ని, మెరుగైన సేవలు అందజేస్తుంది. స్థానిక అవసరాలను తీర్చేందుకు పంచాయతీలకు అవకాశం కలుగుతుంది. మంత్రిత్వ శాఖ వివిధ కాన్ఫరెన్సులు, సెమినార్ నిర్వహించినప్పుడు భాషిణిలోని వానియానువాద్ (వాయిస్ టు వాయిస్) ను ఉపయోగిస్తుంది. స్థానిక భాషలలో కంటెంట్ ను పంపిణీ చేయడానికి దీని ద్వారా అవకాశం కలుగుతుంది. పీపుల్స్ ప్లాన్ క్యాంపెయిన్ 2024పై ఇటీవల జాతీయ వర్క్ షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐ ఆధారిత సాధనాలు బెంగాలీ, తమిళం, గుజరాత్, తెలుగుతో సహా ఎనిమిది ప్రాంతీయ భాషల్లో ప్రత్యక్ష ప్రసారాలు చేశాయి. ఏఐ సాంకేతికతతో అనేక ప్రయోజనలు కలుగుతున్నాయి. బడ్జెట్ ను స్థానిక భాషల్లోకి ప్రసారం చేయడానికి ప్రభుత్వానికి సాయం పడుతుంది. తద్వారా పంచాయతీ కార్యకలాపాలను పెంచడానికి దోహద పడుతుంది. గ్రామాల్లో సమస్యలు పరిష్కరించుకోవడానికి అవకాశం కలుగుతుంది.

## విద్యార్థుల్లో నైపుణ్యతను వెలికి తీసేందుకే పోటీలు

- మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య
- ఎంఈఓ కార్యాలయంలో ప్రజా పాలన పై వ్యాసరచన పోటీలు

**సుల్తానాబాద్,డిసెంబర్ 01(నినాదం న్యూస్):** విద్యార్థుల్లో నైపుణ్యతను వెతికితీ సేందుకే ప్రజాపా లపై వ్యాసర చన పోటీలు నిర్వహించామని మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య స్పష్టం చేశారు. ఆదివారం సుల్తానాబాద్ మండల విద్యా వన రుల కేంద్రంలో మండల విద్యాధికారి ఏ రాజయ్య



ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పె ట్టిన ప్రజా పాలన పై విద్యార్థులకు వ్యాసరచన పో టీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవం అం శంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిం చామని అన్నారు.ఏ.జశ్విత 9 వ తర గతి ప్రధమ బహుమతి, ఏ.సాత్విక 8వ తరగతి. ద్వితీయ బ హుమతి, మహాత్మా గాంధీ జ్యోతిబపూలే బాలిక లు సాధించగా డి.శ్రీనిధి 10 వ తరగతి తృతీయ బహుమతి ఆదర్శ పాఠశాల గర్రెపల్లి విజేతలు గా నిలిచిన వారికి బహుమతులు అందజేశామని అ న్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.సు రేష్, వి.లక్ష్మణ్,వేగోళం తిరుపతి,వి.సదానందం, వి.కిరణ్ కుమార్,సి ఆర్ పి లు, విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

## జాతీయ కరాటే, కుంగ్ ఫు పోటీల్లో హర్షవర్ధన్‌కు 2 గోల్డ్ మెడల్స్

**సుల్తానాబాద్,డిసెంబర్ 01 (నినాదం న్యూస్):** సెకండ్ నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే,కుంగ్ ఫుఛాం పియన్షిప్ 2024 పోటీల్లో జి హర్షవర్ధన్ కు 2,అభి నయకి 1 బంగారు బతకాలు లభించాయని మా స్టర్ జి సతీష్ తెలియజేశారు. ఆదివారం వరంగల్ జిల్లా కేంద్రంలో సెకండ్ నేషనల్



లెవెల్ ఓపెన్ కరా టే, కుంగ్ ఫుఛాంపియన్షిప్ 2024 పోటీలు చీఫ్ ఆ ర్గనైజర్ బండారి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ని ర్వహించారు.ఈ పోటీలలో పెద్దపల్లి జిల్లా సుల్తా నాబాద్ మండల కేంద్రంలోని ఐపీఎస్ విద్యార్థి జి హర్షవర్ధన్ ప్రతిభ ను చాటి 2 బంగారు పతకాలు సాధించాడు. అలాగే ప్రభుత్వ పాఠశాల చెందిన అభినయ్ కు అండర్ 14 ఇయర్స్ విభాగంలో బం గారు పథకం సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం మంకీ ఫిస్ట్ కుంఫు మాస్టర్ జి స తీష్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలపై గళం విప్పుతా

- మీ సమస్యల కోసం కృషి చేస్తా
- ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ

**పెద్దపల్లి,డిసెంబర్ 01(నినాదం న్యూస్):** నిరుద్యోగ యువత,ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అవకాశం ఇస్తే పెద్దలసభలో గళం వినిపించే అవకాశం ఉందని ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కోరారు.ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గ్రాడ్యుయేట్లతో కలిసి భారీ బైక్



ర్యాలీగా నిర్వహించారు. అనం తరం ఆర్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ పదహారేళ్ల పాటు చాక్ పీస్ పట్టి ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండేందుకు పని చేశామన్నారు. గ్రాడ్యుయేట్లతోపాటు నిరుద్యోగుల సమస్యలను పెద్దల సభలో వినిపించేందుకు మీకోసం 19 ఏళ్ల సర్వీస్ ను వదులుకొని అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేశానన్నారు.ఆశీర్వదించి శాసన మండల కి పంపిస్తే అండగా ఉండి మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. నాలుగు నెలల సమయం ఉందని మార్చి చివరిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఇప్పటినుండి ఎన్నిక జరిగే నాటి వరకు నలుగురు కలిసిన ప్రతి చోట ప్రసన్న హరికృష్ణ ను కుటుంబ సభ్యుడిగా భావించి ప్రతి ఒక్కరు మద్దతిచ్చేలా చర్చ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పరిధిలోని పట్ట భద్రులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కంకాలమ్మ జాతర

### -జాతరకు పోటెత్తిన జనం

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 01 (నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలో ఆదివారం నిర్వహిం చిన కంకలమ్మ-కేతేశ్వరస్వామి జాతరకు భక్తులు పోటెత్తారు. శుక్రవారం ప్రారంభమైన జాతరకు ఆదివారం జిల్లాతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి



కంకలమ్మ- కేతేశ్వరులకు మొక్కులు చెల్లించుకున్నారు. మేదరి కులస్తులు సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేలాదిగా తరలివచ్చిన భక్తులతో కంకలమ్మ గుట్ట జనసంద్రంగా మారింది. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన దుకాణాల్లో మహిళలు, యువతులు కొనుగోళ్లు చేస్తూ సందడి చేశారు. ఆలయ ప్రాంగణంలో కళాకారుల సాంస్కృతిక నృత్యాలు, ఒగ్గుడోలు విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. శివసత్తుల విన్యాసాలు, బోనాల సమర్పణ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జాతరలో ఆర్.ఎం.పి వైద్యులు ప్రత్యేకంగా తాగునీటి వసతి కల్పించారు. భక్తులకు శుద్ధ జలం ఏర్పాటు చేశారు. ఆలయ నిర్వాహకులు సులువ కనకయ్య ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

## 49వ రోజు అన్నదానం

**కోదాడ (అనంతగిరి), డిసెంబర్ 1,(నినాదం న్యూస్):** తెలంగాణా శబరిమల గా పేరు గాంచిన అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమంలో భా గంగా 49, వ రోజులి అన్న



దాతలుగా అనంతగిరి వాస్త వ్యులు తీర్థం వెంకటేశ్వర శర్మ - కీర్తన (గ్రామ పురోహితులు), తొగర్రాయి వాస్తవ్యులు నందుల లక్ష్మీ నరసింహా శాస్త్రి - శైలజలి దంపతులు వ్యవహరించారు., ఈ కార్యక్రమం లో చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య,,ఐతనబోయిన వెంకటేశ్వర్లు,మార్తి రమేష్, నల్లచర్ల రామకృష్ణ, గాదం లింగయ్య, గాదం శ్రీను, సిద్దేపల్లి లక్ష్మయ్య తదితరులు దీక్షా స్వాములు, భక్తులు 230 మంది పాల్గొన్నారు

## గొర్ల పెంపకందారుల ప్రాథమిక సంఘం అధ్యక్షుడిగా మల్లయ్య యాదవ్

**కరీంనగర్, డిసెంబర్ 1(నినాదం న్యూస్ ):** మగ్దుంపూర్ గ్రామ ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సంఘం గ్రామశాఖ అధ్యక్షుడిగా ఎన్నికైన బండి మల్లయ్య యాదవ్ ఆదివారం యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ యాదవ సంఘం భవనంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘము ప్రధాన కార్యదర్శి జంగ కొమురయ్య యాదవ్, కోహెడ తిరుపతి యాదవ్, బుస బాలరాజు యాదవ్, గొనె రాములు యాదవ్, కొమురయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రోటోకాల్ ప్రకారం శంకుస్థాపన, ప్రారంభోత్సవ శిలాఫలకాలు తయారు
- అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్ శ్రీహర్ష



**పెద్దపల్లిప్రతినిధి, నవంబర్ 30( నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో డిసెంబర్ 4న ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో సీఎం పర్యటన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లు వేణు,జే.అరుణ శ్రీ తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కలెక్టరేట్ లో హెలీ ప్యాడ్ ఏర్పాటు చేయాలని, ఇక్కడ నుండి బహిరంగ సభ స్థలికి చేరుకునేందుకు ప్రోటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రి కాన్వాయ్ సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో రోడ్డు భవనాల శాఖ ద్వారా 266 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 66 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు, 10 కోట్లు వెహికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు, రూ.26 కోట్ల నర్సింగ్ కళాశాల, రూ.10 కోట్లు శాతవాహన కళాశాల అకాడమిక్ బ్లాక్ నిర్మాణ పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రాజ్ ద్వారా చేపట్టబోయే నిర్మాణ పనుల వివరాలు హెడ్ ఆఫీస్ నుంచి సేకరించి, ప్రోటోకాల్ ప్రకారం శంకుస్థాపన, ప్రారంభోత్సవ శిలా ఫలకాలు తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన లో సుమారు 9500 మంది అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ ఉంటుందని, సింగరేణి పరిధిలో కూడా నూతనంగా నియమించిన అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. సభా స్థలి వద్ద ఏర్పాటు చేసే స్టాళ్ళను రెవెన్యూ డివిజన్ అధికారి ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. సభా వేదిక పై ఉండే వి.వి.ఐ.పి లు, వీఐపీలు, ఇతర నాయకులు, ఉన్నతాధికారుల జాబితా ముందుగానే తయారు చేసి పోలీస్ శాఖకు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. సభా వేదిక పై ఉన్న ప్రతి కుర్చిలో ఎవరు కూర్చునేది స్పష్టంగా తెలియజేస్తూ ఏర్పాట్లు చేయాలని అన్నారు. స్కిల్ యూనివర్సిటీకి ఎం.ఓ.యూ లు కుదుర్చుకునే ఏజెన్సీల వివరాలు ముందుగానే తీసుకుని వర్క్ స్టేజ్ పైకి సకాలంలో వచ్చేలా చూడాలని కలెక్టర్ మంథని రెవెన్యూ డివిజన్ అధికారికి సూచించారు. సభా ప్రాంగణం వద్ద అవసరమైన భారీ కేడ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో రుణమాఫీ ,బోనస్ పొందిన రైతులు, మహిళ సంఘాల సభ్యులు సీఎం సభకు వచ్చేలా ఏర్పాట్లు చేయాలని, వీరికి భోజనం బస్సు వద్దనే అందించాలని కలెక్టర్ తెలిపారు. విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు అందజేయాలని కలెక్టర్ పరిపాలన అధికారికి సూచించారు. సీఎం సభకు వచ్చే ప్రజలు, అభ్యర్థులు, రైతులు వివిధ వర్గాల ప్రజలకు అవసరమైన త్రాగునీరు మజ్జిగ ప్యాకెట్లు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. సీఎం సభ నేపథ్యంలో అధిక సంఖ్యలో వాహనాల పార్కింగ్ కొరకు ఏర్పాటు చేయాలన్నారు.

## ఉత్తమ సర్పంచిగా జాతీయ అవార్డు అందుకున్న ముద్దం సత్తెమ్మ

**చింతపల్లి, డిసెంబరు 1( నినాదం న్యూస్)** మండలంలోని తక్కలపల్లి గ్రామ సర్పంచిగా పనిచేసిన మాజీ సర్పంచ్ మొత్తం సత్తెమ్మ మారయ్య గౌడ్ ను హైదరాబాద్ లో ఆదివారంజాతీయ బహుజన సాహిత్య అకాడమీ అంతర్జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అవార్డును అందుకోవడం జరిగింది . గ్రామంలో సర్పంచ్ గా ఎన్నికైన నాటి నుంచి వారి కుమారుడు ముద్దం రవీందర్ గౌడ్ సహకారం తీసుకొని గ్రామంలో చేసిన సేవా కార్యక్రమాలు, సర్పంచిగా ఎన్నికైన నాటి నుంచి తాను తీసుకున్న గౌరవ వేతనాన్ని కూడా గ్రామంలో మౌలిక సదుపాయాల కోసం వినియోగించడంతో అవార్డు దక్కినట్లు తెలుస్తోంది.గ్రామంలో అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవన నిర్మాణం చేపట్టి గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీలు, ఎల్ఈడి లైట్లు, పల్లె ప్రకృతి వనం,స్మశాన వాటిక, బృహత్ పల్లె ప్రకృతి వనం, నర్సరీ, న్యూట్రిషన్ పార్క్ తదితర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చిత్తశుద్ధితో పూర్తి చేయడం వల్ల ఆమె కు ఈ అవార్డు దక్కిందని అవార్డు



నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అవార్డు సెలక్షన్ కమిటీ సభ్యులు డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, గ్రామ పెద్దలు పోతగోని రామస్వామి గౌడ్ , కాంగ్రెస్ యువజన నాయకులు శిరసవాడ జగన్, అకాడమీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షునిపై సొంత పార్టీ నేతల దాడి

- కొత్తకొండ ఆలయంలో ఇరువర్గాల తొపులాట
- దాడిని ఖండించిన కాంగ్రెస్ పార్టీలోని దళిత నాయకులు

**భీమదేవరపల్లి డిసెంబర్ 1 (నినాదం న్యూస్):** కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీలోని కొందరు నాపై కక్షకట్టి అవమానపరుస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య ఆవేదన వ్యక్తంచేసారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో మీడియాతో మాట్లాడారు. ఆదివారం కుడా ఛైర్మన్ వెంకట్రామిరెడ్డి కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయానికి రాగా కాంగ్రెస్ నాయకులు వెళ్లారు. ఆలయంలోకి స్వాగతం పలికేందుకు వెళ్లగా కొందరు కావాలనే తనను పక్కకు తోసేసారని వాపోయారు. కుడా ఛైర్మన్ స్వామి దర్శనం అనంతరం అర్చకులు గుడి లోపల ఆలయ సిబ్బంది శాలువాతో సన్మానిస్తుంటే అక్కడకు వెళ్లిన తనపై నరేందర్ అనే వ్యక్తి దాడిచేసాడని ఆరోపించారు. గొంతుపై చెయ్యివేసి నెట్టివేసాడని, సొంత పార్టీ నేతలే నాపై దాడి చేయించారన్నారు. తనను దళితుడనే కారణంతో అడుగడుగునా అవమానిస్తున్నారని అన్నారు. జిల్లా కాంగ్రెస్



అధ్యక్షుడు, నాయిని రాజేందర్ రెడ్డి సీనియర్ నాయకుడైన నాకు మండల అధ్యక్ష పదవి కట్టబెట్టారని తెలిపారు. పార్టీలో 45 ఏండ్లుగా పనిచేస్తున్నానని, తనపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకువాలని పార్టీ పెద్దల దృష్టికి తీసుకువెళ్లానన్నారు. కాగా ఐలయ్యపై దాడి చేసిన నరేందర్ పై పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. పార్టీలోని దళిత నాయకులు దాడిని ఖండించారు, తప్పకుండా దాడి చేసి అవమానించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ మండల అధ్యక్షునికి మద్దతుగా సీనియర్ నాయకులు పొన్నాల మురళి, యూత్ కాంగ్రెస్ మాజీ అసెంబ్లీ అధ్యక్షులు గజ్జెల రమేష్, మాజీ ఎంపిటిసి బొల్లంపెల్లి రమేష్, బొల్లంపెల్లి రాజు, అంబాల రాజ్కుమార్, పూర్ణచందర్, మాడుగుల పాల్గొన్నారు.

## మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులుగా పల్నాటి నర్సింహ గౌడ్ తొలగింపు

**నర్సంపేట డిసెంబర్ 1 ( నినాదం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులుగా పని చేస్తున్న పల్నాటి నర్సింహా గౌడ్ ను పదవి నుండి తొలగిస్తున్నట్లు మోకుదెబ్బ రాష్ట్ర అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ మోకుదెబ్బ జాతీయ సెక్రటరీ జనరల్ రాగుల సిద్ధిరాములు గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంగారెడ్డి మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గా నర్సింహాగౌడ్ కొనసాగుతూ అబ్కారీ అధికారులతో కోపరేటివ్ ఇన్స్పెక్టర్ లతో కుమ్మకై గౌడకుల వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారన్నారు. గౌడ కులస్తులను సొసైటీలో లేకుండా చేస్తూ ఇతర కులస్తులను కల్లు గీత వృత్తి రాని వాళ్ళను వృత్తి తో ఎలాంటి సంబంధం లేని వారిని అన్నసాగర్ టీసీఎస్ లో సభ్యత్వం కల్పిస్తూ గౌడ కులస్తులను వేధింపులకు గురిచేశారన్నారు. గౌడ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న పల్నాటి నర్సింహ గౌడ్ ను జిల్లా అధ్యక్షులు పదవి నుండి సాధారణ సభ్యత్వం నుండి తొలగించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ రోజు డిసెంబర్ 1 నుండి మోకుదెబ్బ కు పల్నాటి నర్సింహా గౌడ్ కు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించారు. కల్లుగీత వృత్తి తో ఎలాంటి సంబంధం లేని ఇతర కులస్తులంతో నూతనంగా అన్న సాగర్ టీసీఎస్ ను ఏర్పాటు చేసిన



సంగారెడ్డి అబ్కారి ఈఎస్ జోగిపేట్ సీఐ సంగారెడ్డి కోపరేటివ్ ఇన్ స్పెక్టర్ లను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బినామి అన్న సాగర్ టీసీఎస్ ను రద్దు చేసి అర్హులైన గౌడ కులస్తులకు టీఎఫ్ టీ లైసెన్స్ లు ఇవ్వాలని కోరారు.లేని యెడల అవినీతి అధికారులను సస్పెండ్ చేసి బినామి టీసీఎస్ ను రద్దుచేసేంత వరకు దశలవారిగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు కొండాపురం బాలరాజ్ గౌడ్ చంది శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

**సుల్తానాబాద్, డిసెంబర్ 01 (నినాదం న్యూస్):** ఈనెల 4 న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగే సీఎం సభను విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా గ్రంధాలయచైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ కార్య కర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు.ఆదివారం రా ష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి పర్యటన నేపథ్యంలో జన సమీకరణ, తదితర అంశాలపై సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని 2,12,3,7 వార్డులలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో 3 వేల మంది జన సమీకరణ చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు, కా ర్యకర్తలకు, సూచించారు.ఈ కార్యక్రమంలో 3 వ వార్డు కౌన్సిలర్ నిషాత్ రఫిక్,మైనార్టీ టౌన్ అధ్య క్షుడు



సయ్యద్ ఫారూఖ్, మజీద్ పాషా, పొన్నం శీను, జంగ నవీన్ తోపాటు ప్రజలు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

**జగిత్యాల డిసెంబర్ 1 (నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్‌లో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి, విడిసి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం గ్రామపంచాయతి కార్యలయం లో నిర్వహించారు.ఈసందర్భంగా ఇబ్రహింపట్నం మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ శిబిరం పారంభించారు. అనతరం మెడికవర్ ఆసుపత్రికి చెందిన వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ గ్రామంలోని ప్రజలకు వైద్య సేవలలో భాగంగా 120 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, టుడి ఎకో టెస్ట్ మొదలగు సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతు మెడికవర్ యాజమాన్యం ప్రజల వద్దకు వచ్చి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తుందన్నారు.

## వ్యవసాయ బావిలో పడి విద్యార్థి మృతి

**కోదాడ (అనంతగిరి), డిసెంబర్ 1 (నినాదం న్యూస్):** హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల వ్యవసాయ బావిలో పడి విద్యార్థి మృతి చెందిన సంఘటన అనం తగిరి మండలం శాంతినగర్ గ్రామంలో చోటు చేసుకుంది. .తోటి విద్యార్థులు , గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం...



గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చింతలపాలెం మండలం నక్కగూడెం గ్రామానికి చెందిన గుగులోత్ తిరుమలేష్ , గుగులోతు తరుణ్ ఇరువురు పదవ తరగతి చదువుతూ, సమీకృత బాలురీ వసతి గృహంలో ఉంటున్నారు. అదే గ్రామానికి చెందిన వీరబాబు హాస్టల్ లో ప్రైవేట్ గా ట్యూటర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం తన క్లాస్ ముగిసిన అనంతరం, ట్యూటర్ వీరబాబు హాస్టల్లో ఉన్నటువంటి తిరుమలేశు, తరుణ్ ను గ్రామంలోని తన వ్యవసాయ భూమి వద్ద చెట్లు కొట్టేందుకు తీసుకు వెళ్లినట్లుగా తెలిపారు.. ఈ క్రమంలో చెట్లు కొట్టిన అనంతరం వీరబాబు ఈత కొట్టేందుకు బావిలోకి దిగాడు. వీరబాబు సారు బావిలోకి దిగాడని వెనువెంటనే తిరుమలేష్ సైతం బావిలోకి దిగాడు.లోతు అంచనా వేయకపోవడంతో తిరుమలేష్ మునిగి ఊపిరి ఆడక చనిపోయారని తెలిపారు. వీరబాబు సంఘటన స్థలం నుంచి పరారైనట్లుగా తెలిపారు. ఒడ్డున ఉన్న తరుణ్ ఈ విషయాన్ని గ్రహించి పరిగెత్తుకుంటూ హాస్టల్ వద్దకు చేరుకుని విద్యార్థులతో పాటు, సిబ్బందికి, గ్రామస్తులకు తెలియజేసినట్లుగా తెలిపారు.సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. హాస్టల్ వార్డెన్, సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే తిరుమలేష్ మృతి చెందారని వారి తరుపున బంధువులు ఆరోపిస్తున్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేసి ట్యూటర్ వీరబాబు, హాస్టల్ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలంటు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాలపై వ్యాసరచన పోటీలు

### -మంథని ఎంఈఓ దాసరి లక్ష్మి



**మంథని టౌన్ డిసెంబరు 01 (నినాదం న్యూస్ ):** మంథని పట్టణంలోని మండల విద్య వనరుల కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా ఎంఈఓ దాసరి లక్ష్మి ప్రభుత్వ పాఠశాలలో 6 నుంచి10వ తరగతి విద్యార్థులకు ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మంథని జెడ్ పి హెచ్ ఎస్ బాలుర పాఠశాలకు చెందిన ఎస్ .సాత్విక్ రాజ్ మొదటి బహుమతి , రెండో బహుమతి ఆదిత్య తేజ , మంథని జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలకు చెందిన ఎన్ .సాయి చరణ్ మూడో బహుమతి గెలుపొందారు. ఈ పోటీలకు మంథని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల ఉపాధ్యాయుడు సిహెచ్ పోచయ్య, జడ్.పి.హెచ్.ఎస్ బాలుర పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ఇన్విజి లెటర్స్ గా వ్యవహరించారు. బోనాల రవీందర్ విజేతలను సెలెక్ట్ చేసిన విద్యార్థులకు ఎంఈఓ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యునిగా శీలం అశోక్

**జమ్మికుంట, డిసెంబర్ 1 నినాదం న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీ జిల్లా పదవ మహాసభలు ఈనెల 29,30 తేదీల్లో జిల్లా కేంద్రంలోని ముకుంద




లాల్ మిశ్రా భవన్లో జరిగాయి. చివరి రోజు జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ సభ్యుడిగా జమ్మికుంట మండల కార్యదర్శి శీలం అశోక్ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శీలం అశోక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కమిటీ సభ్యునిగా రెండవసారి ఎంపిక చేసినందుకు రాష్ట్ర నాయకత్వానికి,జిల్లా నాయకత్వానికి, పార్టీప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అనునిత్యం పోరాడుతామన్నారు. కష్టజీవులకు అండగా పీడిత వర్గాలకు వెన్నుదన్నుగా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు అయ్యేంతవరకు పోరాడుతామన్నారు.

# స్థానిక సమరంలో కాంగ్రెస్‌ని భూస్థాపితం చేద్దాం

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు
- చర్ల వేదికగా స్థానిక సమర శంఖారావం పూరించిన 'బిఆర్ఎస్'



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):** వరుసగా రాబోయే గ్రామ పంచాయతీ, జిల్లా, మండల పరిషత్ ఎన్నికల్లో బిఆర్ఎస్ శ్రేణులు కార్యోన్ముఖులై పనిచేసి అధికార కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. చర్ల వేదికగా జరిగిన బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రేగా ఉమ్మడి ఖమ్మం ఎమ్మెల్సీ తాతా మధు, రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డిలతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికల సమర శంఖారావం పూరించారు. సభలో రేగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిందని విమర్శించారు. ఏడాది గడిచినా ఏ ఒక్క పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయలేక ప్రజావిశ్వాసం కోల్పోయిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఇపుడు ఎన్నికలు పెడితే బిఆర్ఎస్ పార్టీ 100 సీట్లు గెలుచుకొని అధికారం చేపడుతుందని జోస్యం చెప్పారు. విధానపరమైన నిర్ణయాలతో ముందుకు పోవాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజావ్యతిరేకతతో ఒక్కొక్కటిగా వెనుకడుగు వేస్తున్నారని, పరిపాలనా వైఫల్యానికి ఇదే నిదర్శనం అన్నారు. ఏడాదిలోనే ప్రజావ్యతిరేకత చవిచూసిన ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారని రేగా హేళన చేశారు. ఇకపై ఏ ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ నిలబెట్టిన లేదా బలపర్చిన అభ్యర్థులే గెలిచేలా గులాబీ కార్యకర్తలు కష్టపడి పనిచేసి విజయం సాధించాలని, ఈ విజయాలే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడానికి దోహద పడతాయని అన్నారు.

**రాజకీయ భవిష్యత్తు సమాధి చేసుకున్న 'తెల్లం'**
**-: ఎమ్మెల్సీ తాతా మధు**

నియోజకవర్గ ప్రజల ఆదరణ, బిఆర్ఎస్ కార్యకర్తల రెక్కల కష్టంతో ఎమ్మెల్యేగా గెలిచిన తెల్లం వెంకట్రావు అవగాహన లోపంతో తన రాజకీయ భవిష్యత్తుని సమాధి చేసుకున్నారని ఉమ్మడి ఖమ్మం ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. ఆదివారం చర్లలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ చర్ల మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రత్యేక అతిథిగా హాజరై ప్రసంగించారు. అధికార పార్టీలో చేరి తాత్కాలికంగా ఆయన ఆనంద పడవచ్చు. కానీ ఆయనకు రాజకీయ భవిష్యత్తు లేదని అన్నారు. ఇంతకు ముందు ఆయన డాక్టర్ వెంకట్రావు, ఇపుడు ఎమ్మెల్యే వెంకట్రావు, తర్వాత మాజీ ఎమ్మెల్యే వెంకట్రావు అవుతారని తాతా మధు జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ కార్యకర్తల కష్టంతో గెలిచిన వెంకట్రావు తన స్వార్థం కోసం పార్టీ మారడం ప్రజలు గమనిస్తున్నారని, కొంత ఆలస్యమైనా భద్రాచలంలో ఉప ఎన్నిక రావడం ఖాయమని, ఆ ఎన్నికలో వెంకట్రావు ఘోర పరాజయం చవిచూస్తారని స్పష్టం చేశారు. ఆయన రాజకీయ జీవితంలో ఇదే మొదటి, చివరి పదవి అవుతుందని అన్నారు. వెంకట్రావుని నమ్మి మోసపోయిన బిఆర్ఎస్ శ్రేణులు చెక్కు చెదరని మనోధైర్యంతో పార్టీ బలోపేతం కోసం కంకణబద్ధులై పనిచేయాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశలను అడియాశలు చేసి భద్రాచలంలో గెలుపుకి మలుపుతిప్పిన చర్ల మండల బిఆర్ఎస్ శ్రేణులను తాతా మధు అభినందించారు.

**వైఫల్యోత్సవాలు జరుపుకోవాలి**
**-: బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి**





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం జరుపుకోవాల్సింది విజయోత్సవాలు కాదని, వైఫల్యోత్సవాలు మాత్రమే జరుపుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఈ విజయోత్సవాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయనందుకా అని అన్నారు. ఏడాది పాలన పట్ల కాంగ్రెస్ శ్రేణులే సంతోషంగాలేరని అన్నారు. ఇక ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజావ్యతిరేకత బహిర్గతం అవుతుందని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో గురుకుల పాఠశాలల పనితీరు అధ్వాన్నంగా ఉందని, పిల్లలు చనిపోతుంటే సర్కార్‌కి పట్టినట్లుగా లేదన్నారు. భద్రాచలానికి ఉప ఎన్నిక ఖాయమని, బిఆర్ఎస్ క్యాడర్ సమరోత్సాహంతో పనిచేసి భద్రాచలం గడ్డ.. బిఆర్ఎస్ అడ్డా అని మరోమారు నిరూపించాలని కోరారు. బిఆర్ఎస్ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి సమావేశం క్యాడర్‌లో ఫుల్ జోష్ నింపిందని చెప్పవచ్చు. భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలిరావడం నాయకులకు ఉత్సాహాన్ని ఇచ్చింది. సభలో బిఆర్ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణ, గొడవర్తి నర్సింహమూర్తి, చర్ల మండల కోకన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్, సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పోలిన రాముడు, జోగిరాజు, కాకి అనిల్, ఇర్పవడ్ల రాము, చింతా నాగబాబు, ఈర్ని కృష్ణమోహన్, పంజా రాజు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు కులస్తులు ఐక్యంగా ఉండాలి

### మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర్లు



**ఖమ్మం, డిసెంబర్01(నినాదం న్యూస్):** జిల్లాలో ఉన్న మున్నూరు కాపు కులస్తులు అందరూ ఐకమత్యంగా ఉండాలని మాజీ మంత్రి వర్మ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారంసుజాతనగర్ గ్రామంలో మున్నూరు కాపుల కులస్తుల వన భోజనాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా ఆయా ప్రభుత్వాలు ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవడంలో కాపు కులస్తులు ముందుండాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా కాపు కులస్తులు ఐక్యమత్యంగా ఉండి విజయాలు సాధించాలని అన్నారు. అనంతరం మాజీ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్గడాల శ్రీనివాసరావు, వనమా రాఘవేంద్ర, ఎడవెల్లి కృష్ణలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగులు, నిరుద్యోగుల

## సమస్యలపై గళం విప్పుతా

### మీ సమస్యల కోసం కృషి చేస్తా - ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ



**పెద్దపల్లి,డిసెంబర్ 01(నినాదం):** నిరుద్యోగ యువత, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అవకాశం ఇస్తే పెద్దలసభలో గళం వినిపించే అవకాశం ఉందని ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కోరారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గ్రాడ్యుయేట్లతో కలిసి భారీ బైక్ ర్యాలీగా నిర్వహించారు. అనంతరం ఆర్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ పదహారేళ్ల పాటు చాక్ పీస్ పట్టి ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండేందుకు పని చేశామన్నారు. గ్రాడ్యు యేట్లతో పాటు నిరుద్యోగుల సమస్యలను పెద్దల సభలో వినిపించేందుకు మీకోసం 19 ఏళ్ల సర్వీస్ ను వదులుకొని అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేశానన్నారు. ఆశీర్వదించి శాసన మండలకి పంపిస్తే అండగా ఉండి మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. నాలుగు నెలల సమ యం ఉందని మార్చి చివరిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఇప్పటి నుండి ఎన్నిక జరిగే నాటి వరకు నలుగురు కలిసిన ప్రతి చోట ప్రసన్న హరికృష్ణ ను కుటుంబ సభ్యు డిగా భావించి ప్రతి ఒక్కరు మద్దతిచ్చేలా చర్చ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పరిధిలోని పట్ట భద్రులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఓటీటీలో హెబ్బా పటేల్ ఫీవర్

కుమారి 21ఎఫ్ మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చి సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది హెబ్బా పటేల్ ఈ ముంబై భామ ఆ తర్వాత నటిం చిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకో లేకపోయినా.. ఓటీటీలో మాత్రం ఈ భామ నటిస్తోన్న సినిమాలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటికే హనీమూన్ ఎక్స్‌ప్రెస్, వ్యవస్థ ట్రెండింగ్‌లో నిలుస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాయి. తాజాగా ఇదే లైన్‌లో వెళ్తోంది సందేహం. ఊరికి ఉత్తరాన ఫేం సతీశ్ పరంవేద డైరెక్ట్ చేసిన ఈ మూవీ థియేటర్లలో మంచి స్పందన రాబట్టుకోగా.. థ్రిల్లింగ్ లవ్ స్టోరీతో తెరకెక్కిన ఈ మూవీ మూవీ రీసెంట్‌గా ఈటీవీ విన్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ వారం విడుదలైన సినిమాల్లో సందేహం ముందు వరుసలో నిలిచి ట్రెండింగ్ అవుతోంది. విష్ణు వర్షిని క్రియే షన్స్ బ్యానర్‌పై సత్యనారాయణ తెరకెక్కించిన ఈ మూవీలో శ్వేతా వర్మ, రాశిక శెట్టి, శుభ శ్రీ రాయగురు, శ్రీనివాస్ బోగి రెడ్డి, సుందర్ రావు పర్చా, చంద్రశేఖర్ రావు ఇతర కీ రోల్స్ పోషించారు. ప్రేమ, నమ్మకం, షాకింగ్ ట్విస్టుల నేపథ్యంలో సాగే ఈ చిత్రాన్ని ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేసేయండి.

## విధి తలిస్తే ఏదైనా జరుగొచ్చు : ప్రగ్యా జైశ్వాల్



కంచె సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రగ్యాజైశ్వాల్ ఆ తర్వాత అఖండ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది. ఈ జబల్ పూర్ భామ తాను సింగిల్‌గా ఉన్నానని, తనకు ఇష్టమైన వ్యక్తితో మింగిల్ అయ్యేందుకు రెడీగా ఉన్నానని చెప్పి అందరికీ షాకిచ్చింది. ఓ ఇంటర్వ్యూలో మీరు ఒకవేళ డేట్‌కు వెళ్లాలనుకుంటే ఏ క్రికెటర్‌ను సెలెక్ట్ చేసుకుంటారని ప్రశ్నించాడు యాంకర్. శుభ్‌మన్ గిల్ పేరు చెప్పడంతోనే.. పెద్దగా నవ్విన ప్రగ్యాజైశ్వాల్.. ఎందుకు కాదు..? విధి తలిస్తే ఏదైనా జరుగొచ్చు. నేను విధిని నమ్ముతానంటూ చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. ప్రగ్యా జైశ్వాల్ ప్రస్తుతం బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న డాకు మహారాజ్‌లో నటిస్తుండగా.. షూటింగ్ పూర్తయింది. ఇక అఖండ 2లో మరోసారి బాలకృష్ణకు జోడీగా కనిపింబోతుంది. రామోజీఫిలిం సిటీలో వేసిన సెట్‌లో సీక్వెల్ షూటింగ్ మొదలు కానుంది. ప్రగ్యా జైశ్వాల్ మరోవైపు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటిస్తోన్న టైసన్ నాయుడు చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

# నేను ఆ తప్పు చేయలేదు...

## ఏడుస్తూ చెప్పిన నటి సాయిపల్లవి



తెలుగు, తమిళ సినీ పరిశ్రమల్లో నటి సాయిపల్లవికి మంచి గుర్తింపు ఉంది. సహజ సుందరిగా ఆమె గొప్ప ఫేమ్‌ను సొంతం చేసుకుంది. సాయిపల్లి నటిం చడం మాత్రమే కాదు, డ్యాన్సిం గ్ కూడా అద్భుతంగా చేస్తుం ది. పైగా ఆమె ఎలాంటి బోల్డ్ రోల్స్ చేయకపోయినా సాధా రణ పాత్రలు పోషిస్తూనే స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చు కుంది. అయితే కెరీర్ ప్రారం భంలో సాయిపల్లవి మీడియా నుంచి పలు ఇబ్బందులు ఎదుర్కొ న్నది. ఓ మీడియా సంస్థ ఆమె చేయని తప్పును చేసినట్లుగా ప్రచురిం చింది. దాంతో ఆమె తాను ఆ తప్పు చేయలేదంటూ కన్నీటి పర్యంతం కావాల్సి వచ్చింది. ఇటీవలే సాయిపల్లవి మేజర్ ముకుంద్ వరదరాజన్‌కు సంబంధించిన రియల్ స్టోరీ 'అమరన్' లో నటించింది. శివకార్తికేయన్ హీరోగా నటించిన ఈ సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఇంతకంటే ముఖ్యంగా సాయిపల్లవి నాగచైతన్యతో కలిసి నటించిన 'తండేల్' సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ తరుణంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సాయిపల్లవి ఎమోషనల్ అయ్యింది. 'అప్పటికి ఇంకా ప్రెస్ మీట్ మొదలు కాలేదు. కెమెరాలు ఆన్ చేయలేదు. 'మలయాళం నటులంతా ఎలా తెలుగు బాగా మాట్లాడగలుగుతున్నారు..?' అని ఓ రిపోర్టర్ నన్ను అడిగాడు. దాంతో నేను మలయాళీని కాదు, మాది తమిళనాడు అని చెప్పాను. మరుసటి రోజు ఆ రిపోర్టర్ 'మలయాళీ అన్నందుకు రిపోర్టర్‌లపైన సీరియస్ అయిన సాయిపల్లవి' అని వార్త రాశాడు. ఆ వార్త నన్ను చాలా బాధించింది' అని సాయిపల్లవి చెప్పారు. ఆ వార్త ప్రచురితమైన తర్వాత రోజు చోటుచేసుకున్న ఓ ఘటన గురించి చెబుతూ సాయిపల్లి భావోద్వేగానికి లోనయ్యారు. 'వార్త ప్రచురితమైన మరుసటి రోజు ఎయిర్‌పోర్టులో నేను ఒక మహిళతో మాట్లాడాను. ఆమె మలయాళంలో మాట్లాడుతూ.. 'నేను మలయాళంలో మాట్లాడుతున్నందుకు నాపై కోప్పడకు. ఎందుకంటే నేను కేరళకు చెందిన వ్యక్తిని' అన్నది. ఆమె మాటలు వినగానే నాకు చాలా బాధేసింది' అంటూ సాయిపల్లవి భావోద్వేగానికి లోనై ఏడ్చింది. తాను చేయని తప్పుకు మానసికంగా వేదన అనుభవించాల్సి వచ్చిందని చెప్పింది. అయితే ఈ విషయం సినిమా ప్రేక్షకులకు అర్థమైందని ఆమె పేర్కొన్నది.

## ట్విస్టులతో టీవీలోకి


### రజినీకాంత్ లాల్ సలామ్ డబుల్ ప్రీమియర్

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం లాల్ సలామ్ ఐశ్వర్య రజినీకాంత్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో విష్ణు విశాల్, విక్రాంత్ ఇతర లీడ్ రోల్స్‌లో నటించారు. లాల్ సలామ్ ఈ ఏడాది ఫిబ్రవరి 9న భారీ అంచనాల మధ్య గ్రాండ్‌గా విడుదల కాగా.. ఊహించని విధంగా ఫ్లాప్ టాక్ తెచ్చుకుంది. థియేటర్లలోకి వచ్చి 9 నెలలు దాటినా ఓటీటీ డెబ్యూ విషయంలో మాత్రం డైలామా కొనసాగుతూనే ఉంది. ఇదిలా ఉంటే టీవీలో సందడి చేసేందుకు రెడీ అయింది లాల్ సలామ్. అయితే ఈ మూవీ రెండు ఛానెళ్లలో సందడి చేయనుండటం విశేషం. లాల్ సలామ్ హిందీ వెర్షన్ జీ సినిమాలో డిసెంబర్ 14 రాత్రి 9 గంటలకు ప్రీమియర్ కానుండగా.. జీ టీవీలో డిసెంబర్ 15 సాయంత్రం 4 గంటలకు ప్రీమియర్ కానుంది. అయితే ఈ మూవీ తెలుగు, తమిళ వెర్షన్లకు సంబంధించిన టీవీ ప్రీమియర్ డేట్‌పై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. మరి మేకర్స్ రానున్న రోజుల్లో ఏదైనా అప్‌డేట్ ఇస్తారేమో చూడాలి. థియేటర్లలో అంతగా ఇంప్రెస్ చేయని.. ఈ సినిమా టీవీలో ఎలాంటి రెస్పాన్స్ రాబట్టుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీని లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరణ్ తెరకెక్కించగా.. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.



## మరో సినిమాతో వస్తోన్న ధృవ సర్జా

### కోర ఫస్ట్ లుక్‌తో సూపర్ హైప్



కన్నడలో సూపర్ ఫాలోయింగ్ ఉన్న యాక్టర్లలో ఒకడు ధృవ సర్జా ఇటీవలే మార్టిన్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ టాలెంటెడ్ యాక్టర్ తాజాగా మరో సినిమాతో అందరినీ పలుకరిం చేందుకు రెడీ అవుతున్నాడు. అయితే ఈ సారి మాత్రం హీరోగా కాకుండా నిర్మాతగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు వస్తు న్నాడు. ధృవ సర్జా సమర్పిస్తున్న తాజా ప్రాజెక్ట్ కోర. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ మూవీలో సునామీ కిట్టి, చరిష్మా, పి మూర్తి లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ ఫస్ట్ లుక్ విడుదల చేశారు మేకర్స్. హీరో ముఖంపై గాట్లతో సీరియస్‌గా కనిపిస్తూ.. సినిమాపై క్యూరి యాసిటీ పెంచేస్తున్నాడు. ఒరటాశ్రీ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మీ జ్యోతి క్రియేషన్స్ మరియు రత్నమ్మ మూవీస్ పతాకాలపై డాక్టర్ ఎబి నందిని, ఎఎన్ బాలాజీ, పి మూర్తి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ మూవీలో ఎంకే మాత, మునిరాజు, నీనాసం అశ్వత్‌లు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి బిఆర్ హేమంత్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం కన్నడ, తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741